


ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

వెల 4 అణాలు ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY

రష్యాలో భూగర్భ రైల్వేకేంద్రాలు



మాస్కోలోని భూగర్భ రైల్వే కేంద్రం—టాగాన్ స్కాయ స్టేషన్ లోని ఒకశిల్పం.



టాగాన్స్కాయ భూగర్భ రైల్వే కేంద్రంలోని ప్రయాణీకుల విశ్రాంతి శాల

సంవత్సరచందా
రు. 12-0-0
విడిప్రతిక
4 అణాలు

ప్రతిబుధవారము ప్రకటింపబడును.

ఒరులేయవియొనరించిన నరవర, యప్రియము తనమనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

Founder : K NAGESWARA RAO

సంపుటము **42**
సంచిక **40**

వికృతి సంవత్సర జ్యేష్ఠ బహుళ అష్టమి బుధవారము



కాంగ్రెస్ మధ్యవర్తి

రాష్ట్రంలో కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికల విషయంలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి జాబితా తయారుచేసుకొని గోకుల్భాయ్ భట్ గారు విజయవాడ వచ్చారు ఇంకా కొన్ని ఫిర్యాదులను వారికి కొందరు అందజేశారు ఇప్పటికి ఉన్న ఫిర్యాదులు చాలునని భట్ గారన్నారు



ఆంధ్రపత్రిక

1950-వ సం॥ జూన్ నెల 7-వ తేది బుధవారము

అభివృద్ధి పథకములకు ఋణములు

ప్రభుత్వము నిర్వహింపవలసిన వివిధకార్యక్రమములకు అవసరమైన ధనమును ప్రజల ఆదాయములపైనను, అవసరములపైనను పన్ను విధించుటవలనగాని, ఋణములు చేయుటద్వారాకాని మాత్రమే సంపాదించవలసియుండును. ఏమాత్రము అవకాశ మున్నప్పటికిని, ప్రభుత్వము అన్నివిధముల ఇంతవరకు ధనమును సేకరించుచుండెను. పన్నులు విధించిగాని, ప్రస్తుతపు పన్నురేటును హెచ్చించిగాని ధనమును సేకరంచుటకు సాధ్యముగాని పరిస్థితులు ఏర్పడినవి.

పరిశ్రమల విస్తరణకు, క్రొత్తపరిశ్రమల స్థాపనకు అవసరమైన ధనము లభించుటకు ప్రస్తుతపన్నుభారమును తగ్గించుట అవసర మని పారిశ్రామికులు ఆందోళన చేయుచుండిరి. పన్నుభారము విపరీతముగ నుండుటవలన పెట్టుబడికి ధనము లభించుట లేదని వీరు వాదించుచుండిరి. వీరి వాదము సహేతుకమైన దని ప్రభుత్వము అంగీకరించెను. ఆప్రకారమె గత రెండుమూడు సంవత్సరములుగ కేంద్రప్రభుత్వము పారిశ్రామిక సంస్థలు చెల్లింపవలసిన పన్నుమొత్తమును తగ్గించుటగాక, పరిశ్రమల అభివృద్ధికి, క్రొత్తపరిశ్రమల స్థాపనకు అవసరమైన సామగ్రి, ఇతర ముడిపదార్థములపై సుంకముల రేటును కూడ తగ్గించివేసెను. అయినప్పటికిని పారిశ్రామికరంగమునందు పరిస్థితులు యథాప్రకారముగనె యున్నవి.

వస్తూత్పత్తిఖర్చులు విపరీతముగ పెరిగిపోవుటవలనను, పరిశ్రమాభివృద్ధికి గల యవకాశములు పరిమితముగ నుండుటవలనను, తయారైన సరుకులకు లాభదాయకమైన విక్రయశాలలు లేకపోవుటవలనను, అనేకపారిశ్రామికసంస్థలు, ముఖ్యముగ, బట్టల మిల్లులు పనిచేయుట మానుకొనవలసివచ్చెను. ఇందువలన వస్త్రోత్పత్తి తగ్గి, వస్త్రముల ధర పెరుగవచ్చును. ఇందువలన ఇప్పటికే దుర్భరముగ నున్న సామాన్యప్రజల స్థితి ఇంకను విషమింపగలదు. మిల్లులను మూసివేయుటవలన నిరుద్యోగుల సంఖ్య హెచ్చిపోవుచున్నది. పాకిస్తాన్‌నుండి జనుము, ప్రత్తి దిగుమతి కాకపోవుటవలన, బొంబాయిలోని నూలుమిల్లులతోబాటు, కలకత్తా యందలి జనుము మిల్లులును పనిచేయు కాలమును తగ్గించుకొని, ఎక్కువగా నున్న కార్మికులకు ఉద్వాసన చెప్పవలసి వచ్చెను.

ఈవిధముగ నిరుద్యోగుల సంఖ్య నానాటికి హెచ్చిపోవుటవల్ల దేశశాంతిభద్రతలకు తీరని ముప్పు వాటిల్లుచున్నది. పరిశ్రమల వృద్ధిద్వారాను, క్రొత్త ప్రాజెక్టుల నిర్మాణముద్వారాను, నిరుద్యోగులైన వారందరికి తిరిగి ఉద్యోగములను కల్పింపవలసి యుండెను. వ్యక్తులు గాని, పారిశ్రామికసంస్థలు గాని ద్రవ్యమార్కెట్‌నం దేర్పడిన మాంద్యమువలన నిర్వ్యాపారులైన కార్మికు లందరికి తిరిగివృత్తిని కల్పింపగల స్థితిలో లేరు. ప్రభుత్వము పన్నుభారము తగ్గించినను, ప్రజల ఆదాయప్రమాణమె తగ్గిపోవుచున్నందున పరిశ్రమల పెట్టుబడికి అవసరమైన ధనము లభించుట లేదు. ఆదాయము హెచ్చుగ నున్న కాలమున ప్రభుత్వము పన్నురేటును కూడ అధికముగ నుంచి ఎవరివద్దను ఎక్కువ ధనము మిగులుటకు అవకాశము లేకుండ చేసెను. కొంత ధనమును మిగుల్చుకొనదలచినవారు పన్నులను ఎగవేసి యుండవచ్చును. లేదా "బ్లాక్‌మార్కెట్" నందు సంపాదించిన ధనమును హఠాత్తుగ పెట్టుబడికి వినియోగింప నారంభించిన ప్రభుత్వాగ్రహమునకు గురికావలసివచ్చు నని ఆ ధనమును 'విడుదల' చేయక కొందరు దాచియుంచుకొని యుందురు. వీరివద్ద నున్న ఈధనము, వారి యవసరములను బట్టి చలామణిలోనికి

రావలసినదె గాని ప్రభుత్వము ఎట్టిచర్యలు తీసుకొని నను ప్రయోజనము ఉండదు.

ప్రభుత్వము నిర్మాణాత్మకమైన, తత్క్షణ ప్రతిఫలము నివ్వగల, ప్రాజెక్టులను ప్రారంభించి సామాన్య ప్రజల కొనుగోలుశక్తిని వృద్ధిచేసిన, కోట్లకొలది ధనమును హస్తగతము చేసుకొని ఆర్థికమాంద్యమును పరీక్షించుచున్నవారందరు నిరాశచెంది తమవద్దనున్న ధనమును క్రమముగ చలామణిలోనికి తీసుకు రాగలరు. ఆర్థికమాంద్యమును నివారించుటవల్లనే ఈ "గుప్తధనము" వినియోగమునకు రాగలదు.

ప్రభుత్వము ఆర్థికమాంద్యమును నివారించుటకు ఇపుడు నిర్మాణదశలో ఉన్న ప్రాజెక్టు లన్నింటిని శీఘ్రగతిని పూర్తిచేయువలెను. క్రొత్త ప్రాజెక్టులను ప్రారంభింపవలసియుండును. ఇందుకు ప్రభుత్వమునకును ధనము కావలసియుండును. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీకుమారస్వామి రాజాగారు కోయంబత్తూరు వాణిజ్య మండలివారి విజ్ఞాపనమునకు సమాధానమొసగుచు ప్రభుత్వ మిపుడు ప్రారంభించిన వివిధప్రాజెక్టులను నిర్వహించుటకు, ఏటా, ఆ ప్రాజెక్టులు పూర్తియగు వరకు, 15 కోట్ల రూపాయిలు కావలసియుండు నని వెల్లడించిరి. రాష్ట్రఆదాయవ్యయపరిస్థితులను గమనించిన ప్రభుత్వము ఈమొత్తమును అదనపు పన్నులను విధించుటవల్లగాని, ప్రస్తుతపు పన్నుల రేటును పెంచుట వలనగాని, లేక వ్యయమును తగ్గించుట వలనగాని సేకరించజాల దని స్పష్ట మగుచున్నది. ఈ రాష్ట్రప్రజలు క్రొత్త పన్నులనుగాని, ఇప్పటిపన్నులనె ఎక్కువగగాని, చెల్లింపగల స్థితిలో లేరని రాష్ట్రఆర్థికమంత్రియె అంగీకరించియుండెను. కనుకనె గతసంవత్సరము అనేక క్రొత్తపన్నుల విధింపును సంకల్పించియు, ప్రజాభిప్రాయమును మన్నించి, ఆ సంకల్పమును విరమించుకొనిరి.

ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వము ఈ వివిధప్రాజెక్టుల నిర్వహణకు అవసరమైన ధనమును సేకరించుటకుగల మార్గము, ఋణముచేయుట ఒక్కటే. కాని ఈరాష్ట్రప్రజలు అంత మొత్తమును అప్పివ్వగల స్థితిలో ఉన్నారా యన్నదే ప్రశ్న. రాష్ట్రఆర్థికమంత్రి రైతాంగమునుండి వారు చెల్లించు శిస్తుమొత్తమును అదనముగ వసూలుచేసి, ఆమొత్తమును ఋణముగ పరిగణింపవలె నని ఆలోచించిరి. ఇది పేదరైతులకు వర్తింపకుండజేసి, ఒక కనిష్ఠప్రమాణమును నిర్ణయించి, ఆప్రమాణమును మించి శిస్తు చెల్లించువారినుండియె ఈవిధముగ నిర్బంధఋణము వసూలుచేయవలసియుండు నని సూచించియుంటిమి. ఆర్థికమంత్రి ఈప్రతిపాదనను ఉపసంహరించుకొనలేదు. రాష్ట్రముఖ్యమంత్రి ప్రభుత్వము ఋణముచేయు నని ప్రకటించినపుడు ఈప్రతిపాదన ఏమైనదో తెలిపియుండలేదు.

ప్రభుత్వము ఋణముచేయక తప్పదు. ప్రజలును తమవద్ద మిగులుగ నున్న ధనమును రాష్ట్రసంపద అభివృద్ధికి వినియోగింపవలెను. అయితే ప్రభుత్వము ఈఋణవిధానమును నిర్ణయించునపుడు తాత్కాలికావసరములను బట్టిగాక ఒక దీర్ఘకాలికపథకమును తయారుచేసుకొని, రాష్ట్రప్రజలు ఏవిధముగ ప్రభుత్వవిధానసఫలతకు తోడ్పడగలరో పరిశీలించి ఇందుకు పూనుకొనవలసియుండును. అట్లు జరిపిన ప్రభుత్వము కోరినఋణము లభింపకపోదు.

'కమ్యూనలిజం'

'కమ్యూనలిజం' పోవాలన్నది కేవలము ఒక నినాదముగ పరిణమించినది. మంత్రులు, శాసనసభల సభ్యులు, కాంగ్రెసు నాయకులు బహిరంగసభలలో తరచు 'కమ్యూనలిజం' ను తీవ్రముగ ఖండించుచుండిరి. కాని మంత్రులు ప్రభుత్వమందును, ప్రజాప్రతినిధులు శాసనసభలందును, కాంగ్రెసు నాయకులు కాంగ్రెసు సంఘములందును 'కమ్యూనలిజం' ను సమర్థించుటెగాక, తమ విధానముల ద్వారా ప్రోత్సహించుచుండిరి. కనుకనె అట్టివారి ప్రసంగములకు, హితబోధలకు ఎట్టి విలువయు లేకుండ పోవుచున్నది.

భారతప్రధానమంత్రి పండిట్ నెహ్రూ విశాలదృక్పథము కలవారె. మహోన్నతభావములు గలవారె. ఉదాత్తఆశయములు గలవారె. అవకాశము లభించినపుడెల్ల వారు 'కమ్యూనలిజం' ను తెగడుచునె యుండిరి. కాని రాష్ట్రప్రభుత్వములందు ప్రబలిన ఈ 'కమ్యూనలిజం'ను నిర్మూలించుటకు వారెట్టి ప్రయత్నమును చేసియుండలేదు. రాజ్యాంగ

శాసనమునందు, భారతీయ పౌరు లందరికిని, కుల వివక్షత లేక సమాన సదుపాయములు, సౌకర్యములు లభ్యము కావలె నని స్పష్టము చేయబడెను. నేటి మంత్రులు, శాసనసభాసభ్యులు ఆ రాజ్యాంగమును అమలు జరుపుదుమని ప్రమాణము చేసిరి. కాని ఈ రాష్ట్రమందు ప్రభుత్వోద్యోగములు మొదలు కళాశాలలలో విద్యార్థులకు ప్రవేశమువరకు అర్హతానర్హతలు 'కమ్యూనలిజం' ప్రకారమె నిర్ణయ మగుచున్నవి.

ఈ రాష్ట్రమున ఈ 'కమ్యూనలిజం' తోబాటు "ప్రావిన్షియలిజం" (రాష్ట్రతత్వము) కూడ ఈ నిర్ణయములందు ప్రాధాన్యము వహించుచున్నది. ఈ కుల, రాష్ట్ర, ప్రాంతీయ తత్వములు కేవలము రాజకీయములకె పరిమితమై యుండక, ప్రజాజీవనమునకు సంబంధించిన అన్ని రంగములకును వ్యాపించినవి. వ్యాపారరంగమునకూడ కులతత్వము తల ఎత్తుచున్నది.

ప్రధానమంత్రి త్రివేంద్రంనందును, ఎర్నాకులంనందును ఈ 'కమ్యూనలిజం' ను రూపుమాపుటకు తన ప్రాణమునకైనను తెగించి కృషి చేయుదు నని ప్రకటించిరి. పండిట్ నెహ్రూ 'కమ్యూనలిజం' ను విమర్శించిన వారు మతతత్వమునె మనస్సునం దుంచుకొనియుందు రని, కులతత్వమును ప్రోత్సహించుచున్న రాష్ట్రప్రభుత్వము భావించియుండవచ్చును. కాని 'కమ్యూనలిజం' అన్న అది ఒక మతతత్వమె కాక, కులతత్వము, శాఖాతత్వము అని కూడ ప్రధానమంత్రి అభిప్రాయపడి రని రాష్ట్రమంత్రివర్గము గ్రహింపవలసియున్నది.

ఇటీవల పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులో సూపరువైజరుల సెలెక్షను విషయమున శ్రీ తెన్నేటి విశ్వనాధముగారికిని, రాష్ట్రప్రభుత్వమునకుచు జరిగిన వాదోపవాదములందు రెండు విషయములు స్పష్టమైనవి. ఒకటి - ఈ రాష్ట్రప్రభుత్వము కులప్రాతినిధ్యసూత్రమును వదులుకొనదు. రెండు - ఈ రాష్ట్రప్రభుత్వవిధానము రాజ్యాంగచట్టసూత్రములకు పూర్తిగ విరుద్ధము.

ఈ పరిస్థితిని చక్కజేయుగల అధికారము, శక్తి, భారతప్రభుత్వమునకు గలదు. అయినప్పటికిని ఇంతవరకు కేంద్రప్రభుత్వము ఏమియు చేసియుండలేదు. విద్యాసంస్థలందు ఇట్టి విచక్షణ లేకుండ చూచెదమని కేంద్రవిద్యామంత్రి మౌలానా ఆజాద్ హామీ ఇచ్చి సంవత్సరం పైనైనది. ఇంతవరకు ఏమియు జరిగియుండలేదు. ఇట్టి పరిస్థితులలో నెహ్రూప్రభృతులు "కమ్యూనలిజం పోవాలి" అనిచేయు ఉపన్యాసములు కేవలము నినాదము లని మాత్రమె భావింపవలసియుండును.

విషయానుక్రమణిక

7 జూన్ 1950

ఉద్ధరింపు

[ఎస్వార్]

ఎవడికేనా వొస్తుంది రేచిక్క, తిక్క పదిమాట్లంటోంటే. పదిమాట్లేమిటి తెల్లారి లేస్తే అంతా అదేమాట. గంట గంటకీ నిమిష నిమిషానికీ అదే పాట. నెహ్రూ, రాజేంద్రప్రసాద్ మొదలు రంగాస పేతూ మావూరు ఛోటా నాయకుడివరకూ అదే ఉద్ధాటింపూ, ఉబోధా. సంపదని వృద్ధిపరిచి ఆర్థికస్థితికి బోల్స్టెట్టి, దేశాన్ని కప్పలమీద లేవదీసి, ఉద్ధరించాలిట. 'నేను' అనుకునే ప్రతివాడూ ఓచెయ్యేస్తేగాని ఈ దేశానికి ఉద్ధరింపు లేదుట. మొన్నమటుకు మొన్న పండిట్ నెహ్రూ ఉపన్యాసాల్ని పేజీల తరబడి చదువుతూంటే, ఇదంతా నన్ను కవ్వించడానికే చెప్పాడనిపించింది. ఆ ముందు పటేల్ మాట్లాడినప్పుడూ అల్లాగే అనిపించింది. ఆమధ్య కుమారస్వామిరాజా, గోపాలరెడ్డి, రంగాలు మాట్లాడినప్పుడు కూడా అల్లాగే చురుకు తగిలినట్లయింది. నేనేదో బద్ధకించి కాళ్లు ముడుచుకొక్కచున్నట్లూ, వీళ్లంతా నన్ను గొక్కట్టుకు గుంజి "చాల్లే లేవోయ్; మహా, కూచున్నావ్ గానీ నీపనేంకానట్టు" అని కసిరినట్లనిపించింది.

రేచిక్కెత్తి, తిక్కెత్తుకొచ్చి, నాకూ పట్టుదలొచ్చింది. అయినా ఏమిటో చూద్దాం, నే చెయ్యనిదీ, వీళ్లు చెయ్యమన్నదీ ముందుగా తెలుసుకుందాం అని లేచాను. నడుంకట్టి నిలబడ్డాను.

నిలబడ్డాను. బాగానే ఉంది. నేనేం చెయ్యాలి? ఆలోచించాను. అసలు దేశంలో అందరూ ఏంచేస్తున్నారు? ఏంచెయ్యడం లేదు? ఏం చెయ్యాలి? దేశం మాటెందుకు? ముందు మావూళ్లోనే ఏంచేస్తున్నారో, ఏం చెయ్యడంలేదో గమనించాలని తట్టింది. భుజంమీద తువ్వాలేసుకొని అల్లా బజారు తోవ పట్టాను. మొట్టమొదట ఎదురయింది ముష్టివాడు. సరే, వీడు ముష్టెత్తకూడదని తట్టింది. వీడు ముష్టెత్తడం మానేసి పొలంలో కూలిపని చెయ్యాలి. కూలిచేసే వాళ్లు లేకనా పొలాల్లో పంట తగ్గిపోతున్నది? అప్పే కాదు, కూలీలు (మర్చిపోయాను కూలీలనకూడదు మజ్దూర్లు) అక్కర్లేదు పోఅంటే నెత్తిన గుద్దేసుకు పొయ్యేవాళ్లు. ఏవూళ్లో చూసినా వంపలమీదా వేలమీదా వున్నారు. పోనీ కుండలు చెయ్యమంటే? వీడిపని కాదు. వీడు కులానికి కుమ్మరి అవునో కాదో. అయినా ఈ రోజుల్లో కుండలగిరాకీ ఏముంది? వేసంకాలంలో మంచినీళ్లకి తప్ప. అట్టేవాడేవాళ్లు ఇప్పుడు కనిపించడంలేదు. కనిపించినా కుండలు తయారుచేసేవాళ్లు పల్లెటూళ్లలో కొల్లలుగా ఉన్నారు. అదీ కాదు. అసలు అందరూ వాడగా వీడికి మెత్తమట్టెక్కడ దొరుకుతుంది? ఈ రోజుల్లో మట్టిదగ్గిర్నించీ కరువేగా. ఇల్లాగే సాలీలు, మేదర్లు, కంచర్లు వడ్రంగులు, వగైరా. పోనీ బొమ్మలూ అవీ గమ్మత్తుగా వేసే తివాసీలు, చేతిగుప్పట్లు తయారుచేసి విదేశాలికి పంపించి అక్కడ వాళ్లని మురిపించి వందలకొద్ది డాలర్లు కొట్టెయ్యలేడూ? వీడికి ఆ వృత్తి నేర్పే దెవడు? అవృత్తిలోకి అడుగెట్టనిచ్చే దెవడు? అసలు పోగులు దొరకద్దూ. కరువయ్యె.

ఆలోచిస్తూ ముందుకి నడిచిపోయాను. తలెత్తి చూసేసరికి హోటల్లో వున్నాను, పోనీ అని కూచున్నాను. కాఫీ తెమ్మన్నాను. ఇడ్లీ పెసరట్ వడా బజ్జీ అని ఏకరువు పెడుతున్నాడు. మళ్లీ ఒకసారి కాఫీ అనేసి మానాన కూర్చున్నాను. నామాట వాడి బడబడలో మునిగిపోయింది కాబోలు. "అయినా వీడికింత పెకెక్కేమిటి అడుగుతోంటే" అనుకున్నట్టు ఒకసారి తల ఎగరేసి, పక్క టేబిల్ దగ్గిరికి దూసుకుపోయాడు. హోటలువాళ్లంతా ఆహారం ఉత్పత్తిచెయ్యడం లేదూ? తయారుచేస్తున్నారు. నిజానికి ఒకవిధంగా వీళ్లు దేశసేవే చేస్తున్నారు—కాంగ్రెస్ నాయకుల మాదిరి కాదు. ఛెడామడా వాగి కాఫీలూ డ్రింకులూ ఖర్చుచేసెయ్యరు. పాపం ఇంట్లో వీలున్నా లేకపోయినా ఏదో ఇంతపొద్దున్నా మధ్యాన్నం పడేసి కడుపుమంట చల్లారుస్తున్నారు. అయినా ఏమో, ఇది వ్యాపారం కదా? నిన్న మొన్నటి చట్నీలూ మిగిలిపోయిన వడలూ పకోడీలూ అన్నీ ఏకంగానూరేసి ఇవాళ సాంబారు చేస్తారు. లేదా బెంగుళూరు పకోడీ, కుంభకోణంచట్నీ నూరి పడేస్తారు. ఎంత పుణుకులు కాకుండా మసాలా దోసెలూ పెసరట్లూ కాఫీలూ అమ్మినా మేడలూ మిద్దెలూ ఎల్లా కడుతున్నారు? అణాగారికి ముక్కానీ మిగులని లెక్కకట్టినా రోజూ పోసే గారెల్లో మిగిలిన లాభంతో మేడలు కట్టచ్చునా అని సందేహం. మేడ కట్టాడు. కట్టకపోలేదు. ఉంచుకున్న తూర్పుదాన్ని నగల్లో దిగేశాడు. కూడా. మరెల్లా వొచ్చిందింత డబ్బు? పోనీ డబ్బుమాటా సంపాదనమాటా వొదిలేద్దాం. నిజంగా వీడు దేశాన్ని ఉద్ధరించడానికేంచేస్తున్నాడు? పిల్లలు తాగవలసిన పాలూ, ప్రజలు అన్నం వొండుకు తినవలసిన బియ్యమూ బ్లాక్ మార్కెట్లో కొనేసి (కాఫీలో కొంచెం పంచదార వెయ్యమన్నా అంటే, 'ఏమాగండీ సాకులలో కొన్నామండీ' అని చెంగా తిరగేసి కప్పులోనూ కాదు, టేబిల్ మీదా, వొంటిమీదా విసురుతాడు.) వాటిల్లో అద్దమైన సరుకూ కలిపేసి సింగాపూర్ ప్లేట్లలోనూ అల్యూమినియం పళ్లేల్లోనూ మనకి పెడతాడు. టేబిలూ కుర్చీకూడా గజం ఎత్తు మెట్టుమీద తాపటంచేసి గల్లాపెట్టెలో చేతులెట్టుకొక్కచుని "హేం, మనం కొట్టి వీళ్ళందరిచేతా గడ్డి తినిపించేస్తున్నాం. మన ప్రజలకి అసలు ఈ గల్లాపెట్టి చాలదు. వొట్టి గొర్రెల మంద" అంటూన్నట్లు ధీమాతో ఎవరినీ చూడకుండా అందర్నీ, మందని కాపు కాస్తూన్నట్టు చూస్తాడు. ఛీ, వీడసలు దేశానికి ప్రజలకీ అపచారం చేస్తున్నాడనిపించింది. ప్రజల నోట్లో మన్ను కొడుతున్నాడనిపించింది. ఆ కాఫీకి అదేమిటో శికాయిచేమూ ఒగరూ వొచ్చాయి. ఛీ. అసలు వీడిని ఉద్ధరించబడిన దేశంలో ఉండనివ్వకూడదు. గల్లాపెట్టెదగ్గిర్నించి పడదన్నాలి. అనుకుంటూ

బేడాళ్లూ షేక్‌ల్ మొహాన్ని గిరవాటేసి లేచిపోయాను.

పోనీ, ఓ చిల్లర దుకాణం పెడితే? అసలు వస్తువుల్ని ఉత్పత్తిచెయ్యాలి. అందువల్ల దుకాణం పనికిరాదు. పెద్ద వ్యాపారం పెడితే?–పెడితే నాకు లాభం రావచ్చు. లేదా దివాలాతీసి నాభార్య, బావమరిది ఆస్తిపరులు కావచ్చు. కాని దేశాన్ని ఉద్ధరించడం ఎల్లాగ?

మరేం. పరిశ్రమ స్థాపిద్దాం. నేరుగా సంపద వృద్ధిచేసేస్తా మన్నమాటే. కాని ఎల్లా స్థాపించడం? మన అదృష్ట మేమో కాని గారడీవాడు మనదగ్గిర కొచ్చి "ఈ డబ్బాలోకి చెయ్యి విదపండి బాబూ" అంటే కూడా కానీ రాలదు. మరోడయితే రూపాయిలు జలజలా రాల్తాయి. మనదగ్గిర కొస్తే గారడీవాడి డబ్బాలో ఉన్న రూపాయిలు కూడా మన్నయిపోతాయి. ఇంకెల్లాగ?

స్వయంగా వస్తువుల్ని ఉత్పత్తిచెయ్యాలంటే అదో తగాదా. అక్కడికీ రోజూ పొద్దున్నా సాయంత్రం నేనూ మా ఆవిడా చరఖా తిప్పుతూనే ఉన్నాం. కాని నాగా లేకుండా ఉంటే నెలకి ఒక్క చీరకి నాలుగు నెలలు. దీంతో 1951 ఆఖరుకల్లా దేశాన్నెల్లా ఉద్ధరించడం? మనకి చాలినంత వొడుక్కోగా ఇంకోడికి కావలసినంత కూడా వొడుకుతూ కూచుంటానంటే 1951 డిసెంబరు 31 అంతవరకు నిలవదు. దానిపుట్టి మునిగిపోయినట్టు ఇదుగో వొస్తున్నా నంటూ ఏణ్నర్థం దూరంలో మలుపులోనించి తొంగిచూస్తోంది. ఇంకెల్లాగ? పోనీ ఓపొలంచెక్క కౌలుకి తీసుకుని (కౌనడం ఎక్కడతెండి) ప్రభుత్వ సాయం చేద్దా మంటే ఇచ్చే దాతేడి? ఇచ్చేవాడున్నా డనుకుందాం. అప్పటికీ లాభం లేనట్లే వుంది. పంటనీళ్లకోసం పాట్లు, ధాన్యసేకరణోద్యోగులు, కరణాలు, మునసబులు, రివిన్యూ ఇన్‌స్పెక్టర్లు, వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్లు మార్కెటింగ్ ఆఫీసర్లు, ఎరువులబాధ—అన్నీ తలుచుకుంటే గుండె గుభేలు మంటుంది. ఎంతమందిరైతులు పొలాలు విడిచి పారిపోడం లేదు. ఎంతమంది స్వంతవ్యవసాయాని కో దణ్ణం పెట్టేసి అమరకౌలకిచ్చేసుకుపోడం లేదు. ఎన్ని చూడ్డంలేదు? ఇదేం లాభం లేదు.

మాష్టరీచేసి జ్ఞానాన్ని ప్రచారం చేద్దామంటే దాంతో దేశం ఉద్ధరింపు కాదు. డాక్టరీచేద్దా మంటే అది రోగులికి ఏక ఉద్ధరింపే. ఇంజనీరవడం కల్లోమాట. మహామహా ఫస్టుక్లాస్‌లో బి. యే. పాసైన వాళ్ళకే ఇంజనీరింగ్ కాలేజీలో సీటు దొరకదు. దొరికి చదువు సాగించే తాహతున్నా, చివరికి ఎక్కడో డస్కు దగ్గర ఉద్యోగమో, రోడ్లమీద ఉద్యోగమో కనిపిస్తుంది తప్ప ఉత్పత్తికి వినియోగపడే మార్గం కనిపించదు.

నామాట వొదిలేద్దాం. దేశంలో అంతా ఏం చేస్తున్నారు? ఏం చెయ్యడం లేదు? వ్యాపారం చేసే వాళ్ళు కుబేరు లౌతున్నారు. వాళ్ళని వ్యాపారం వొదిలేసి పొలాల కెగబడమంటే ఒప్పుకుంటారా? అసలే ఎకరానికిద్దరు రైతులున్నారు, ఇంకా ఎక్కడ దొరుకుతుంది భూమి వీళ్లకి? వీళ్ళు దున్నుదామంటే అది మన చేతికి రావడానికి వందమంది ఉద్యోగుల చుట్టూ మాసాలూ ఏళ్లూ వెళ్లాడినా, వేలకొద్దీ డబ్బు రెండోకంటివాడి క్కనిపించకుండా ఖర్చుపెట్టినా, జేబు ఖాళీకావడమే కాని (ఏనుగు వెలక్కాయలో గుంజు తినేసినట్టు) భూమి ఓపట్టాని రాదు–ఎంత రాజకీయంగా బాధితుడైనా. వ్యాపారస్థులు వ్యాపారం మానుకోరు–కాంగ్రెసువాదులు కాంగ్రెస్ త్యాగులూ అయినా సరే.

డబ్బున్నవాళ్లు పరిశ్రమలు పెడుతూనే ఉన్నారు. కాని ప్రజలకి ఉపయోగపడేవి ఒక్కటీ లేవు. ఏవైనా ఉన్నా అవి ప్రజల కందనంతగా ఎత్తుమీదుంటాయి. (మచ్చుకి–అల్యూమినియం ఫ్యాక్టరీలూ బట్టలమిల్లులూ) పల్లెటూళ్లలో ఇప్పుడు కావలసిన బట్ట సాలీల చేతులమీదుగానే వొస్తోంది కాని, మిల్లుబట్ట అందరికీ అందడంలేదు. కావలసినవి మూడు: తిండి, బట్ట, కొంపలు. కొంపలు స్వంతానికి కట్టుకోడం, అద్దెలకి కట్టివ్వడం సాగిపోతూనే వుంది కాని. అద్దెలూ అడ్వాన్సులూ కట్నాలూ కూడా నిరాటంకంగా పెలుబడై పోతున్నాయి. ఈ మూడింటినీ అభివృద్ధి పరచడానికి ఇంక మావూళ్లో షావుకారు పుల్లయ్యంతో, ఛోటానాయకుడు ఎల్లయ్యంతో నేనూ అంతే. ఎవ్వరమూ ఏం చెయ్యగలం! మా వ్యాపారం, మా వృత్తి, మా ఉద్యోగం, మా నాయకత్వం మానుకోలేం. తీరా మానుకుంటే ఉత్పత్తిమాట దేవు డెరుగు; మరో ఆధారం కూడా ఉండదు.

పోనీ ఆ రైతుల్నే, ఆ మిల్లుల్నే, ఆ సాలీల్నే, ఆ తాపీవాళ్లనే, ఇంకా జోరుగా పని చెయ్యండోయ్ అని చెప్పుదామంటే, "దేశంలో అందరూ సొమ్ము చేసుకుని పదిసార్లు పట్నం వెళ్లి రాగలుగుతున్నారు కాని, మాపని ఎంత కష్టపడితే అంతగా ఉచ్చులో కంఠాలకి బిగుస్తోంది. మీ కేం మీరు చెప్తారు బాగానే వుంటారు" అని సమాధాన మిస్తారు. వాళ్లని కాదనేందుకు వీల్లేదు. ఆపన్ను నేనే చేద్దామంటే "అసలు రంగం కిటకిటలాడిపోతోంటే మడతచొక్కాలు తొడుక్కున్న నీక్కూడా చోటెక్కడుందయ్యా దిగు దిగు" అంటారు.

కాంగ్రెస్‌వాళ్లకిమల్లే ఖద్దరు వేషం వేసి అన్ని సంఘాల్లోకీ ఎక్కి ముఠాలచెడుగుడికి దిగితే అసలే ప్రయోజనం లేదు. చెడుగుడువల్లా ఆ రాజకీయాలవల్లా (రాజకీయాలంటే ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ, విశేషంగానూ సుంభనగానూ సంస్కృతంలోనూ ఇంగ్లీషులోనూ తెలుగులోనూ తిట్టుకోడాలు) ఉపన్యాసాల ఊకదంపులవల్ల వస్తూత్పత్తి వృద్ధికాగలిగితే ఇకనేం, ఈపాటికి దేశంఅంతా సంపదల వరదల్లో కొట్టుకుపోయేదే?

మరింక దేశాన్నుద్ధరించడానికి నేనేం చెయ్యాలి? ఏం చెయ్యడంలేదంటారు? ఉన్న నాలుగురోజులూ ఏ పాలు తక్కువో ఏ కూరకొరవో నేనూ, నావాళ్లూ ఇంతఎంగిలిపడి ఇదే స్వర్గం, ఇది నా జన్మభూమి, నేను భారతీయుణ్ని అని మననంచేసుకుంటూ, గడుపుకుపోనిస్తే అదే చాలు. నేను ఏమీ చెయ్యలేను. చెయ్యాలనున్నా ఆధారం లేదు. ఆధారం ఉన్నా మన రాజకీయాలు మన నాయకులు మన ఆఫీసర్లు నా చెయ్యిఆడనివ్వరు. పోనీఅధికోత్పత్తికోసం నా గుమాస్తా ఉద్యోగం మానుకోనా? రేపే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నాచోట్లో మరొకణ్ని వేసెయ్యదూ? ఆ కొడుకికి నేనెందుకు తప్పుకోవాలి? తప్పుకుంటే దేశం ఉద్ధరింపుమాట అటుంచి, సంసారభారం నన్ను ఉద్ధరించేసేమాట నిజం!

చౌకలో సేద్యం అభివృద్ధి

[ఎడ్విన్ ముల్లర్]

ప్రపంచంలోని మానవులందరికీ కావలసినంత ఆహారాన్ని ఎలా చేకూర్చడం? ఇప్పుడు మొత్తం జనాభాలో దాదాపు సగంమంది అర్ధాకలితో ఉంటున్నారు. ప్రతిసంవత్సరం వేలులక్షలుగా ప్రజలు కాటకాలకు బలౌతున్నారు. మిగతా సగంమందీ వీరికి సహాయం చెయ్యడం అవసరం. అది ఉభయవర్గాలకీకూడా క్షేమం. అందరికీ ఆహారం లభించేవరకూ ప్రపంచంలో శాంతి అసంభవం.

కాని ఇదేలా చేకూర్చడం. ఖర్చు సంగతి తల్చుకుంటేనే గుండె గుభేలుమంటుంది. ఆకలితో అటమటించే జనం ఆసియా, ఆఫ్రికా, దక్షిణమెరికాలలో కిటకిట లాడుతున్నారు.

కాని అంత ఖర్చుతో నిమిత్తం లేకుండా ఆహారస్వయంసమృద్ధి సాధించవచ్చునని నారిస్. ఇ. డాడ్ చెప్తున్నాడు. దీనిక్కి డాడ్ ఒక కార్యక్రమం తయారుచేశాడు.

డాడ్ వ్యవసాయంలో అనుభవజ్ఞుడు ఇరిగేషన్‌లో బీడు భూమిని సేద్యంలోకి తీసుకువచ్చి 200 ఎకరాల కమతం ఏర్పాటు చేసుకున్నాడు. ప్రభుత్వోద్యోగంలో ఉండి అమెరికన్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ సహాయకార్యదర్శి అయినాడు. ఇప్పుడాయనకు 70 ఏళ్లు. ఐక్యరాజ్యసమితి వారేర్పరచిన ఆహార వ్యవసాయ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఉన్నాడు.

డైరెక్టర్ జనరల్‌గా డాడ్ చాలా దేశాలు (భారతదేశంకూడా) పర్యటన చేశాడు. ఆహారోత్పత్తిని వృద్ధిపరచడానికి వ్యవసాయవిధానం మారడం ప్రధానమని డాడ్ అభిప్రాయం. ఆసియా మొదలైన ప్రాంతాల్లో వ్యవసాయదార్లు చాలా హీన స్థితిలో ఉన్నారు. సర్వసామాన్యంగా అక్కడ రైతులు చాలా బీదవాళ్లు. చిన్న చిన్న చెక్కలు దున్నుకుంటారు. ఒక పార ఒకపలుగు ఒకకొడవలి ఉంటాయి. పాత పంటతాలూకు కొద్ది ధాన్యాన్ని విత్తనానికి అట్టే పెట్టుకుంటారు. ఎడ్లు కలవారు అరుదు. ఉన్నపట్టుని ఈస్థితి మారిపోవాలంటే కూడా అసాధ్యమే. మార్పు క్రమక్రమంగా రావాలి.

భారతదేశంలో డాడ్ చాలాకమతాలు చూశాడు. వడ్లునూర్చడానికి కూలీలు చేరి చేత్తో కొడుతున్నారు. దీనికి పరిశ్రమ అధికం. నష్టం చాలా ఉంటుంది. ఈవిషయమై డాడ్ భారతదేశంలో ప్రభుత్వాధికారుల్తో మాట్లాడాడు. వారు ట్రాక్టర్లు, నూర్పిడియంత్రాలు కావాలని చెప్పారు.

కాని భారతదేశానికి కావలసినన్ని యంత్రాలూ అమెరికా ఉచితంగా ఇవ్వాలంటే ఖర్చు కోట్లరూపాయలవరకూ పెరిగిపోతుంది. వారు స్వయంగా తయారుచేసుకోలేరు. తీరా ఇచ్చినప్పటికీ వీటిని ఉపయోగించడం అలవాటవాలంటే భారతదేశంలో రైతులికి చాలా రోజులుపడుతుంది. అసలు చెక్కముక్కలై పోయిన భూమిని ఏదో విధంగా కలిపి చేర్చితే గాని ఈయంత్రాలవల్ల ప్రయోజనమే ఉండదు.

తరవాత డాడ్ జపాన్ వెళ్లి అక్కడ వ్యవసాయం చూశాడు. అక్కడ రైతులు పదహారంగుళాల మందం కల కర్ర సిలిండర్లతో వరిధాన్యం నూరుస్తున్నారు. దీన్ని కాలితో దర్జీమిషన్‌లాగా

(35-వ పేజీ చూడుడు)



శ్రీమతి నాయక్ నింబాల్కర్ మరొక కార్మిక స్త్రీతో కలిసి ధాన్యం దంపుతున్నారు. (నడివీధిలో) డైలీ మహిళా రక్షణాకేంద్రంలో చదువుకున్న స్త్రీలకు బహుమతులు పంచి పెట్టారు.

మనదేశం

పరీక్షల ఫలితాలు దాదాపు అన్నీ ఈవారంతో వెలువడ్డంతో దేశంలో పంచాయతీ ఎన్నికలతో బాటు కొత్త ముమ్మరం ఆరంభమైంది. మొత్తం 62 000 మంది స్కూల్ ఫైనల్ విద్యార్థులు పరీక్షల కూర్చున్నారు. వీరిలో నూరింట 42 వంతులు ఉత్తీర్ణులైనారు. పాసైన 26 వేల మందిలో దాదాపు అందరూ కనీసం రెండుమూడు కాలేజీల్లో ప్రవేశానికి ప్రయత్నిస్తారనుకుంటే, (దరఖాస్తు రుసుము కొన్ని కాలేజీలకి రూపాయి, కొన్ని కాలేజీలకి రెండు రూపాయలూ ఉంటుంది) కనీసం ముప్పాతిక లక్షరూపాయలు కాలేజీలకీ ఊరికే కూర్చుంటే వస్తుంది. ఇందులో వారు పెట్టే ఖర్చు ఎన్నోవంతు ఉంటుందో చెప్పడం కష్టం. ఇంక ఇంటర్మీడియెట్ పాసైన వారిలో కనీసం మూడోవంతు జనం మెడికల్ కాలేజీలకి, ఇంజనీరింగ్ కాలేజీలకి, ఎగ్రికల్చర్ కాలేజీలకి పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులకి అన్నిటికీ దరఖాస్తులు పెట్టుకుంటారు. ఈదరఖాస్తురుసుముల రూపంలో వచ్చే ఆదాయం సులువుగా లక్ష రూపాయలను మించి ఉంటుంది. అంటే ఫలితాలు వెలువడిన వారం పదిరోజుల్లో కాలేజీలమీద ప్రజలు కనీసం రెండులక్షల రూపాయలు గుప్పేస్తారన్నమాట. ఇంతా చేస్తే కులవివక్షతవల్లనో, ప్రాంతీయపక్షపాతాలవల్లనో సమర్థులైన విద్యార్థులకి కావలసిన కాలేజీల్లో ప్రవేశాలు దొరకనే దొరకవు. దరఖాస్తులకు సుంకంగా వొదలవలసిన చిలుము వొదిలిపోగా చివరికి బి. కాం. లోనో, బి. యే. లోనో చేరతారు. పాసయ్యేవరకూ ఒకగోడు, పాసైన తరవాత, ఏమి చెయ్యాలో ఎటూ తోచక అంతకంటె పెద్ద గోడు. వీటితో రెండుమూడుమాసాల వరకు దేశం కుతకుత లాడుతూ ఉంటుంది.

మన రాష్ట్రంలో భక్తవత్సలం నాడార్ గోపాలరెడ్డి ప్రభృతుల ధర్మమా అని కులనివృత్తి దేశంలోకెల్లా గాఢంగా నాటుకుంటోంది. ఆంధ్రదేశంలో, అదివరకెన్నడూ ఎరగని కులవిద్వేషం తమిళులతో పొత్తు ధర్మమా అని సహస్రముఖాల విజృంభిస్తోంది.

యువకుల్ని యువతుల్ని చూస్తే పండిట్ నెహ్రూకి ఒళ్లు పొంగిపోతుంది. వారి ఉజ్వలభవిష్యత్తునుగురించి కలలు కని, వారికి ఉన్నతాశయాలు ఉత్కృష్టఆదర్శాలు బోధిస్తారు. దృష్టిలో పెట్టుకునే లక్ష్యం అత్యున్నతంగా ఉచ్చగతిలో ఉండాలని పండిట్ నెహ్రూ మళయాళదేశంలో యువతీయువకులికి బోధించారు. కాని ఎంత ఉన్నతాశయాలున్నా, ఎంతగా రాత్రీ పగలూ కష్టించినా కుల నివృత్తి పేరిట సమాజన్యాయమివిషతో మద్రాసు ప్రభుత్వం ఎంతమంది యువకుల్ని యువతుల్ని అధోగతిపాలు చేస్తోందో పండిట్ నెహ్రూ గ్రహించలేకపోయారు. ఫస్టుక్లాస్ సాధించినా, లోకజ్ఞానం ఆర్జించినా కోరిన చోట విద్యాదానం నిరాకరించబడినప్పుడు వారి ఉజ్వలభవిష్యత్తు చూస్తూచూస్తూ దగ్ధమైపోతోంది. ప్రభుత్వాధికారాన్ని, చేజిక్కించుకుని, పని కట్టుకూర్చుని, తల పైకెత్తేసరికల్లా పీక నులిమినట్లు బాధపడుతోంది విద్యార్థిలోకం.

ఒకవంక ఈకులతత్వాన్ని ఆదరిస్తూ, దేశంలో కులాభిమానాలు పనికిరావని పండిట్ నెహ్రూ ఎంత ఘోషిస్తేమాత్రం ఏమి ప్రయోజనం? నెహ్రూ, త్రివేంద్రంలోనూ, ఎర్నాకులంలోనూ కులద్వేషాలు సమసిపోవాలని గుచ్చిగుచ్చి చెప్పారు. కులతత్వం చెన్నరాష్ట్రంలో శాసనక్రమబద్ధమయింది. కాంగ్రెస్ నాయకులకు, మంత్రులు మొదలు కుగ్రామచోటా నాయకులవరకూ అందరికీ ఆశ్రితపక్షపాతానికి కామధేనువయింది.

ఈకులతత్వంవల్ల దేశం విచ్ఛిన్నం కాదనుకోడం పొరపాటు. దక్షిణాదని ద్రావిడస్థాన్ ఉద్యమానికి కాంగ్రెస్ మంత్రులే ప్రత్యక్షదోహదమిస్తున్నారని పండిట్ నెహ్రూ గ్రహించడంలేదు.

సమాజన్యాయంపేరుతో కులనివృత్తిని ప్రవేశపెడుతున్నారు. కాని విద్యార్థుల్లో కాని, ఉద్యోగాన్వేషుల్లో కాని ఏకులం వారిని తీసుకున్నా సరే, ఈకులనివృత్తి ఎంతమందికి తృప్తినిస్తోంది? వాస్తవంగా సహాయం పొందవలసిన హరిజనులకు బొత్తిగా సున్న. అగ్రవర్ణబ్రాహ్మణేతరుల్లో నూరింట పదోవంతుమందికిమాత్రం ఉపయోగపడుతోంది. వీరు వాస్తవంగా సమర్థులైనవారన్నమాట. మిగతా సమర్థులైన విద్యార్థులపనికూడా సున్నే. కాంగ్రెస్ వాదుల ఆశ్రితజనపక్షపాతం వచ్చి మిగత వారిలో అర్హులైనవారికి కులనివృత్తిసహాయం లభించకుండా కొట్టేస్తోంది. ఒకవిషయం మాత్రం సర్వజనవిదితం. కులనివృత్తివల్ల కాంగ్రెస్ వాదులికి ఆశ్రితజనపక్షపాతానికీ ఏతావతా కొందరికి ధనార్జనకీ మాత్రం ఉపయోగపడుతోంది. ఇంత అల్పఫలితంగల కులనివృత్తివల్ల దేశంలో కులద్వేషాలు రెచ్చిపోతుంటే ప్రభుత్వానికి గమనించవలసిన బాధ్యతలేదా? నూరింట పదిమందిని మినహాయించగా మిగత 90 మందికీ ఈనిర్బంధాలవల్ల వారి భవిష్యత్తుకు సంభవిస్తున్న అపకారానికి ఫలితంగా ఈ "సమాజన్యాయం" పట్ల ద్వేషం జనించకేమౌతుంది? ఈనాడు ఆంధ్రదేశంలో అన్నివర్గాలలోకంటె విద్యార్థుల్లోనే కమ్యూనిజం పట్ల సానుభూతి అధికంగా ఉండడానికి ముఖ్యకారణం మన ఈనాటి "సమాజనీతి"; రాజకీయతంత్రాలపట్ల రోత కాదా?

పండిట్ నెహ్రూ మళయాళదేశంలో దేశైక్యతావశ్యకత, కులద్వేష నిర్మూలన, దేశీయార్థిక సంపద్వృద్ధి కృషి, భాషా రాష్ట్రాలు మొదలైన విషయాల్ని గురించి దీర్ఘోపన్యాసాలు చేశారు.

ప్రతి ఒక్క విషయంలోనూ కాంగ్రెస్ వెనక్కి తగ్గినట్లు కనిపిస్తూనే ఉంది. భాషా రాష్ట్రాల తగువులవల్ల దేశం మరింత విచ్ఛిన్నమైపోయే ప్రమాదం ఉందనీ, ఇటువంటి భీతికి మతద్వేషఫలితమైన దేశవిభజనే కారణమనీ నెహ్రూ చెప్పారు. అయితే ఇప్పటి

(39-వ పేజీ చూడుడు)

నవల:



శ్రీ నోరి నరసింహశాస్త్రి

33

వైకుంఠైకాదశినాడు పూజాదికదీక్షలు నిర్వర్తించి, మరునాడు మహాసభ చేసి కొప్పెరుంజింగడు వసిష్ఠగోదావరి నుత్తరింప నిశ్చయించియుండెనుగదా! తా నొకటి తలచిన దైవము నదే యెల్లప్పుడును తలచునా?

పుష్యశుద్ధదశమినాటికే అతని వాహినులు మొగలితుర్రు కీవల నున్న స్కంధావారములనుండి కదలిగోదావరీతీరము చేరుకొని నదినుత్తరించుటకు సర్వసన్నాహములు చేయ నాయితమగుచుండుటకు నిర్ణీత మయినది. అందుకుగాను వారమురోజులనుండియు ముందుగా చుట్టుపట్టుల నన్ని రేవులనుండి దొరకిన పడవ లన్నిటిని బలవంతముగా సేకరించి యావలియొడ్డున నిలుపసాగిరి.

ఇట్లుండ నవమినాటిసాయంత్రమునకే జన్నిగమహావాహిని సమీపించుచున్న దని కొప్పెరుంజింగని శిబిరమునకు శీఘ్రవార్తాహరులు వార్తలు తెచ్చిరి. ఆపైని గంటగంటకు కాకతీయాశ్వికదళముల యలజడి ఎక్కువ కాజొచ్చెను. ఇది తన్ను వసిష్ఠగోదావరి తరింపకుండ నాటంకపరచుటకుమాత్ర ముద్దేశింపబడినదా? లేక యీ జన్నిగదేవుడు మహాయుద్ధము చేయుటకే సంకల్పించినాడా? అతని కింత సాహస ముండునా? ఏమైన నేమి? జన్నిగను శిక్షింపకుండ వసిష్ఠగోదావరి నుత్తరించుటకు కొప్పెరుంజింగడు ఇచ్ఛగింపలేదు. ఒకవేళ నట్లు చేయ నిచ్ఛగించినను అది సాధ్యపడదు. జన్నిగ మహాయుద్ధమున నుపక్రమింపక దోబూచులాడుచు కాలయాపన చేయ యత్నించినను తానే తన సేనలతో నాతడు జన్నిగను తాక నిశ్చయించెను. అదియు శీఘ్రముగా జరిగిపోవలెను. ఈప్రయత్న మంతటిలోనను తాను ముందు చేయ సంకల్పించిన వైకుంఠైకాదశీవ్రతోత్సవముల కాటంక ముండగూడదు. వీలైనచో ద్వాదశీపారణ మైనవెంటనే మహాసభ చేసి మొదల ననుకొన్నట్లు తాను గోదావరి నుత్తరింపవలెను. అది తన మహత్త్వమును ప్రకటించును.

ఇట్లాతడు నిశ్చయించుచుండునంతలోనసె ఆ నవమినాటి రాత్రికే మరియొక వార్తయు నాతనికి జేరెను. అతని ప్రధానసేనలు ఎక్కువగా మొగలితుర్రుసమీపమునగలవు. అతనితోపాటు సమీపమున సముద్రముపైచోళనౌకాబలముకూడ సాగుచున్న దిగదా! ఆనౌకలు చిన్న చిన్న కూటములుగా నేర్పడి సముద్రమునముందును వెనుకనుఆవలను రక్షణకై తిరుగుచుండెను. అ నావల కన్నిటికి దూరమున క్రొత్తనావలు కొనివచ్చినవి. మొగలితుర్రువాడరేవును మూడువైపులను ఆ మహానావలు క్రమ్మివేయుచున్నట్లున్నవి. అట్లు దూరమున కనబడిన నావలు వర్తకులవగుటకు వీలు లేదు. అన్ని నౌకాకూటములును తమకు నావ లెన్నో కనబడిన వని వార్తలు తెచ్చినవి. అందుచే నవి యుద్ధకాంక్షతో వచ్చిన కాకతీయనావలే యైయుండవలెను. ఈవార్త యానాటి యర్ధరాత్రమునకు స్థిరపడెను.

అటు సముద్రముమీదను ఇటు భూమిమీదను ఒకే సమయమున తా నిప్పుడు రణమునకు సంసిద్ధుడు కావలె నని కొప్పెరుంజింగనికి స్పష్టపడినది. అతని సేనలు ఉభయత్ర సుశిక్షితములే! కాకున్న చోళనౌకాబలముల నెల్లప్పుడు నమ్మియుండరాదు.

ఇంతవరకు గోదావరీతరణమునకై సర్వసన్నాహములు జరిగియుండెను. అందుచే శిబిరములోని సామగ్రి చాలభాగము కట్టివేయబడి బండ్ల కెత్తుటకు సిద్ధముగా నుండియుండెను. శత్రుభూభాగమున మహాసైన్య మొకటి మహానదీతరణము చేయుట సులభసాధ్యమా? స్వల్పసేనమాత్రమే అవసరమైన చిన్న పోరులకు సిద్ధముగా నున్నది. మిగిలినదంతయు ప్రయాణసన్నాహముతో నున్నది.

నవమియపరరాత్రమున నాకస్మికముగా కొప్పెరుంజింగడు తన వాహినీపతుల నందర బిలిపించి యాంతరంగికసభ చేసెను. దానికి చోళనౌకాధిపతులును వచ్చిరి. అందరు నాలోచించిరి. ప్రయాణప్రయత్నములు వెంటనే నిలిపివేసి మహాయుద్ధమునకు శీఘ్రగతి సర్వసేవల నాయితముచేయ నిశ్చయమైనది.

శత్రుబలములను తృణీకరింపరాదు. అందును జన్నిగదేవుడు సామాన్యుడు కాడు. అతని నెదిరించుటకు జంకరాదు; అప్రమత్తులమై యుండనురాదు. తెలుగుతీరభూమిపై దండు సాగించినప్పటి నుండియు ఎప్పుడో ఒకమారు మహాయుద్ధము తప్ప దని కొప్పెరుంజింగనికి మొదటినుండియు తెలియును. కాని యాతడు చేతనైనంత వరకు నాంధ్రభూభాగమున చొచ్చుకొనిపోయినపిమ్మటగాని, యట్టి మహాయుద్ధము చేయ నెంచలేదు. అందుచే నింతవరకు నతడెట్టి చిల్లరయుద్ధములను చిక్కుకొనకుండ, ఆటంకములేని మార్గముల సాగిపోవుచుండెను. దక్షారామభీమేశ్వరు డాతని ప్రధాన గమ్యస్థానము. అనాదిగా చాళుక్యప్రభువుల కులదైవ మాతడు! చాళుక్యులనాటినుండి వచ్చిన పూజ్యత కాకతీయులకాలమునగూడ

నాదైవతమునకు పోలేదు. అందుచే ఆంధ్రభూమిపై దండెత్తిన కాళింగులు కాని చోళులు గాని పల్లవులు గాని తమదృష్టిని దక్షారామముపై ముందుగా నిలుపుచుండువారు.

దాక్షారామ మిప్పుడు చేరువయైనది. సప్తగోదావరము దాటినచో దాక్షారామము చేరినట్లే! గోదావరీమహానదియే యడ్డు! ఇంతవరకు తనసేన కట్టి తీవ్రప్రతిఘటనయు లేనందున నాతని కాడవసేనలకు కాకతీయబలములపై నిర్లక్ష్యభావ మేర్పడినది. అట్టి భావము సైనికుల కుత్సాహము కలిగించుటకు ఉపయోగపడునుగాని దానిలో ప్రమాద మున్నది. కొప్పెరుంజింగడు తనసేనాపతులకు సర్వము వివరించెను. ఇప్పుడు మహాయుద్ధము తటసించినది. తమ సేనల యతిశయము ప్రదర్శింపవలసిన తరుణ మిదియే!

చిత్రముగా తెల్లవారునప్పటికే కొప్పెరుంజింగని సేన ప్రయాణసన్నాహములు కట్టిపెట్టి యుద్ధమునకు సిద్ధమగుచుండెను. తూర్యారవములు మనోజ్ఞభయంకరముగా మ్రోయసాగినవి. సైనికులు దళాధిపతులు ధ్వజము లాకాశము నిండున నెగురవేసిరి. ఖడ్గములు, శూలములు, పరిఘములు, గదలు, ధనుర్బాణములు కట్టాయిత మొనర్చిరి. ఆ కాడవసేనలలో ఏనుగులు తక్కువ, అశ్వము లెక్కువ. ఉన్న యా కొద్దిపాటి గజములను దళమునకును దళమునకును మధ్యమధ్య యుద్ధసన్నద్ధములుగా తీర్చిరి. పోరుకు సిద్ధమై దళములుగా నున్న యాశ్వికసైనికులే కాక సేనారక్షణకును వార్తాహరణమునకును ఆశ్వికులే యెల్లెడ సంచరించుచుండిరి. ఇట్లు దశమినాటి మధ్యాహ్నమునకే కొప్పెరుంజింగని సేనలు యుద్ధమునకు సిద్ధమయ్యెను.

ఆ మహారాజసింహుడు అన్ని యాజ్ఞలును తన సేనాపతులకు ముందుగనే ఇచ్చియుంచెను. ఇక నాతడు తన శిబిరమున నేకాంతముగా నుండవచ్చును; శాంతముగా తాను సంకల్పించినట్లుగా నేకాదశీవ్రతము పూర్తిచేసికొనవచ్చును. ఇంతమంది గోదావరీతీర పండితులను పిలిపించి, యిప్పుడు యుద్ధము వచ్చిన దని వారిని పొమ్మనునా? ఇక్కడి పండితులకు తనతో వచ్చిన పండితులయతిశయము చూపవలె ననిగదా యాతని యుత్సాహము! 'విద్వానేవ విజానాతి విద్వజ్జనపరిశ్రమమ్!' తన కెంత యదృష్టము! తనసేనలు కాకతీయసేనాబలములను భూమిమీదను సముద్రముమీదను ఎదిరించి నిర్జించుసమయముననే సరిగా, తాను పండితసభ చేసి, యాంధ్ర పండితవరేణ్యులకు తనప్రతిభను ప్రదర్శించు నవకాశము చేకూరినది. యుద్ధములో విజయమునకుకంటెనుగూడ ఆంధ్రపండితమహాజయమునకై యా కొప్పెరుంజింగడు పసివానివలెనే ఉబలాటపడుచుండెను!

౩౮

అంబదేవుడు మహాసేనతో వచ్చుచున్నా డను నిశ్చయవార్త తెలియగనే జన్నిగ తనమహాసేనతో కొప్పెరుంజింగని వెంటనంటి యాతడు గోదావరి దాటకమున్న తలపడవలె నని బయలుదేరెను గదా! అత డనుకొన్నట్లు పల్నాడుమీదుగా సులభముగా నమరావతియొద్ద కృష్ణానది నాతని సేన యుత్తరించెను. అక్కడ నతని సేనలో నొక పెద్దభాగము నాతడు మోసలపురముపై కంపి మిగిలిన సేనతో కొప్పెరుంజింగనివెంట నేగెను. అట్లాతడు తనసేనను విభజించుటలో గజఘటల నెక్కువభాగము తనతోడనే యుంచుకొనెను. నదీతీరముల జరుగు యుద్ధములలో గజఘట లెక్కువ యుపకరించును. అదియును గాక ఆంధ్రసేనలలో కెల్ల బలిష్ఠమగు నంగమే గజబలము! రుద్రదేవుని కాలముననూ, గణపతిదేవుల కాలముననూ, కాకతిప్రభువుల గజబలములే సందిగ్ధసమయములలో వారికి విజయములు సమకూర్చియుండెను. అందుచే నాంధ్రప్రభువులు గజసేనలు వృద్ధిచేయుచు, వానివిషయమున విశేషశ్రద్ధ తీసికొనుచుండిరి. ఆంధ్రసేనలలోనే గజఘట లెక్కువ. ఆ బలమును జన్నిగదేవుడును ఆంధ్రసైనికాచారప్రకారము సుశిక్షితముగా నుంచి, సర్వబలములకును బలముగను, రక్షగను, సహాయముగను ఉండునట్లు ఏర్పాట్లు చేసెను.

అతడు గోదావరీతీరము దరియునప్పటికి అతనితో నరువదివేల సైన్యమే కలదు. కొప్పెరుంజింగని సేన లన్నియు గలసి పదునెనిమిదిలక్ష లుండు నను ప్రవాదము ప్రబలియుండెను; కాని నిజముగా నాతనిభూసేనలో యుద్ధము చేయు యోధులు లక్షవరకు మాత్రమే యుండవచ్చు నని యాతనికి విశ్వాసపాత్రములగు వార్తలు వచ్చియుండెను. జన్నిగ బయలువెడలునప్పుడు కొప్పెరుంజింగని సేనలు దోపిడిమూక లనియే యాతడు తలచిన మాట నిజము. కాని తర్వాత వచ్చిన వార్తలవలన నవి యట్లు కాక సుశిక్షితము లని రూఢి యైనది. అందుచే నాతనికి జాగరూకత ఎక్కువయ్యెను. సరిగా నదిదాటుప్రయత్నములో నున్నప్పుడే కాడవసేనలను తాను తాక నిశ్చయించినదియు నందువల్లనే! నదీసంతరణప్రయత్నములో నున్న సేనలు యుద్ధసన్నద్ధములుగా నుండవు. అట్టి సమయమున సులభముగా వానిని కలవరపరచవచ్చును. ఎక్కువసేన లున్న కొప్పెరుంజింగని సేనలలో కొన్ని యుద్ధమునకు సన్నద్ధము కాలేవు. ఈవిధముగా చేసిన తన సేనలు సంఖ్యాబలమున దక్కువైనను ప్రయోగబలమున దీసిపోవు. అదియుగాక, తనగజఘటలను సక్రమముగా ప్రయోగించినచో తాను జయింపగలడు!

ఏమైనను, బలవంతుడైన శత్రువుతో, తక్కువ సంఖ్యగల సేనలతో, నాతడు తలపడ నుంకించుట సాహసమే! కాని జన్నిగ మాత్రము 'బ్రహ్మరాక్షస' బిరుదధారులైనవారి వంశములోనివాడే గదా!

ఈ ప్రయత్నమునకుతోడు, జన్నిగ తనజయమునకు, అనుకూలపడుటకు ఇతరసన్నాహము లెన్నియో చేయబంచియుండెను! ఆసమయమునకే యావల మోసలపట్టణమును, తాను పంపిన సేన భూమార్గమునను, తన సోదరుడగు త్రిపురాంతకుడు మోటుపల్లినుండి ప్రచండనౌకాబలముతో దాని వాడరేవును రోధించును.

మరియును ఆసమయముననే, కొప్పెరుంజింగనివెంట వచ్చుచున్న సముద్రనౌకాబలమును కోరంగిరేవునుండి బలీయము లగు కాకతీయనౌకాబలములు తాకును. కోరంగినౌకలు పెద్దవియు బలిష్ఠము లైనవియు; చోళనౌకలు చిన్నవియు చురుకైనవియు! కోరంగినౌకలు సంఖ్యలో తక్కువ; చోళనౌకల సంఖ్య యధికము. అందుచే చోళనౌకలు గెలువలేనిచో తేలికగా పారిపోగలవు. ఆంధ్రనౌకలు గెలిచిన గెలువవలెను; లేనిచో పారిపోలేవు. అందుచే నవి యెట్లైనను సాహసించి గెలువనేవలెను.

ఇవియన్నియు గాక, అతడు ముందుగనే తాను కొప్పెరుంజింగనితో తలపడ నిశ్చయించినరోజు సద్ధారణచేసె యప్పటి

కట్టైనను కొన్ని యాశ్వికదళములను వసిష్ఠగోదావరిపడమటి యొడ్డునకు పంపవలసిన దని యంబదేవునకును ఆదిదమ్మరును వార్త లంపియుండెను. అట్లే కాలనిరుద్రునికి వసిష్ఠగోదావరి యావలితీరమున మారముగా కొన్ని సేనలను సిద్ధముచేసి యుంచ గోరెను. మరియు రాజమహేంద్రవరమునుండి గోదావరిమీదుగా ఐదువందలనదీతరణముల ధనుర్ధరులను నారువేల సైనికులతో నరసాపురప్రాంతమున కా సమయమునకే వచ్చునట్లు ఏర్పాట్లు జరిగి యుండెను.

ఈవిధముగా కొప్పెరుంజింగని సేనలను దిగ్బంధముచేసి సర్వనాశనము చేయవలెనని యాంధ్రసేనాను లూహించిరి. ఎన్ని సన్నాహములు చేసినను, సర్వమును కాడవమూలబలమును జన్నిగ సేనలు నిర్జించుటపై నాధారపడియున్నది. అది తాను సాధింపజాలనిచో మిగిలిన ప్రయత్నము లన్నియు వృథ కాగలవు. అది జన్నిగమనస్సున దృఢముగా నాటినది. ఆతడందుచే మిక్కిలి అప్రమత్తుడై ప్రతిచిన్నవిషయమునుగూడ ముందుగనే యాలోచించి నిర్ధరించియుండెను.

కొప్పెరుంజింగని సేనలు మొగలితుర్రునకును నరసాపురమునకును మధ్య స్కంధావారములలో నున్నవి. పుష్యశుద్ధనవమినాటి సాయంకాలమునకే ఆసేనల పశ్చిమభాగమునకు జన్నిగ సేనలతో చేరుకొనెను. కాని యాతడు వెంటనే కాడవసేనలతో తలపడ దలపలేదు. దశమినాడు తన సేనల కాతడు పూర్తిగా విశ్రాంతి యొసగెను. అవి దీర్ఘప్రయాణములతో నలసియున్నవి. మహాయుద్ధమునకు ముందు ఒక్కరోజు విశ్రాంతి యొసగినచో సైనికులకు నూతనశక్తి యుదయించును. కాని తానానాడు సైనికులకు విశ్రాంతి యొసగినవానివలె శత్రువులకు తోపనీయరాదు. అందుకై యాతడు కొన్ని యశ్వసైన్యముల కదలికలతో నవమినాటి రాత్రియు దశమినాడెల్లను శత్రుసేనల నలజడిచేయించుచునే యుండెను. కొప్పెరుంజింగని సేనలును యుద్ధమున కానాడు సర్వసిద్ధముగా లేవు.

వైకుంఠైకాదశి వచ్చినది! ఇంకను సూర్యోదయమున కెంతయో వ్యవధి యున్నది. సరిగా పవిత్రతమమగు బ్రాహ్మముహూర్తము! జన్నిగ స్కంధావారమున గడియారమున ఇరువది యైదు గంటలు మ్రోగినవి. పూర్వనిర్ణీతవిధమున సేనలు యథాస్థానములు విడిచినవి. అర్ధచంద్రవ్యూహమున నా సేన లున్నవి. రెండు శృంగములందు బలిష్ఠములగు నాశ్వికదళములు కలవు. వెన్నుదన్ని యాంధ్రధానుష్కు లున్నారు. సేనలకెల్ల మధ్యభాగమున ముందుప్రక్కను పర్వతపంక్తివలెనే గజఘటలు పన్నియున్నవి. ప్రతియేనుగుపైనను పలువురు ధనుర్ధరులు కలరు. ఒకగజమునకును ఒక్క గజమునకును మధ్య వాని రక్షకై శూలఖడ్గాద్యాయుధధారులగు యోధులు బారులు తీరి యున్నారు.

జన్నిగ తనపటకుటీరమునకు ప్రధానదండనాథులను పిలిపించెను. అచ్చట నంతకుమున్న జన్నిగగురువరులగు శాంతపూర్వశివదేశికులు శివపూజ నిర్వర్తించియుండిరి. జన్నిగయు నతని దండనాథులును శివతీర్థప్రసాదములు భక్తితో గ్రహించి శివగురువులకు మ్రొక్కి వారి యాశీర్వాదములు వడసిరి. శివగురువుల సన్నిధానమున జన్నిగ తన దండనాథులతో నిట్లనెను:

“నేడు మహాపర్వము. వైకుంఠైకాదశి! మన భాగ్యవశముననే ఈనాడు మనకీ మహాయుద్ధము సంప్రాప్తమైనది. ఈనాడు జయించి తిరిగివచ్చినవారికి శ్రీశివగురువుల శ్రీపాదదర్శనసౌభాగ్యము ప్రాప్తించును. రణభూమిలో ప్రాణము లర్పించినవారికి వీరస్వర్గసౌఖ్యము లభించును. అందును వైకుంఠైకాదశినాడు శ్రీరుద్రదేవమహారాజుల సేవలో నది ప్రాపించినవారి పుణ్యము అగణ్యము! జయ రుద్రదేవమహారాజ!”


దండనాథులందరు జయజయనినాదములు చేసి స్వస్థానములకు బయలువెడలి తమతమ క్రిందివారి నట్లే యుద్బోధించిరి. వీరోత్సాహములతో నందరును, ఎవరి వివాహమహోత్సవమునకు వారు కదలుచున్నట్లే యుండిరి. వరాహధ్వజములును ఖట్వాంగధ్వజములును ప్రభాతకాలపు చిరుగాలుల కల్లలలాడుచుండెను.

జన్నిగస్కంధావారమున రణదుందుభి ముమ్మారు మ్రోసెను. జన్నిగ తన పరివారులతో శ్రవణము లొగ్గి యాలకించెను. మరునిముషమున దూరమున వార్ధిపైనుండి, దీని ప్రతిధ్వనియో యన్నట్లు, ముమ్మారు దుందుభినాదము వినవచ్చెను. అది యావల నౌకాసేనలు సర్వాయితమై యున్నట్లు సంకేతము!

అది వినవచ్చినవెంటనే జన్నిగ సేనాచలనమున కుత్తరువు లిచ్చి, గజారోహణమునకుపూర్వము పఠింపవలసిన మంత్రముల నాతని పురోహితుడు పఠించినవెంటనే, అతడు తన భద్రగజము నధిరోహించెను. ఒక్కపెట్టున శంఖములు భేరులు పణవములు ఆనకములు గోముఖములు ఇత్యాదివాద్యముల ధ్వనులు దిక్కుల బోరుకలగను. ఆవలనావలపైనుండియు నట్టి ధ్వనులే మారుమ్రోసెను. గజబృంహితములు, హయహేషలు, వీరుల సింహనాదములు మిన్నుముట్టెను.

జన్నిగసేన కదలెను. అది యొక నిబ్బరమైన కదలిక! తొందర లేదు; జాగు లేదు! దృఢసంకల్పముతో కూడిన యుత్సాహమే యావాహినిని నావేశించెను. ఆసేనలో ప్రధానబలమగు గజముల గమనమునే దాని ధీరగంభీరగమన మనుకరించుచుండెను.

ఆవల కాకతీయనౌకలును అర్ధచంద్రవ్యూహముననే పన్ని, మొగలితుర్రువాడరేవుపైకి మహోత్సాహముతో సాగినవి.



పగటివేషాలు

శ్రీ జయంతి శ్రీరామమూర్తి

రైలు బయలుదేరింది.

—"ఏయ్... ఏమి టలా తోసుకొస్తావ్? నీకు టిక్కెట్టుందా అసలు?" అన్నాడా గేటుదగ్గర నిలబడ్డ యువకుడు. ఆ సాధువు చలించలేదు.

"ఏం? ఏదీ నీటిక్కెట్టు? చూపెట్టు. లేకపోతే గొలుసు లాగి గార్డుని పిలుస్తాను..."

సాధువు ఏమాత్రం భయపడలేదు.

"ఎందుకయ్యా, అంత కోపం తెచ్చుకుంటావ్? చూసుకో ఇదుగో" అంటూ మొలలోంచి టిక్కెట్టు తీసేడు. ఆ యువకుడు కిమ్మనలేదు. బహుశా తన దబాయింపుకి తానే సిగ్గుపడివుంటాడు. అతనే కాదు. అతనితో బాటు ఆసాధువును సందేహించినవాళ్లందరూ నిర్ఘాంతపోయారు. ఒక్కసారిగా వాళ్లందరికీ ఆసాధువంటే గౌరవం ఏర్పడింది. తక్కిన సాధువుల్లాగ, అతను రైల్వేవారికి అతిథి, అభ్యాగతుడు కాడని వాళ్ల మనస్సులు నిశ్చయించేయి.

"ఉన్నారు మహాత్ములు" అన్నాడు చెర్తుమూల బైఠాయించిన నాయుడుగారు.

"లేరు, మరి" అన్నాడు ఆయనప్రక్కనున్న షావుకారు.

"తెల్లటి అంగీ, పంచా కట్టుకోడంతోనే కాలేదు. మలసులోని నలుపు పోవాలి. కోపాన్ని తమాయించుకోవడమే ధీర లక్షణం..." అంటూ సుక్కుతిరక్కుండా చెబుతున్నాడు సాధువు. మిగిలినవాళ్లంతా చెవుల ప్పగించి నాగస్వరం ముందు పాము పడగల్లాగ ఏకాగ్రతను పొందుతున్నారు.

"ఆలా నంటున్నారేం పాపం! ఇలా దయచెయ్యండి" అన్నాడు నాయుడుగారు. ప్రక్కనున్న షావుకారు కొంచెం జరిగేరు. సాధువు వచ్చి ఇద్దరిమధ్యా కూర్చున్నాడు. రైలు జరజరా ప్రాకిపోతూంది. బయట చీకట్లోంచి చల్లటి గాలి పెట్టెలోకి కొడుతూంది. ఆ చిరుచలి వాళ్ళకి సాధువుమీద కలుగుతూన్న భక్తిపారవశ్యానికి దోహదంయిస్తోంది. ఎదుటి బెంచీమీద 'బాల' పుస్తకం చదువుతూన్న పంతులుగారు సులోచనాలు పైకెత్తి-

"తమ నామధేయం?" అన్నాడు.

"నన్ను దాసంటారు"...

"రామదాసా?"

"అలాగే...అలాగే..."

"తమ నివాసగ్రామం?"

"ఒక చోటేమిటి బాబూ? 'ఇందుగలడందు లేడని' అన్నట్లు ... సాధువు కో చోటేమిటి?"

నాయుడుగారి భక్తి హెచ్చుతూంది. తనకు సంతానం కలగడానికి ఆశీర్వాదమివ్వగల సమర్థుడు దొరికినాడని సంతోషిస్తున్నాడు.

"అయ్యా! నమ్మకండి, నమ్మకండి ఇలాంటి బైరాగుల్ని. మోసపోతారు" అన్నాడు గుమ్మందగ్గిర దాసుని అడ్డుపెట్టిన యువకుడు.

నాయుడుగారు సహించలేకపోయేడు.

"ఊరుకోవయ్యా! నిన్నెవరడిగేరు? ఎందుకల్లా అరుస్తావ్?" అన్నాడు కోపంగా. ఆదేవరసలో షావుకారూ రెండు మాటలందుకున్నాడు. రైలు వేగం హెచ్చుతూంది. దూరాన్న మెరుస్తూన్న దీపాలు వడివడిగా దృక్పథంలోంచి తప్పుకుంటున్నాయి. రాత్రి పదకొండయింది. మసక కళ్లతో షావుకారు.

"దాసుగారూ! విశేషాలేమన్నా చెప్పండి" అన్నాడు. దాసు నవ్వును గడ్డంలో దాచుకుంటూ

"ఏం చెప్పను? ఆ బయట వున్న కొండలు చూడండి. ఎంత భయంకరంగా వున్నాయో, వాటితో పోలిస్తే మన బ్రతుకులు ఎంత అల్పంగా కనిపిస్తాయ్"

ఆమాటలకే నాయుడుగారు శరీరాన్ని మరచిపోతున్నారు. ఆయనకి పిల్లలులేని కారణంచేత ధనంమీద ఎన్నడో విరక్తికలిగింది. కనుక వెంటనే అందుకున్నాడు:

"అవునండి. బ్రతికి నన్నాళ్లు డబ్బో డబ్బో అని కొట్టుకుచస్తాడు జీవుడు..."

దాసు మళ్లీ అందుకొన్నాడు.

"ఈనాడు జీవితంలో ప్రధానపాత్ర ధనం వహిస్తోంది. అందులో ఎంతో ప్రభావం వుంది. వెనకటికి ఒక భార్యా, భర్తా తమ ఏకైకపుత్రుని వెంటబెట్టుకుని ఓ నదిగట్టుని పోతున్నారట. చుట్టూ చాలా అందంగా వుందట. కాని నదిలోమాత్రం బురద, ప్రక్కన రెల్లుగడ్డి జీమూతంలాగ పెరిగివుంది. తల్లిదండ్రులు ఓ మూల నిలబడి చూస్తుంటే పిల్లాడు తప్పకుని బురదలో దిగేట్ట. వాడి కేకలు విని వాళ్లిద్దరూ ఖంగారుపడి, నోరూ నెత్తీ కొట్టుకుంటున్నారు. ఆపిల్లాడు ఆగడ్డిలో చిక్కుకుపోయాడు. బురదలో దిగిపోయాడు. ఆనిర్భాగ్యులికి బ్రతుకే అంధకారంలా తోచింది. తోచదా మరి? కడకి వాళ్లూ అందులో దిగి ఆత్మహత్య చేసుకుందామని నిశ్చయించుకుంటున్నారు. ఇంతలో ఎక్కడినుంచి వచ్చేడో ఒక మహాత్ముడు వచ్చేడు ఆర్తత్రాణపరాయణునిలాగ. "ఆగండి" అన్నాడు. వాళ్లిద్దరూ ఆయనకాళ్లు పట్టుకుని ఏడిచేరు.

ఆ సాధువు రెండు నిముషాలు కళ్లు మూసుకుని వాళ్లకేదో చెప్పి వెళ్లిపోయేడు. వెంటనే లేచేరు వాళ్లు. ఓ వెదురుబొంగు చివర రెండు రాగిడబ్బులు కట్టేరు. ఆ గడ్డిలోకి దూరంగా విసిరేరు. ఎవరో ఆ డబ్బుల్ని పట్టుకున్నట్లయింది. వాళ్లా కర్ర మెల్లగా లాగేరు. ఆశ్చర్యం! ఆ కర్రాతో ఆ రాగిడబ్బులు వాడిచేతుల్ని ఆకర్షించేయి. మూడు ప్రాణాలు కాపాడేయి రెండు రాగికాసులు..."

"ఆహాహా! ఎంత ఘనమైన కథ. ధన ప్రభావాన్ని అపూర్వంగా నిరూపించేరు దాసుగారూ..." అన్నాడు పంతులు బాల పుస్తకం మడుస్తూ.

"చాలా బాగుంది. ఇంకో కథ చెప్పండి" అన్నారు షావుకారు ఆవులిస్తూ. దాసుని గేటుదగ్గిర ఆపిన యువకుడు క్రింద కూర్చుని కునికిపాట్లు పడుతున్నాడు. దాసు చూడలేక,

"అదేమిటి బాబూ! ఇలా కొంచెం మేను వాల్చు. నిద్ర నలా అపుకోకూడదు" అన్నాడు. యువకుడు దుప్పటి పరుచుకుని బెంచీలక్రింద మేను వాల్చేడు.

"మీరు సత్పురుషులు దాసుగారూ! మీరు గనక అత చిన్నమాటలు అంత త్వరగా మరచిపోయారు."

అన్నాడు షావుకారు.

"ఏదో. మనలో యేముంది? 'అపకారికి నుపకారము' అని పూరికే చెప్పేరా పెద్దలు" అన్నాడు దాసు. నాయుడుగారు హోల్డాల్ మీద మోచెయ్యి ఆనుకుని, ఆవలిస్తూ చిటికెలు వేస్తున్నారు.

షావుకారు "ఇంకో కథ చెప్పండి" అన్నాడు.

"ఏం చెప్పను? ధన మనేది ఎంత వస్తువు. వచ్చిందా ఒకటే రావడం. పోయిందా అదే పోవడం. రెండూ మన చేతుల్లోనే వున్నాయి సుమండి." షావుకారు కళ్లు ధగధగలాడేయి. "అయితే, దాసుగారూ, ధనం ఎలా వస్తుందో చెప్పగలరా?" అన్నాడు.

"ఎలా వస్తుందేమిటి—'సిరి యిసుమున తైలంబు తీయవచ్చు' అన్నారు. అలాగే ప్రయత్నించి ఎంతైనా కూడబెట్టవచ్చు"... దాసు.

"అలాగ కూడబెట్టినవాళ్లెవరైనా వున్నారా?" అన్నాడు షావుకారు.

"చెబుతున్నా. మా వూళ్లో ఓ రైతుండేవాడు"...


"ఏవూళ్లో" అన్నాడు పంతులు పానకంలో పుడకలాగ.

"ఉండేది లెండి, నా చిన్నతనంలో ఓ వూరు...ఇప్పుడైతే యిలా పరారీనైనా గాని. ఆ రైతు చాలా జాగ్రత్తగలవాడు. అతను ఒకరోజు నాదగ్గిరికి వచ్చి 'డబ్బు ఎలా కూడబెట్టాలి' అని అడిగేడు. ఒక చిన్న ఉపదేశం చేశాను. అది చాలా చిన్నదే. నా ఉపదేశంప్రకారం వాళ్ల పెరట్లో వున్న మర్రిచెట్టు తొర్రలో అతను రోజూ అణావో, బేడో వేస్తుండేవాడు. లాభాలు వచ్చినప్పుడు రూపాయలు, అర్ధలూ కూడా తనవి కావనుకునేవాడు. ఆమాట ఎవ్వరికీ చెప్పలేదు. నిజానికి అతనికికూడా తెలియదు మొత్తం ఎంత పడేసేడో. అలాగ దినాలు, నెలలు, సంవత్సరాలు గడిచేయి. ఆ వట వృక్షంకూడా అతనిగుట్టు బయటపెట్టలేదు. చివరికో రోజు వచ్చింది అతని వృద్ధాప్యంలో కొడుకులిద్దరూ అతన్ని వంట్లోంచి వెళ్ళిపొమ్మన్నారు. ఏం చెయ్యాలో తోచక రాత్రి వంటరిగా పెరటిలో కూర్చున్నాడు. ఇంతలో పెద్ద గాలి వచ్చి ఆ మర్రిచెట్టు మొదట్లోకి విరిగిపోయింది. ఏదో గలగల లాడితే లేచి నిలబడ్డాడు. చూస్తే ధనలక్ష్మి. సొమ్ము ఎత్తుకోడం మొదలు పెట్టేడు గోనిసంచులలోకి. ఎంత ఎత్తినా తరగదు...ఎన్నివేలయిందో! చూసేరా, అతను సకాలంలో పడిన జాగ్రత్త అకాలంలో ఆత్మబంధు వయింది. కనక మనోనిశ్చయం వుంటే ఎంత పేదవాడైనా ధనం నిలవ చెయ్యవచ్చు" అన్నాడు దాసు.

"ఆహాహా! కథలంటే యివే కథలు" అన్నాడు పంతులు.

"ఇది కథ కాదండి. నిజంగా జరిగిందే" ...దాసు.

"కావచ్చు. ఒక్కొక్కప్పుడు నిజాలే మంచి కథలవుతాయి. సశంవంతా చెప్పడంలో వుంది" అంటూ 'బాల' పుస్తకాన్ని పైకి తీసేడు పంతులు. నాయుడుగారు హోల్డాల్ మీద ఆనుకుని గుర్రుపెడుతున్నారు. క్రింద పడుకున్న యువకుడు నిద్ర రాకనో యేమో ఇటూ అటూ దొర్లుతున్నాడు. షావుకారుగారికికూడా కళ్లు మూసుకుపోతున్నాయి. పంతులు పుస్తకం మూసి కిటికీతలుపుల్ని తల ఆనుకుని కళ్లు మూసుకున్నాడు. రైలువేగం హెచ్చుతూంది. దాసుకి క్రమంగా మాట్లాడేవాళ్ళుగాని మాట్లాడించేవాళ్ళు గాని దొరకలేదు. ఓసారి



అస్సాం గవర్నరుగ నియమితుడైన శ్రీ జయరాందాస్ 'దౌలత్రాం గారికి రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ మే 29 తేదీన ఉద్యోగపత్రమును ప్రసాదించిన దృశ్యం.

క్రింద పడుకున్న యువకుని వేపు తొంగి చూసేడు. అతడు మందంగా పొడిగా దగ్గేడు.

* * * *

"ఇప్పుడు వెళ్ళిపోయిన స్టేషను పేరేమిటి!"

"వృద్ధాచలం" అన్నాడు ఆస్టేషనులో క్రొత్తగా ఎక్కిన యువకుడు. షావుకారు లేచి చట్టాలిరిస్తూ—

"అరె...దాసుగారేరీ దిగిపోయారా!"

నాయుడుగారు కళ్లు తెరచి "చెప్పకుండా దిగిపోయేరేం? ఇంకా ఆయన్నో విషయం అడగుదా మనుకున్నాను" అని దిగులుపడ్డారు.

"అవకాశాలు అస్తమానం కలగవు. మహనీయులు కావలసినప్పుడెల్లా దొరకరు" అన్నాడు షావుకారు.

"అలాగే...అలాగే" అంటూ నాయుడుగారు నీళ్ల చెంబుకి చెయ్యి జాచేడు బల్లక్రిందకి. ఏదో మరచిపోయిన వానిలా ఉలికిపడి, లేచి, టార్చిలైటు తీసి వెదకటం మొదలుపెట్టేడు.

"ఏమిటండీ" అన్నాడు షావుకారు.

"అబ్బే! ఏమీ లేదు. చెబుతా" అంటూ నాయుడుగారు పరిశోధన సాగిస్తున్నారు.

షావుకారు టైము చూడబోయి, చేతిని వాచీ కనబడక క్రింద పడిందేమో నని "లైటిలా ఓసారి యిలా యిస్తారా?" అన్నాడు.

నాయుడు నిరాశతో "నా చెంబు, మరచెంబు ఈ క్రింద పడుకున్న వెధవ కొట్టేసేడు." అనగానే "నా వాచీకూడా కనిపించటం లేదు. మొన్ననే చేయించుకున్నాను బంగారపుగొలుసు"—అన్నాడు షావుకారు దీనంగా. "నిస్సందేహంగా ఆ వెధవే. మంచికి పోతే చెడు ఎదురొస్తుంది. దాసు వాడిమీద దయచూపించి పక్షపోషంచేటే యిలా చేసేడు."

పంతులు కునికిపాట్లుగొంచి మందంగా వింటూ, తెలివి తెచ్చుకుని—

"క్రింది నాబూట్లలో గాని జారిపడిందేమో చూస్తారా?" అంటూ చెయ్యి చాపేడు. ఏది? బెర్తుక్రింద అంతా గాలే!! బూట్లుకూడా లేవు.

"అయ్యో! నిన్ననే కొన్నాను క్రొత్త బూట్లు. పదిహేను రూపాయలు. క్రొత్తవి. పరిక్రొత్తవి" అంటూ నిట్టూర్చేడు. వృద్ధాచలంలో ఎక్కిన మనిషి వింతగా చూస్తున్నాడు.

"ఇదంతా చూస్తే దాసే దీనికంతకీ కారకుడనిపిస్తోంది" అన్నాడు పంతులు.

"అబ్బే! దాసు అనుకోకూడదు. ఆ క్రింద పడుకున్న వెధవే కొట్టేసేడు." అన్నారు నాయుడు.

"నా వాచీ...బంగారపు గొలుసు" అంటూ చప్పరించేడు షావుకారు.

పంతులు మళ్లీ "ఏమో, నా అనుమానం నాది. తెల్లటివన్నీ పాలు కావు. ఆ అతివినయం చూస్తే అప్పుడే అనుకున్నాను" అన్నాడు.

"ఏమండోయ్! మీ బూట్లు పోతే పోయేయి గాని కళ్ళుకూడా పోతాయి దాసు మీద అనుమానం పడితే." అన్నాడు నాయుడు. ఆయన కాళ్ళంలో ఆశీర్వాదాలు, పిల్లలు జ్ఞాపకం వచ్చినంటూతా. పంతులు ఘుంపిబట్టలేక "ఉన్నదున్నట్లు చెబితే మీ కెందుకీ కోపం మధ్య?" అన్నాడు.

"ఎందుకేమిటి? మీరు చూసేరా దాసు తియ్యడం?" అన్నారు నాయుడుగారు.

"ఎవరేనా ఈ రాత్రికి ముందు పగలు జరగడం మీరు చూచేరా అంటే మీ కెలా వుంటుంది?" అన్నాడు పంతులు.

వృద్ధాచలంలో ఎక్కిన యువకుడు అడ్డం వచ్చి—

"అయ్యా! ఎందుకింత వాగ్వాదం? మీ రెవరినిగురించి మాట్లాడుతున్నారు? ఆ వృద్ధాచలంలో ఈ పెట్టెనుంచి దిగిపోయినవాళ్లిద్దరి విషయమేనా? ఆ తెల్ల పంచమనిషి, గడ్డపతడు..."

"అవును ఆసాధువు..."నాయుడు.

"అతడు సాధువు కాడు. వాళ్లిద్దరూ పగటివేషాలవాళ్లు. కొన్నిరోజుల్నించి మా వూళ్లో వేషాలు వేస్తున్నారు. వాళ్ళని నమ్మడం మీ తప్పు. అదుగో. అది చదవండి 'దొంగ లున్నారు జాగ్రత్త' అని ఎలా రాసివుందో? ఆదమరచి ఎందుకు నిద్రపోయేరు?"

అన్నాడా యువకుడు మళ్లీ. షావుకారు, నాయుడు నిర్ఘాంతపోయేరు. తన బూట్లు పోయినా వాదం గెలిచినందుకు సంతోషించేడు పంతులు.

ఇంతలో రైలు చిన్న స్టేషనులో ఆగింది.

"పోనీ, ఇక్కడ దిగి వెనక్కి వెళ్లి ఆ వెధవల్ని పట్టుకుందామా?" అన్నాడు షావుకారు. నాయుడు "నేను రాలేను. ఈ రైలులో వెళ్ళకపోతే నా మరచెంబుకి మూడురెట్లు విలువగల పని తగులడుతుంది" అన్నాడు నిస్పృహతో.

షావుకారు అంతటితో నిరాశ చెందక "పోనీ, పంతులుగారూ! మన ముద్దరం దిగి వెదదామా?" అన్నాడు.

వెళ్లి ఏం చేద్దాం? ఈ పాటికి మన సామాను ఏ మర్రిచెట్టుతొర్రలోనో పడిపోయి వుంటుంది"

"సరి ఏం చేద్దాం?"

గార్డు ఈల వేశాడు. పంతులు ముఖం లోపల పెట్టుకుంటూ "తూర్పు దిక్కేదో తెలుసుకుందాం" అన్నాడు.

రైలు మళ్లీ బయలు దేరింది.

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిశ్శక్తి విస్పష్టవ ధ్వనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.

పి. సి. ఏ. & కంపెని.

పెరిదేపి—నెల్లూరు జిల్లా.

శ్రీమద్భగవద్గీత

వ్యాఖ్యాత: శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు

పంచమ ముద్రణము : వెల రూ 4-0-0

(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)

సంస్కృత మూలము. శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్య విశేషార్థ వివరణలుగల 400 పుటల గ్రంథము. నిత్యపారాయణము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది ఖద్దరు బైండు.

ఆంధ్ర గ్రంథమాల,

తపాలాపెట్టె 212, మద్రాసు.



"ఛీ! దుర్మార్గుడా! వొదులూ చేయి. అనవసరంగా అసహాయురాలైన ఆడదాని జోలి కొస్తున్నావ్! నీపాపం నిన్నే నాశనం జేస్తుంది. వొళ్ళు దగ్గరపెట్టుకుని బ్రతుకు."

ఎక్కడనుంచి వస్తోంది ఈశబ్దం? రహదారిలో, ఇంకా సాంతం ప్రొద్దుక్రుంకనే లేదు, ఇంతసాహసానికి పూనుకునే అవివేకి ఎవరు? నేను చాలాసేపు తొక్కించుకుని ఇటు అటు పారజూచాను. ఏమాత్రం బోధపడ్లేదు.

కాలేజీ వదిలిపెట్టగానే ఒక గంటసేపు బజార్లో దుమ్మంతా పైజమాకు కొట్టుకుని కొంప చేరుకుంటూంటాను ప్రతిరోజూ. బ్రాడీపేట రెండవలైన్‌లో చిట్టచివర క్రాస్ రోడ్డులో వుంది మా బ్రహ్మచారివసతిగృహం! నాకు దాదాపు పొరుగువూరు పోయినట్లుగానే వుంటూంది. ముఖ్యంగా ఈరోడ్డులో బస్తీ కుండాల్సిన లక్షణం, జనసమ్మర్దం, ట్రాఫిక్ క్రిక్కిరిసి వుండవు కాబట్టి ఈ అభిప్రాయం సహజంగానే మనస్సులో నాటుకుపోయింది.

ఎర్రని సూర్యకిరణాలు ఇండ్లచాటునుంచి తొంగిచూస్తూ నిర్మలంగా వున్న తారురోడ్డుకు క్రొత్త అందాన్ని యిస్తున్నాయి. ఇండ్లలోనుండి వస్తూన్న పొగ, తగ్గిపోతూన్న వెలుతురూ, సినిమాకు వేళ అయిందని చాటుతున్నాయి. రోడ్డుకు యిరువైపులా అక్కడక్కడ వున్న దీపస్తంభాలమీదుగా పల్లని గాలి కూనిరాగాలు లాపించమని బ్రతిమిలాడుతున్నది. అయినా నేనీరోడ్డుమీద సంగీతకచ్చేరీ పెట్టుకున్నానంటే ఆఖరిసారి సురయ్యాను చూచే అదృష్టం చేతులారా జారవిడుచుకున్నట్టే! జోరుగా తొక్కుతున్నాను సైకిలు. మూసివున్న యింటి వాకిళ్ళు, తలుపు తెరిచి వుంచబడిన పాకీదొడ్లు వెనక్కు పరుగెత్తుకుపోతూన్నాయి. మొండిబండ హెర్క్యులెస్ కాబట్టి సరిపోయింది గాని మరొకటయితే ముక్కలై పోయేది ఆ వేగానికి.

"ఆరి పిడుగా! నీవేనా? నాచేతిక్రింద నీళ్ళు తాగి నాకే ద్రోహం తలపెట్టావ్."

శ్రీ పోగుల కోటీశ్వరరావు.

ఇంతకు ఈ గొంతు ఎటునుంచి వినిపిస్తున్నది? నాకు సమీపంలో ఎవరూ మనుష్యులున్నట్టు తోచదు. రోడ్డు పక్క ఇండ్లలోనుంచేమో! నాకెందుకొచ్చిన గొడవ ఇది? ఏదైనా అఘాయిత్యం జరిగితే, విచారణ, సమన్లు, సాక్ష్యాలు, తప్పుడు సాక్ష్యాలు... నారదపర్వం. అంతకీ తెగదు. పెడగా వుండటమే మంచిది. కన్నబోయేంత కొంటె [illegible]? అనుకుంటూ ముందుకు చూచా... రోడ్డుమలుపులో ఒక పందుం జాలదూరంలో ఓ [illegible] ముద్దు బాబిరా [illegible] పోతోంది— 1950-వసంవత్సరం హడ్సన్‌కారు.

"అయ్యో! అయ్యో!"

ఎవరో స్త్రీ అపాయంలో వుండి సహాయంకోసం ఆరాటపడుతున్నట్టున్న దాస్వరం. సందేహం లేదు. ఆ కారులోనే జరుగుతూన్నది—ఒక డిటెక్టివ్ కథకుడికి వేరుగా అల్లుకోవాల్సిన పని లేకుండా కావలసిన రసవత్తరఘట్టం. ఇంక సైకిల్‌చక్రంతోపాటు నాబుర్రకూడా అంతులేకుండా తిరగటం ప్రారంభించింది. కర్తవ్యం ఏమిటి? తటస్థ విధానం అవలంభించితే! బాగానే వుంది. 'అహం' వరకు ఈసిద్ధాంతం చక్కగానే పనిచేస్తుంది ఆక్షేపణ లేకుండా. అయితే, 'ఇహం'లో, అందులోనూ నాసమక్షంలో జరుగుతూన్న ఈ అపచారాన్ని సహించి సర్దుకుపోవడమేనా?

"అయ్యో! రోడ్డుమీద ఒక్కరూ లేరే! విడిపించండి రక్షించే దిక్కు లేకుండా పోయిందే! ఓహ్!"

ఉపేక్షించి చూస్తూ కూచుంటే ప్రయోజనం లేదు. నాబుర్రలో తిరుగుతున్న నిర్ణయంలేని భావాలు ఒకరూపం పొందాలి. ఏదో నిర్ణయం లేకుండా ఎంతసేపు మగ్గాలో కండెలాగు, ఆలోచన తెగకుండా వుంటుంది? ఒక్క పరుగులో కారులో పడి మన ప్రతాపాన్ని బుజువుచేసుకోవాలి.

నామనస్సులోని ఆలోచనాశక్తి పక్కలోకి వచ్చి ఒక్కుమ్మడిగా రెండుగూడు నిమిషాలలో కారును కలుసుకునేట్లు చేసింది. అడ్డంగా సైకిలు పెట్టిస్తే వాడే కారును బ్రేక్ వేసుకుంటాడు. మనపని తేలికపడుతుందనుకున్నాను. కారులో ఏం జరుగుతోందో చూడకుండా రోడ్డుకు అడ్డంగా పెట్టాను.

అనుకున్నదంతా అరనిమిషం లోటులేకుండా జరిగింది. అయితే అనుకోనివి చాలా వెంటనే వొచ్చాయి. నేను అడ్డం రావటం, కారు తప్పుకోవాలని ప్రయత్నం జేయటం, రోడ్డు వదలి మార్జిన్‌లోకి రావటం, గత్యంతరం లేక ప్రక్క గోండికి తిప్పుకోబోయి ఎదుటి యింటి గోడకు మోటే ఇవ్వటం—వరుసగా మెరుపుల్లాగు సంభవించినయి.

తలుపు నెట్టుకుని కారులోంచి ఒక వ్యక్తి తలకాయ బయటపెడుతూనే నావంక చూచి నిప్పులు కక్కాడు. వాడే 'హంతకు' డని భావించాను. ఇంక సైకిల్‌మీద ముడి నిలువలేదు నాకు. పైగా నామీద దాష్టీకంగా అరవటం మొదలుపెట్టాడు: "బతకాలని లేదురా? చస్తావుట్రా! కారు మీదగా పోనిస్తే ఈపాటికి గానుగలో చెరకుముక్క అయ్యేవాడివి. సైకిలుతొక్కటం చాతగాక పోతే అవతల పారేసి నెత్తిమీద గుద్దేసుకు పోరాదూ!"

నాకు అరికాలిమంట నెత్తికెక్కింది. నన్ను చూడగానే గజగజా వొణికి గోచీ వూడిపోయి పారిపోవాల్సిన వెధవ నన్నే తూలనాడుతున్నాడుగా!

సైకిల్ అవతల పారేశాను. వాడు అరిచినందుకు గాదు. వాడిమీద యుద్ధానికి ప్రయత్నంలో ఇది మొదటి మెట్టు. చొక్కా కఫ్సులు విప్పి మోచేతివరకు మడిచాను, ఒక్కసారి కాలరు పట్టుకొని పిడికిలి బిగించి ఒకే ఒక గుద్దు ఇచ్చుకున్నాను వాడి మొహంమీద. ఈదెబ్బకు జోలూయీస్ కాదుగదా; వాడి అబ్బలాంటివాడు గూడా గిలగిలా కొట్టుకోవాల్సిందే! చచ్చాడను కునే క్రిందకు చూస్తే వాడు నేలమీద బోర్లపడి మూలుగుతున్నాడు. నాధీరత్వాన్ని అభినందించేవా ళ్ళెవరూ అక్కడ లేనందుకు నాకు చాలా చిన్నతనం వేసింది. కనీసం నేను రక్షించిన స్త్రీయైనా నాకు భట్రాజు పొగడ్తల నిస్తుందనే ఆశతో కొంతవరకు తృప్తిపడక పోలేదు.

వాడివల్ల ప్రమాదం లేదని నిశ్చయించుకున్నాను. దౌర్జన్యానికి గురిఅయిన వ్యక్తి కోసం వెతికాను. కారులో స్త్రీ కాదుగదా. ఒక్క పురుగుకూడా లేదు. ఏమిటిది? ఇంతలోనె మాయమైపోయిందా! అధమం నాకు కృతజ్ఞత తెలియజెయ్యకుండానే వెళ్లిపోతుందా! భయంతో పారిపోయి వుంటుంది. చుట్టుప్రక్కలకు మాపులు పంపాను. శూన్యంగా తిరిగివచ్చినయి. చిత్రంగా మాయమై పోయిందా స్త్రీ.

ఇంతవరకూ జరిగిన సంఘటనలోనే నామనస్సు నిండా మునిగిపోయింది. బయట ఏం జరుగుతోందో, ఏం వున్నదో, తెలుసుకునే పాటి మెలకువ లేకుండా పోయింది నా శరీరానికి. కళ్లుమాత్రం ఆకాంతకోసం విరామం లేకుండా పనిచేస్తున్నాయి. ఇలా అయిదునిమిషాలు గడచిం తర్వాత తిరిగి మామూలు ప్రపంచంలో పడ్డాను.

శీఘ్రం ఇంటికిపోవ పట్టడం మంచిది. పోలీసులు వచ్చి రచ్చ కెక్కించకముందే జాగ్రత పడదా మనుకున్నాను. సైకిలు చేతపుచ్చుకుని ఎక్కబోతూ మళ్లీ ఒక్కసారి కారువంక కన్ను పోనిచ్చాను. కారు నెత్తిమీద, పొడవుగా రెండు ఇనుపవూచలు దూరదూరంగా వుండి సన్నని తీగలతో కలుపబడి వున్నాయి. తేరిపార చూస్తుండగా కారులోంచి శబ్దం వినవచ్చింది:

"ఆలిండియా రేడియో-విజయవాడ. మీరు ఇంతవరకు "రహదారిహత్య" అనే డిటెక్టివ్ నాటిక విన్నారు. రచయిత 'అపరాధశ్రీ'. ఇందు పాల్గొన్నవారు: సుబ్బారావు, కమల, వెంకటరత్నం. తరువాత కార్యక్రమం, మానిలయవిద్వాంసుల వాద్యసంగీతం మరి కొద్దిక్షణాల్లో ప్రారంభ మౌతోంది."

(ఆంగ్లకథ ఆధారం)

ఇటియాల్ ఆదర్శమైనది

పూతి నాశిని
క్రిమి నిర్మూలిని
హాయి నిచ్చును
విషసంబంధం కాదు!



తయారించువారు:
ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్,
మల్లేశ్వరం, బెంగుళూరు.

ఏకైక ప్రతినిధులు: బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్,
పోస్టుబాక్సు నెం. 63, మదరాసు.

భారతకమ్యూనిస్టుపార్టీ ఉద్యమంలో నూతనఘట్టం

భారతదేశానికి రాజకీయ స్వాతంత్ర్య సిద్ధితో కమ్యూనిస్టుపార్టీ ఉద్యమంలో నూతనఘట్టం ప్రారంభమయిందని పార్టీ ద్వితీయసమావేశం (కలకత్తా) ప్రకటించింది. వాస్తవానికి చీనాలో కమ్యూనిస్టులకు సంపూర్ణవిజయప్రాప్తితో భారతదేశంలో కమ్యూనిస్టులఉద్యమానికి ఆసియాలోకెల్ల ప్రాధాన్యం వచ్చిందని చెప్పాలి. చీనాలోను తదితరదేశాలలోనూ విప్లవకారుల ఉద్యమాలవల్ల భారతకమ్యూనిస్టుపార్టీ పాఠం నేర్చుకోవలసిఉందని కొమఫారమ్‌పత్రిక జనవరి 27 వ తేదీ సంపాదకీయంలో వ్రాసింది. మలయా, ఇండోచీనా, బర్మా, సయాం, ఇండోనీషియా, భారతదేశాలలో (పాకిస్తాన్‌సహా) కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రధానకార్యక్రమం "సాయుధ సంఘర్షణే" ననికూడా ఆసంపాదకీయంలో వ్రాయబడిందిఇంతే కాదు. పైదేశాలలోని సాయుధసంఘర్షణతో భారతదేశంలోని పార్టీఉద్యమం సమీకరించబడాలనికూడా సూచించబడింది.

భారతకమ్యూనిస్టుపార్టీవారి మాసపత్రిక "కమ్యూనిస్టు" సంపాదకవర్గంపై వ్యాసంపైన వ్యాఖ్యానిస్తూ, తూర్పుఆసియాలోని కమ్యూనిస్టుపార్టీల ఉద్యమాలకంటె భారతకమ్యూనిస్టుపార్టీఉద్యమం వెనుకపడిందనీ, త్వరపడి మిగతదేశాలతో కలుసుకోవాలనీ వ్రాశారు.

అవగాహనచేసుకోడంలో రెండు పొరపాట్లు సంభవించాయట.

1. కార్మికోద్యమాల నణచడంలో దేశీయధనికవర్గం ప్రధానపాత్ర వహిస్తున్నదనీ, వీరికి బ్రిటిష్‌పెట్టుబడిదారివర్గం మద్దతు ఇస్తున్నదనీ ప్రచారం చెయ్యడం పొరపాటు. ప్రధానపాత్ర వహిస్తున్నది ఆంగ్లో-అమెరికన్ వర్గాలే ననీ, భారతప్రభుత్వము, జాతీయకాంగ్రెస్, దేశీయధనికవర్గాలవారు ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదుల ఆజ్ఞలను పాటించి వారికి ఆర్థికదాస్యం చేస్తున్నారనీ ప్రచారం చెయ్యాలి.

2. కార్మికులు కానివారందరూ, భూమికల రైతులుసహా కార్మికోద్యమానికి శత్రువులని భావించరాదు. రైతులు, గుమాస్తాలు, వగైరా పెటీ బూర్జువా వర్గాన్నికూడా (మధ్యతరగతికి చెందినవారిని) కార్మికోద్యమానికి మిత్రులుగా పరిగణించి, "ఆంగ్లో అమెరికన్‌వర్గంతో "పోరాటానికి" వారినికూడా పార్టీఉద్యమంలో చేర్చుకోవాలి. అయితే ఉద్యమాన్ని నడపవలసినవాళ్లు కమ్యూనిస్టులు, కార్మికసంస్థలే ననీ, నాయకత్వం వీరిచేతుల్లోనుంచి పోకుండా జాగ్రత్తపడ్డం అత్యంతప్రధాన మనీ హెచ్చరిక చెయ్యబడింది.

ఈసాయుధసంఘర్షణలో రైతులు, వ్యవసాయకూలీల [illegible] ప్రధానం. నాయకత్వంమాత్రం వారికి చిక్కకూడదు. చిక్కినట్లయితే అధికారవర్గంతో వారు రాజీచేసుకునే ప్రమాదం వుంటుంది. దేశంలో కార్మికులసంఖ్య అత్యల్పమేనయినప్పటికీ కర్షకవర్గాన్ని మద్దతుగా చేసుకున్నట్లయితే సాయుధపోరాటం జయిస్తుంది. (ప్రభుత్వం లెక్కల ప్రకారం 1947లో భారతదేశంలోను పాకిస్తాన్‌లోను మొత్తం కార్మికులసంఖ్య 35 లక్షలు, కర్షకుల సంఖ్య 1931 లోనే 3 కోట్ల 30 లక్షలుంది. 1947 కి ఇంకా పెరిగిపోయింది. అంటే చీనాలో చియాంగ్‌కైషేక్‌ప్రభుత్వం మాదిరిగా భారతప్రభుత్వంకూడా వాస్తవంగా ఆంగ్లో-అమెరికన్‌వర్గంమద్దతుపైనే నడుస్తోందనీ, వీరికి వాస్తవస్వాతంత్ర్యం లేదనీ నిరూపించి ప్రచారంచెయ్యడానికి కమ్యూనిస్టులు సంకల్పించారన్నమాట. అంతర్జాతీయవ్యవహారాలలోనూ ఐక్యరాజ్యసమితిలోను భారతప్రభుత్వం తటస్థవిధానాన్ని అనుసరించినప్పటికీ, దానిని భగ్నపరచడం భారతకమ్యూనిస్టుపార్టీ కర్తవ్యమౌతుంది. అది తటస్థవిధానం కాదనీ, భారతప్రభుత్వంకూడా ఇండోచీనాలోని బావోడాయ్ ప్రభుత్వం మాదిరిగాను, పూర్వపు చియాంగ్‌కైషేక్ చీనాప్రభుత్వం మాదిరిగానూ ఆంగ్లోఅమెరికన్‌వర్గచేతుల్లో కీలుబొమ్మ యనీ నిరూపించడం రష్యా మొదలైన కమ్యూనిస్టుప్రభుత్వాల కర్తవ్యమౌతుం దన్నమాట. భారతప్రభుత్వాన్ని ఏలాగైనా ఆంగ్లో-అమెరికన్ వర్గంలోకి తరిమివేసి, ఆపైన భారతదేశప్రజల్ని విప్లవానికి పురికొల్పడం కమ్యూనిస్టుల కార్యక్రమం. మొత్తానికి భారతప్రభుత్వాన్ని ఆ వర్గంలో చేర్చెయ్యడంవిషయంలో మాత్రం రష్యా అమెరికాలకు ఏకాభిప్రాయం ఉంది.

భారతకమ్యూనిస్టుపార్టీ సాధించలేకపోయినవి, సాధించవలసినవీ కమ్యూనిస్టుపత్రికాసంపాదకవర్గం వివరించింది.

1. భారతప్రభుత్వాన్నికూడా సామ్రాజ్యవాదుల్లో కలగలుచేసి భారతదేశంలోకూడా "యుద్ధోన్మాదుల నెదిరించి పోరాడ్డానికి" ఒక శాంతిఉద్యమాన్ని బయలుదేరదీసి, "జాతీయదాస్యవిముక్తిఉద్యమం" తో మేళవించాలి.

2. సోషలిస్టులు, కాంగ్రెస్‌పార్టీల ఆధ్వర్యంలో నడపబడుతున్న కార్మికసంస్థల్ని భగ్నంచేసి కమ్యూనిస్టుల కార్మికసంస్థల్ని బలపర్చాలి. కార్మికోద్యమాన్ని దేశమంతటా వ్యాపింపచేసి ఏకోన్ముఖం చెయ్యాలి.

3. భూమిలేని కర్షకులకు భూమి నిప్పించడానికి, వీలైతే ఆక్రమించుకోడానికీ రైతుల ఉద్యమాన్ని లేవదియ్యాలి. ఇప్పటికి తెలంగాణా, ఉత్తరప్రదేశ్, బీహార్ బెంగాల్ రాష్ట్రాలలో అక్కడక్కడబలపడుతున్న కర్షకోద్యమాన్ని దేశపరివ్యాప్తం చెయ్యాలి. సోషలిస్టులు కాంగ్రెస్‌వారిచేత స్థాపించబడిన కర్షకసంస్థల్ని భగ్నపరచాలి.

4. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించడానికి, రాజకీయోద్యమాలు లేవదీసి, కార్మికులు, కర్షకులు, మధ్యతరగతివర్గాలవారి మద్దతు (కార్మికుల నాయకత్వంకింద) సహకారం సాధించాలి.

ఈ అంశాల్ని పరిశీలించినట్లయితే ఈ క్రింది విషయాలు గ్రహించవచ్చును. కాంగ్రెస్ వారు సోషలిస్టులు నిర్వహిస్తున్న సంస్థల్లో చూడం చేరి వాటిని భగ్నంచేసి కమ్యూనిస్టులుగా ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌నీ, కిసాన్‌సభల్నీ బలపరచడానికి యత్నం జరుగుతుంది. పశ్చిమబెంగాల్లో ప్రారంభమైన తేభాగా ఉద్యమం, తెలంగాణాలో భూముల ఆక్రమణ, సంయుక్తరాష్ట్రాల్లో హరిజనుల మద్దతుతో విధ్వంసకచర్యలు మొదలైన ఈ ఉద్యమాల్ని దేశమంతటా వ్యాపింపచెయ్యడానికి కృషి జరుగుతుంది.

కార్మికోద్యమాన్ని బలపరచడానికి అన్యపక్షవర్గాల్లో రహస్యంగా చేరి వారిని భగ్నపరచడానికి యత్నం జరుగుతుంది.

ఇవన్నీ పెద్దగానో చప్పగానో ఇంతవరకు జరుగుతూనే ఉన్నాయి. ఇందులో కొత్తదేమీ లేదు. పైవాటినిబట్టి వీరి ఉద్యమం తీవ్రతరం కాగల దనిమాత్రం తెలుస్తుంది. ప్రజల స్వాతంత్ర్యోద్యమం తీవ్రతరం కావాలని కామిన్‌ఫారమ్ సూచించింది. "జాతీయ స్వాతంత్ర్యోద్యమాలు జయంపొందా లంటే, ఆంతరంగిక పరిస్థితులు అనుకూలించినప్పుడు ప్రజా స్వాతంత్ర్యసైన్యాలను నిర్మించాలి" అని ఆ పత్రిక వ్రాసింది. హత్యలు, దోపిడీలు, రైళ్లు పడగొట్టడం, గ్రామాలపై దాడులు మొదలైన చర్యలు స్వాతంత్ర్యసమరానికి అనవసర మనీ, ఇటువంటి చర్యలు పార్టీకి ఆత్మహత్యాసదృశమైన వనీ భారతకమ్యూనిస్టు పార్టీ పూర్వకార్యదర్శి పి. సి. జోషీ ఇదివరలో ఒక ప్రకటన చేశారు. దేశంలో పరిస్థితులు పరిపక్వం కాకపోయినా, లేక పార్టీకి బలం లోపించినా రాజకీయోద్యమం గాని సాయుధసంఘర్షణ గాని వీగిపోతాయని తెలిసి అన్నాడు. పరిస్థితులు పరిపక్వం కానప్పుడు ఉద్యమాలు ప్రారంభిస్తే పార్టీ చితికిపోతుంది. భారతదేశంలో జాతీయభావం బలవత్తరంగా ఉందనీ, కాంగ్రెసు జనసేవతాసాధనలో గాని కర్షకజనసేవతాసాధనలో గాని కమ్యూనిస్టుపార్టీ చేయవలసిన కృషి ఇంకా చాలా ఉందని జోషిగారి అభిప్రాయం. కాని దేశంలో ఆర్థికపరిస్థితి క్లిష్టంగా ఉన్న ప్రస్తుతసమయమే తరుణమనీ, జాతీయప్రభుత్వం ఆధ్వర్యం కింద ఆర్థికస్థితి బలపడకుండా జాగ్రత్తపడి విధ్వంసకచర్యలు కొనసాగించాలని రణదివే ప్రభృతుల అభిప్రాయం. జమీందారీవ్యవస్థలో కర్షకుల స్థితి హీనంగా ఉన్నప్పుడే రైతుల్ని వ్యవసాయకూలీల్ని సంఘటితపరిచి, కార్మికసంస్థల ఆధ్వర్యంకింద ఉద్యమం నడపాలనీ; కర్షకులు భూముల నాక్రమించుకునే ఉద్యమానికీ, ఉద్యమం ఆధారంగా ప్రజాస్వాతంత్ర్యసైన్యనిర్మా

(24-వ పేజీ చూడుడు)



పాకిస్తాన్‌నుంచి వస్తున్న భారతీయ ఖైదీలకు వాఘా సరిహద్దువద్ద స్త్రీలు స్వాగత మిచ్చారు.

అసలు కథ

శ్రీ పి. గణపతిశాస్త్రి

'ఇదంతా వొట్టి తుక్కు'

మావాడు గుసగుసలాడుతూ చాలా [illegible] కుగా ఉన్నాడు. తలకు తైలసంస్కారం లేదు. గడ్డం మాసింది. గుడ్డలు ఆలుగుడ్డలులా ఉన్నాయి. మంచి ఆవేశంతో హైడ్రోజను బాంబునుగురించి ఉపన్యసిస్తున్నాడు. నన్ను పుస్తకం చదువుకోనివ్వడం లేదు.

'ఒక్క హైడ్రోజన్ బాంబుతో ఇదంతా దుమ్ముదుమ్ము అయిపోతుంది.'

నేను చదివే చదివే పుస్తకం ఆపి, 'ఏమిటది?' అన్నాను.

'ఈప్రపంచమే'

'ఎంచేత?'

'ఇంకా ఎంచేతంటూ కూచుంటావేమిటి? ఒకప్రక్కనుంచి అప్పుడే హైడ్రోజను బాంబు తయారయిపోతూంటేను! ఇదంతా తుక్కుతుక్కయి తీరుతుంది. ఇక తప్పదు!'

ఈమాటలు చెప్పి మావాడు ఆవేశంతో వుడికిపోతూ సిగరెట్టంతా ఒక గుక్కతో పీల్చేస్తున్నాడు. మావాడి ధోరణి చూస్తే నాకు కొంచెం ఆశ్చర్యం వేసింది.

'అవునుటోయ్! [illegible] ప్రపంచంమీద హైడ్రోజనుబాంబు పడాలనీ, ఇదంతా దుమ్మయిపోవాలనీ కోరుకోవడం ఎందుకు?'

'మనం కోరుకునేదేమిటోయ్? ఒకపక్కనుంచి అంతా అయిపోతూంటేను? ఈవెధవప్రపంచం దుమ్మయిపోవాలి! అంతే'

నేను వీణ్ణి చిన్నప్పటినించీ బాగా ఎరుగుదును. అందు [illegible] ఇదివరకెప్పుడూ [illegible] ప్రవర్తనం [illegible] నిర్ఘాంతపోతున్నాను.

[illegible]

యాణ [illegible] [illegible] [illegible] [illegible] యాడు. ఒక నారం రోజుల క్రితమే పెళ్లిసంబంధం స్థిరపడింది కట్నం [illegible] ల [illegible] [illegible] పిల్ల [illegible] [illegible] గామూ అంతా ఉండి: పిల్ల [illegible]

పాసయిందనీ, కనుముక్కుతీరు ఉన్నదనీ తెలిసింది.

ఎందుచేతనో మావాడు లోలోపల కుమిలిపోతున్నాడు. దేనినిపడితే దాన్ని పట్టుకుని ఊరికే పగలగొట్టేస్తున్నాడు. వాడికి నుంచున్నపాటుగా ఈప్రపంచంఅంతా భస్మమయిపోవాలన్నంత కోపంగా ఉన్నది.

ఇలాంటి సమయంలో వీడి కింత శ్మశాన వైరాగ్యం ఎందుకు కలిగిందో నాకు బోధపడలేదు. కొంత కబుర్లలోనికి దించేసరికి శాంతించాడు. కొంతసేపటివరకు డొంకతిరుగుడుసమాధానాలు చెప్పినా చివరికి దారిలోకి వచ్చాడు.

'ఆఅమ్మాయి పేరు?'

'సరస్వతి'

'నీ కేమయినా ఉత్తరాలు రాసిందా?'

'కట్టలు!'

'ఎంతవరకూ చదివింది?'

'ఇంటరుదాకానే'

'కారణం?'

'వాళ్లవాళ్లు అంతగా డబ్బున్నవాళ్లు కారు.'

'మీరిద్దరూ కలిసే చదివాం?'

'అవును!'

'మరి, వాళ్లు వేరె పెళ్లిప్రయత్నాలేమైనా చేస్తున్నారా?'

'ఆఅమ్మాయి నాకి ఎవర్నీ పెళ్లాడనని భీష్మించుకుని కూర్చుంది.'

'వాళ్లవాళ్లకి మీసంబంధం ఇష్టమేనా?'

'[illegible]'

'[illegible] [illegible] తెలుసు [illegible] [illegible]?'

'కట్నంకుదరలేదు. [illegible] బ్లలాంఛనాలతో సహా [illegible] టపదహార్లకంటె ఎక్కువ ఇవ్వలేమన్నా[illegible]'

'[illegible] డబ్బులేని [illegible] [illegible]

ఇంటరుదాకా ఎట్లా చదివించారు?'

'పితృతండ్రికి ఆడపిల్లలకి బాగా చదువు చెప్పించాలని పట్టు. అందుచేత ఎల్లాగో కష్టపడి—'

'సరేగాని— నువ్వాపిల్లనే తప్ప పెళ్లాడనని గట్టిగా పట్టుపట్టలేకనోయూవా?'

'పట్టాను.'

'మరి'

'మానాన్నగారు ససేమిరా, వల్లగాదన్నారు'

'మరి ఈకొత్తసంబధానికి నువ్వు ఒప్పుకున్నావా?'

'ఒప్పుగోవడం ఏమిటి! ఏదో మొదలు వంచారు.'

నేను నాలుగైదునిమిషా లూరుకుని మళ్లీ మొదలుపెట్టాను.

'నే నొకమాట అడుగుతాను. ఉన్నది ఉన్నట్టు చెబుతావా?'

'దానికేం! అడుగు!'

'సరస్వతి నిన్నుతప్ప మరి ఎవ్వర్నీ పెళ్లాడ నని భీష్మించుకుకూచున్న దని చెప్పావు. నిజంగా నీకు ఆఅమ్మాయిమీద అంత ఆప్యాయత ఉందీ?'

'ఉంది'

'యితే ఈసంబంధం స్థిరపరుస్తూంటే ఎందు కూరుకున్నావు?'

ఏంచెయ్యను? మా అమ్మ కాళ్లావేళ్లా బతిమాలి రాగాలు మొదలుపెట్టింది'

'ఈసంగతి తెలిసినతరవాత సరస్వతి మాత్రం రాగాలు పెట్టలేదా?'

'అవును! బాధపడిందట! దానికి నేనేం చెయ్యను?'

'దీనినిబట్టి చూస్తే నీకు ఆఅమ్మాయిమీద అంతగా ప్రేమ లేదన్నమాట'

'ఇంక నువ్వు అల్లాగంటే నే నేం చెప్పను?'

నేను నాలుగైదు నిమిషా లూరుకుని మళ్లీ అడిగాను.

'నే నొకటి చెబుతాను చేస్తావా?'

'చెప్పు, చూదాము.'

'నువ్వు నిశ్చయించిన సంబంధం మానేసి సరస్వతిని పెళ్లిచేసుకో! సరస్వతితండ్రులకు కూడా [illegible] కాబట్టి, నీకు అంతగా ఇబ్బంది ఉండదు.'


'మానా [illegible] నాహం చూదా[illegible]'

'[illegible] చూసే దేం జేస్తానోయ్!'


'మానాన్నగారి తిక్క [illegible] తె[illegible]. ఆయన నన్నింక ఇంట్లో [illegible] పెట్ట[illegible]'

'పోనీ,—నువ్వు [illegible] [illegible] [illegible] [illegible] డో [illegible]


(33-వ పేజీ చూడుడు)




ఉల్లాసంగా వినోదశిబిరాల్లో యువకులు యీదటం నేర్చుకుంటారు



అమెరి
వే
సెల
వి
శిబి



వీట్లో విద్యార్థులు బేస్ బాల్ ఆడతారు.



స్వేచ్ఛాజీవి



శిబిరాలలో పిల్లలందరికీ తమ పనులన్నీ తామే నిర్వర్తించుకోవటం నేర్పుతారు—బాలురు తమ దుస్తులు తామే చలవచేసుకుంటారు.

★

ంకాలో
సవి
వల
లోద
ాలు

★



శిబిరాలకు బాలబాలికల ప్రయాణసన్నాహం.

మన భూమి సమస్య

శ్రీ వేలూరి సహజానందం

మన రాష్ట్రంలో 100 కి 80 మంది గ్రామాల్లో నివసిస్తున్నారు. ఈ 80 మందిలో ఏకొద్దిమందో తప్ప అత్యధిక సంఖ్యాకులు భూమిపై జీవికకు ఆధారపడుతున్నారు. ఇంతమందీ భూస్వాములు కారు. కాని ఇతరుల భూమిని కౌలుకు తీసుకొనిదున్నో, కమతాల్లో పాలేళ్ళుగా ఉంటూనో, వ్యవసాయకూలీలగా ఉంటూనో జీవిస్తున్నారు. వీరి జీవనసమస్యదృష్ట్యా భూవిధానంలో మార్పు రావటం అవసరం. తర్వాత దేశ ప్రజకు సరిపడ్డ ఆహారం ఉత్పత్తి కావట్లేదు. పరాయిదేశాల్లోంచి ధాన్యాల్ను దిగుమతి చేసుకుంటున్నాం. ఈదిగుమతుల నాపి, మనకు కావలసిన ఆహారాన్ని మనదేశంలోనే పండించుకోవాలి. ఇది అత్యవసరం, దీని దృష్ట్యానూ భూవిధానంలో మార్పురాక తప్పదు. మార్పు లెటువంటివి వచ్చినా, రెండు ముఖ్యవిషయాలు గుర్తుంచుకోవాలి. చేసే మార్పుల వలన పంటల ఉత్పత్తి ఇప్పటికంటె హెచ్చాలి. తర్వాత వ్యవసాయంలో పాల్గొనేవారి జీవనపరిస్థితులు ఇప్పటికంటె బాగుపడాలి. ఇప్పుడున్న అన్యాయం, అనర్థం పోవాలి.

ఈ భూమిసమస్యసందర్భంలో అనేక నినాదాలు వింటూ ఉంటాం. పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీవారు అధికారంలోకి రాకముందు 'భూమి దున్నేవాడిదే' అన్నారు. దున్నేవాడికి ప్రభుత్వానికిమధ్య వేరే భూమిదార్లు ఉండకూడదన్నారు. జమీందారీ విధానం పోవాలన్నారు. ఇప్పుడు జమీందారీవిధానాన్ని రద్దుచేస్తున్నారు. కాని కొత్తవిధానాన్ని ఏమీ నిర్వచించలేక పోతున్నారు. ఉన్న పద్ధతుల రద్దుచెయ్యటం సుళభమే. కానీ కొత్తపద్ధతులను నిర్మించటం నినాదాలతో సంభవించేది కాదు.

ఈ సమస్య సందర్భంలో ఒక ముఖ్య విషయాన్ని మరచిపోతూ ఉంటాం ఉన్న భూమి ఎంత? జనాభా ఎంత? ఈవిషయాన్ని లెక్కలోకి తీసుకుంటేగాని, ఎటువంటిమార్పులను తీసుకొరావచ్చునో తెలుసుకోటానికి వీలుపడదు.

1943-44 లో గ్రామజనాభాకు వ్యక్తికి సగటునం, 769 ఎకరం ఉన్నట్టు, డా. బి. వి. నారాయణస్వామి నాయుడు లెక్క. గ్రామాల్లో వ్యక్తికి సగటున 77 సెంట్లు వచ్చిందన్నమాట ఉన్నభూమి. అంటే మనిషికి ఎకరంకూడా లేదు.


మన రాష్ట్రంలో భూమి మొత్తం 7,99,33,806 ఎకరాలు. వీటిలో పంటకింద ఉన్న భూమి 3,10,35,475 ఎకరాలు. అంటే మొత్తంభూమిలో పంటలకింద ఉన్నభూమి 100 కి 39 ఎకరాలు.

రాష్ట్రపు మొత్తం జనాభాలో వ్యవసాయంమీద ఆధారపడివున్న ప్రజలు 100 కి 65 గురు. మొత్తం జనాభా $5\frac{1}{2}$ కోట్లలో వ్యవసాయపు ప్రజలు $3\frac{1}{2}$ కోట్లపైన. (డా. బి. నటరాజన్ లెక్కల ప్రకారం).

గ్రామజనాభా దృష్ట్యా వ్యక్తికి సగటున 77 సెంట్లు ఉన్నట్టు ఒక లెక్క. ఇలా కాకుండా సరిగ్గా వ్యవసాయం చేసే జనాభాబట్టే భూమినిస్తే, కుటుంబానికి సగటున 5ఎకరాలుకూడా రావు. (కుటుంబం అంటె 5 గురు)

రాష్ట్రపు మొత్తంభూమిని అంటే అడవులు, బంజరుభూములు వగైరా లెక్కలోకి తీసుకుంటే, ఈవ్యవసాయపు ప్రజలకు వ్యక్తికి సగటున $2\frac{1}{4}$ ఎకరాలకంటె ఎక్కువ రాదు. అంటే కుటుంబానికి 11 ఎకరాలు వస్తయ్. ఇది ఊరికే వ్యక్తికి సగటున భూమి ఎంత ఉందీ తెలుసుకోటానికి ఉపయోగపడే లెక్కమాత్రమే.

కాబట్టి ఉన్నభూమిని సమంగా పంచితే కుటుంబానికి 5 ఎకరాలుకూడా రాదు. సగటున కుటుంబానికి 25 ఎకరాలైనా ఉండాలంటే, ఇప్పుడున్నభూమి 13 లక్షల కుటుంబాలకు కూడా చాలదు. అంటే ఇప్పుడు వ్యవసాయం జీవికగా ఉంటున్న 72 లక్షల కుటుంబాల్లో, 59 లక్షల కుటుంబాలు ఉన్న భూవసతి పోయి ఇతరజీవనోపాయాలను చూసుకోవలసివస్తుంది.



ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం కార్యనిర్వాహకులు విశాఖపట్టణంలో కలిసినప్పుడు ... పత్రికావిలేకరులు ... ప్రక్కన ఉన్నారు.

ప్రభుత్వపు లెక్కలప్రకారం నాగలి కిందకు తీసుకోరాదగిన భూమి ఇంకా 2 కోట్ల ఎకరాలపైన ఉన్నట్టు తెలుస్తుంది. కుటుంబానికి 25 ఎకరాల చొప్పున, ఈ భూమి 8 లక్షల కుటుంబాలకు సరిపోతుంది. కాని ఈ భూమి కాగితపు లెక్కలప్రకారమే తప్ప, నిజంగా నాగలి కిందకు వచ్చే భూమి, చాలా తక్కువ అని ఒక అభిప్రాయం. ఈమధ్య రాష్ట్రప్రధాన మంత్రి 'కొత్తగా సాగుచేయదగిన భూమి చాలా తక్కువ' అన్నాడు. ఇలా కాగితపు లెక్కలబట్టే చూసినా, ఉన్నభూమి, సాగుచేయదగే భూమి అంతా మొత్తం కలిపి 21 లక్షల కుటుంబాలకు సరిపోతుంది. ప్రొఫెసర్. కె. టి. షాప్రకారం. ఈ బంజరు భూమిని సాగులోకి తేవటానికిఎకరానికి రు. 20 లు కావాలి. అంటే మొత్తం రు. 40 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టాలి, కొత్తభూమిని సాగులోకి తేవటానికి. ఈ ఆర్థికవిషయంతో ఇక్కడ ప్రసక్తిలేదు. అయినాసమస్యఎంత క్లిష్టమో ఇందువల్ల ఇంకెక్కువ స్పష్టం కాగలదు.

1948-49 లెక్కల ప్రకారం, రాష్ట్రంలో మొత్తం పంటలన్నిటి విలువ సుమారు రు. 520 కోట్లు. ఇప్పుడున్న వ్యవ[illegible] కుటుంబాల[illegible] అంటే 12 లక్షల [illegible] కుటుంబాలకు సగటు[illegible] 22[illegible] వస్తుంది. [illegible] సగటున [illegible] 141 [illegible] వస్తుంది. కుటుంబానికి 25 ఎకరాలు చొప్పున 13 లక్షల కుటుంబాలకు, కుటుంబానికి సగటున రు. 4000 లు రాగలవు. డా. బి. వి. నారాయణస్వామినాయుడు లెక్క ప్రకారం, 25 ఎకరాలు, ఇంకెక్కువ ఉన్నవానికి సంవత్సరానికి (1945) మొత్తం ఖర్చు కుటుంబానికి రు. 2918 లు. నికరాదాయం సుమారు 1000 లుగా కనబడుతోంది.

'దున్నేవానికే భూమి' అనే సిద్ధాంతంబట్టి కూడా చూద్దాం. డా. బి. వి. నారాయణస్వామినాయుడు అంచనా ప్రకారం భూమి ఎవరిస్వాధీనంలో ఉన్నా, దానిని దున్నుతున్నవారు సుమారు 2,06,42,600 మంది. ఇప్పుడు ఉన్నభూమిని వీరికి సగటున లెక్కచూస్తే వ్యక్తికి సగటున $1\frac{1}{2}$ ఎకరాలు వస్తాయి. అంటే కుటుంబానికి $7\frac{1}{2}$ ఎకరాలు ఉంటాయి. కుటుంబానికి 25 ఎకరాల లెక్కచొప్పున ఉన్నభూమి 13 లక్షల కుటుంబాలకే, సరిపోతుంది. ఈ దున్నేకుటుంబాల్లో అంటే 41లక్షల్లో 28 లక్షల కుటుంబాలు ఇతర జీవనోపాయాలను చూసుకోవాలి. పంటల విలువ దృష్ట్యా ఈ 41 లక్షల కుటుంబాలకు సగటున కుటుంబానికి రు. 1268 లు వస్తాయి భూమి వారికే అనుకుంటే.

కాబట్టి దున్నేవాడిదే భూమి అన్నా, ఇప్పుడున్న భూమికుటుంబానికి 25 ఎకరాలు చొప్పున, ఉన్న 41 లక్షల కుటుంబాల్లో 1/3 వంతు కుటుంబాలకే సరిపోతుంది.

ఇప్పుడు పంటకింద ఉన్న భూమి 3 కోట్ల ఎకరాలు, సాగుకిందకు కొత్తగా తీసుకోరాదగిన భూమి (కాగితపు లెక్కల్లో) 2 కోట్ల ఎకరాలు మొత్తం 5 కోట్ల ఎకరాలు లెక్కలోకి తీసుకున్నా, కుటుంబానికి 25 ఎకరాలు చొప్పున. మొత్తం 5 కోట్ల ఎకరా[illegible] సుమారు 21 లక్షల కుటుంబాలకు సరి[illegible] [illegible] భూమి అన్నా, [illegible]టి ఈ 41 లక్షల కుటుంబాల్లో సగం వంతుకే భూమి [illegible] పోతుం.

కాబట్టి మనవిధానాలు, సిద్ధాంతాలు, కార్యక్రమాలు పైచెప్పిన యథార్థపరిస్థితుల మీద ఆధారపడి ఉండాలి. ఏవిధమైన మార్పు తెచ్చినా, వ్యవసాయం మీద ఆధారపడివున్న జనాభా సంఖ్య తగ్గి, నిరుద్యోగులసంఖ్య వృద్ధికాక తప్పదు. ఈ నిరుద్యోగులకు వేరే ఉపజీవనవసతులను ఏర్పరచనిదే మార్పులు తీసుకోరావటం కష్టం. ఇందుకు ఖాదీ, 'ఇరిగేషన్' స్కీములు, రోడ్ల నిర్మాణం, బంజరుభూములసాగు, పల్లె పరిశ్రమలు ఈవిధానాలకు పూనుకోవాలి.

విప్లవంద్వారా, శాసనాలద్వారా భూవిధానంలో మార్పు తేవాలనుకొనేవారు భూమి, జనాభాసమస్యను, కాబోయే నిరుద్యోగుల జీవనసమస్యను గుర్తించి, ఉన్న యథార్థపరిస్థితులకు అనుగుణమైన మార్పులను చేయాలి. ఒక కులం చేతుల్లోంచి గాని, లేదా ఒకవర్గం చేతుల్లోంచిగాని పొలం మారినంతమాత్రాన ఉపయోగం లేదు. ఆమార్పువల ఉత్పత్తి ఎక్కువవాలి. ఆదున్నే రైతుజీవనానికి తగిన ఆదాయం లభించేట్టుగా ఉండాలి. ఈ మార్పులు సక్రమంగా సిద్ధించాలంటే, ఉద్రేకాలతో ప్రజలని రెచ్చగొట్టి లాభంలేదు కమ్యూనిస్టులు లాగా ఆశలతో పొద్దుపుచ్చి లాభం లేదు కాంగ్రెసువారిలాగా.

వాస్తవ విషయాలను శాస్త్రీయంగా చర్చించి, ప్రజలమధ్య సక్రమమైన ప్రబోధమూ, ప్రచారమూ చెయ్యటం కర్తవ్యం. యథార్థపరిస్థితుల సాధారం చేసుకుంటేనే, ఆం[illegible], [illegible]కాలు, [illegible]ద్యమాలు, [illegible] [illegible]

మన రాష్ట్రంలో

మొత్తంభూమి		7, 99, 33, 806 ఎ.
పంటకింద ఉన్నభూమి		3, 10, 35, 475 ఎ.
సాగుకిందకు తేదగిన భూమి	}	2, 13, 47 62 ఎ.
మొత్తం జనాభా		5 1/2 కోట్లు.
వ్యవసాయ పుప్రజలు		3, 61, 42, 332.
(48-49 లో) మొత్తం పంటల విలువ	}	రు. 520 కోట్లు.
స్వయంగా దున్నేవారు		2. 06. 42,600



భారత కమ్యూనిస్టుపార్టీ

(18-వ పేజీ తరువాయి)

కానికీ, ఇదే తరుణమని వీరి అభిప్రాయమై ఉండవచ్చును.

• హత్యలు, దోపిళ్లు విధ్వంసకాండలో ఒక విషయమై జాగ్రత్త వహించాలని లెనిన్ హెచ్చరించాడు. ఈ ఉద్యమం మధ్యతరగతికి చెందిన వీరుల సాహసప్రదర్శనంకింద మారకూడదు. కమ్యూనిస్టులు తలపెట్టే ఏ ఉద్యమంలో కాని రెండు ముఖ్యమైన షరతులున్నాయి. 1. కార్మికోద్యమకారుల నాయకత్వం. 2. ప్రజల మద్దతు.

ప్రజల తోడ్పాటులేని ఏ ఉద్యమం కాని విధ్వంసకచర్యలు కూడా కమ్యూనిస్టులక్ష్య సాధనకు ఉపకరించవు. అంతే కాదు. వ్యతిరేకిస్తుంది కూడా. చీనాలో కమ్యూనిస్టుల విజయానికి ముఖ్యహేతువు ఈ రెండు షరతులే నని ఆసియా ఆస్ట్రేలేషియా కార్మికసంఘసమితిసమావేశంలో (పెకింగ్) చీనాకమ్యూనిస్టునాయకుడు లియూషావ్ చి అన్నాడు.

తెలంగాణా ఉద్యమంలోనూ సర్కార్లలో కమ్యూనిస్టు దాడుల్లోనూకూడా ఈరెండు షరతులూ పరిపూర్తి కాలేదు. అయితే కమ్యూనిస్టులు ఈ రెండుఅంశాల్ని సాధించడానికి యత్నిస్తూనే ఉన్నారు. హరిజనులు, కర్షకుల ఆర్థికదుస్థితిని కాంగ్రెస్‌వారు నివారించనంతవరకూ కమ్యూనిస్టుల సాయుధపోరాటం క్రమక్రమంగా బలపడుతూనే ఉంటుందని తెలంగాణా సర్కార్ల ఉద్యమం ఋజువుచేస్తోంది.

భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ ఉద్యమస్థితిని చర్చిస్తూ మాస్కో "ప్రాబ్లెమ్స్ ఆఫ్ ఎకనమిక్స్" పత్రికల్లో బాబుషేవిచ్ కొన్ని సూచనలు చేశాడు. భారతప్రజాస్వాతంత్ర్యోద్యమం జయించాలంటే కర్షకజనంలో మార్క్సిస్టు లెనినిస్టు తత్వప్రభావం, పార్టీ ఉద్యమం బలపడితీరాలని, ఈ నాడు భారతకమ్యూనిస్టుల ప్రథమకర్తవ్యం ఇదే నని అతడు వ్రాశాడు. కార్మికనాయకుల ఆధ్వర్యంలో కర్షకులతో బలీయమైన సాయుధసైన్యాన్ని నిర్మించడానికి ఇప్పుడు అవకాశం ఉందన్నాడు. దీన్నిబట్టి మాస్కోలోని కమ్యూనిస్టు అధిష్ఠానవర్గం రణదివేప్రభృతుల అభిప్రాయాన్ని బలపరుస్తున్నారని బోధపడుతోంది.

మలయా, ఇండోచీనాలలో ఉద్యమం అడుగుజాడల్లోనే భారతదేశంలో కమ్యూనిస్టుల ఉద్యమంకూడా నడవాలని కామిన్ఫారమ్‌పత్రిక ఆదేశ మిచ్చింది. ఆదేశాలలో మిగతదేశాలతోపాటు ఆర్థికస్థితి నానాటికి హీనమౌతున్నది. నానాటికీ ఆసియావాసులపట్ల పాశ్చాత్యుల అనుమానం, నిరాదరణ పెరుగుతున్నాయి. తమ ప్రాబల్యాన్ని కాపాడుకోడానికి పాశ్చాత్యులు తమ సైనికబలాల్ని ప్రయోగిస్తున్నారు. ఆదేశాలలో జాతీయవాదులుకూడా సామ్రాజ్యప్రభుత్వాలనెదిరించి పోరాడుతున్నారు. ఇండోచీనాలో హోచిమిన్ ప్రభుత్వం ఆధ్వర్యంకింద ఫ్రెంచిసైన్యాలనెదిరించిపోరాడుతున్న గోరిల్లాలలో నూరింట 20 వంతులే కమ్యూనిస్టులనీ, మిగతా 80 మందీ జాతీయవాదులనీ పాశ్చాత్యులే చెప్తున్నారు.

కాని భారతదేశంలో పరిస్థితులు వేరు. జాతీయకాంగ్రెస్ ప్రతిపట్టణంలోనూ ప్రతిగ్రామంలో వేళ్లు లోతుగా పాతుకున్నది. జాతీయభావం ప్రజల్లో బలీయంగా ఉంది. కాంగ్రెస్ప్రభుత్వ మెన్ని తప్పిదాలొనర్చినా నెహ్రూ, పటేల్, రాజేంద్రప్రసాద్ ప్రభృతుల పేరు చెప్తే భారతదేశంలోనే కాక ఆసియా, ఆఫ్రికాలలో కూడా ప్రజల కొక అంధవ్యామోహం ఏర్పడిపోయింది. కాంగ్రెస్‌పట్ల ప్రజల విశ్వాసం ఇంకా క్షీణించిపోలేదు. ఛోటానాయకులు రాష్ట్రప్రభుత్వనాయకులే కాంగ్రెస్ కాదనీ కాంగ్రెస్ దురదృష్టంవల్ల ఇటువంటివారు సంప్రాప్తమైనారనీ ప్రజలు భావిస్తున్నారు. అందువల్ల గాంధేయతత్వాన్ని అభ్యుదయనిరోధకతత్వమనీ, నెహ్రూపటేల్ ప్రభృతుల్ని ఆంగ్లో-అమెరికన్‌వర్గానికి దాసులనీ ప్రచారం చేసినట్లయితే కమ్యూనిస్టుఉద్యమానికే ముప్పు రాగల ప్రమాదం ఉంది. కాని ఈ ముప్పుని లక్ష్యపెట్టకుండా జాతీయప్రభుత్వాలకు, జాతీయనాయకులకు విరుద్ధంగా ప్రచారం చెయ్యాలని కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించుకుంది. మలయా ఇండోచీనాలలో జాతీయోద్యమాన్నే కమ్యూనిస్టు ఉద్యమంగా మార్చగలిగారు, కాని భారతదేశంలో కమ్యూనిస్టులు 1942 ఉద్యమాన్ని ఎదిరించి బ్రిటిష్‌పాలకులతో సమ్మక్కైనందుకు ఫలితంగా స్వాతంత్ర్యోద్యమనాయకత్వం కాంగ్రెస్ పాల బడింది. సోషలిస్టుపార్టీకి అప్పుడు అపూర్వమైన అవకాశం లభించినప్పటికీ పార్టీనాయకత్వమే బలహీనంగా ఉన్నందువల్ల వారి కాతరుణం లభించలేదు.

కాంగ్రెస్ప్రభుత్వాల బలాన్ని భగ్నం చెయ్యడానికి కమ్యూనిస్టులు విధ్వంసకచర్యలకు దిగినట్లయితే ప్రజల అండ పోతుందని జోషివర్గంవారు, ప్రభుత్వాన్నెదిరించి వాయుధసమచి సాయుధసమరం జరపడానికి ప్రజలు అనుకూలవాతావరణంలో ఉన్నారని రణదివేవర్గంవారు అంటున్నారు. రణదివేవర్గంఆధ్వర్యంకింద విధ్వంసకచర్యలు ప్రారంభమై సంవత్సరం కావచ్చింది.

భారతకమ్యూనిస్టుపార్టీ ఉద్యమం భవిష్యత్తు వారి ప్రచారబలంపైన ఆధారపడి ఉండదు. ఇప్పటికే పార్టీఉద్యమం ఇంత వరకూ వచ్చిందంటే కాంగ్రెస్ప్రభుత్వాల తప్పిదాలే ప్రధానహేతువులు. కాబట్టి కమ్యూనిస్టుల సాయుధసంఘర్షణ భవిష్యత్తు కూడా కాంగ్రెస్ప్రభుత్వాల దక్షతను బట్టే నిర్ణయ మౌతుంది.

గర్భ నిరోధిని

శరీరారోగ్యమునకు భంగంలేకుండ కొంత కాలమువరకు గర్భం రాకుండ ఆపుటకు ఔషధం రు. 10 లు. చాలాకాలంవరకు రాకుండ చేయుటకు రు 25 లు. వి. పి. చార్జీ రు 1-0-0

డాక్టర్ రత్నం సన్సు,

మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాద్, దక్కన్

తెలుగు మెఱుగులు

గ్రంథకర్త : వేటూరి ప్రభాకరశాస్త్రి,

తెలుగుదనము, తెలుగు సంప్రదాయాలు తెలుగుభాష అవతరించిన విధము. తెలుగు తేటదనము, తెలుగుకవితాపారమ్యము శాస్త్రి గారి పాతిక ముప్పయి సంవత్సరాల సాహిత్య కృషి ఇందులో మూర్తీభవించి యున్నది. వెల రు. 2/- తపాలాఖర్చులు 0-7-0.

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల.



మానవసేవే మాధవసేవ

మూలం: టాల్‌స్టాయ్   అనువాదం: శ్రీ వేమూరు సాంబయ్య

రష్యాలోని ఒక చిన్నగ్రామంలో ఎఫీమ్-ఎలీషా-అనే యిద్దరు స్నేహితులున్నారు. వాళ్లిద్దరూ ఒకసారి "జెరూసలెం" తీర్థయాత్ర చేద్దామనుకున్నారు. ఎలీషా అడిగినప్పుడల్లా, ఎఫీమ్ యింటిపనులున్నాయని ప్రయాణాన్ని వాయిదా వేశేవాడు.

చిట్టచివరికొకసారి ఎలీషా పట్టుబట్టి బ్రతిమాలిన మీదట ఎఫీమ్ 'సరే'నని బయలుదేరాడు.

ఇద్దరూ బయలుదేరి పోతున్నారు. మండు వేసంగి. ఎండలు మండుతున్నయ్. మార్గమధ్యంలో ఎలీషాకు దాహమయింది. ఎఫీమ్‌ను తాను తిరిగి వచ్చేదాక ఒకచెట్టుక్రింద కూచోమని చెప్పి తానుప్రక్కనున్న పల్లెలోకి మంచినీళ్ళకు వెళ్ళాడు.

ఆ పల్లెలో పంటలు పండక కరువు వ్యాపించింది. పల్లెజనమంతా కూటికి లేక మలమలమాడి చస్తున్నారు. ఎలీషా ఒకయింటికి పోయి మంచినీళ్లడిగాడు. ఇంట్లో ఒక్కరూ పలకలేదు. లోనికి పోయేసరికి కదిలే శక్తిలేక వెన్నంటిన డొక్కలతో, పీక్కుపోయిన ముఖాలతో, వంటినిండా గుడ్డకూడ లేకుండా, నేలమీద పడి మూలుగుతున్నారు—నలుగురు. మాట్లాడటానికి ఒక్కళ్ళకూ గొంతులో శక్తి లేదు.

వాళ్ల దీనావస్థ చూసేసరికి కన్నీళ్లు కార్చినై ఎలీషాకు! వెంటనే తాను దారిలో తినటానికని తెచ్చుకున్న రొట్టెలను చిన్నిముక్కలు చేసి, ఒక్కొక్కళ్లకు తినిపించి, ప్రక్కనే వున్న బావిలోని నీళ్లు తెచ్చి అందరికీ త్రాగించాడు.



సాయంకాలమయ్యేసరికి వాళ్లప్రాణాలు కుదుటబడ్డయ్. తమ దుస్థితిని గూర్చి దీనంగా చెప్పుకున్నారు. కరువుతో కడుపులుమాడి గడ్డికూడా తిన్నారు పశువుల్లాగా! చివరకు అదికూడా కరువయింది. ప్రాణాలుపోయే దుస్థితిలో దయామయుడు ఎలీషా వచ్చి రక్షించాడు.

పాపం వాళ్ల పొలమంతా షావుకారికి తాకట్టులోవుంది. డబ్బుముందు చెల్లిస్తేనేకాని పొలంలోకి అడుగు పెట్టనీనంటున్నాడు.

ఎలీషాకు వాళ్లను అటువంటి దుర్భరావస్థలో విడిచి వెళ్లటానికి మనసొప్ప లేదు. అక్కడే నాల్గు రోజు లుండి—షావుకారుకి బాకీ చెల్లించి పొలం విడిపించాడు. వ్యవసాయంచేసు కోవటానికి ఒక గుఱ్ఱాన్ని, ఒక బండినీ, పాలకోసం ఒక ఆవునీ, ప్రస్తుతం రొట్టెకోసమని ఒక పిండిబస్తాను, ఇంకా ఇంట్లోకి అవసరమైన వంటపాత్రలనూ కొని యిచ్చి, తీర్థయాత్ర చేయటానికి కావలసినంత పైకము లేకపోవటంచేత, తీర్థయాత్రకు స్వస్తి చెప్పి, అక్కడనుండే యింటిదారి పట్టాడు. దారి పొడుగునా తాను తీర్థయాత్ర చేయలేనందుకు భగవంతుణ్ణి తన్ను రక్షించమని వేడుకుంటూ యిల్లుచేరాడు.

ఇక ఎఫీమ్ మిత్రుని రాకకోసం నిరీక్షించి, నిరీక్షించి నిరాశతో అతడు తనకు తెలియకుండా మరో దారిని వెళ్ళాడనే ఉద్దేశ్యంతో తానూ బయలుదేరి జెరూసలేం చేరుకున్నాడు. కాని అతనికి ఎక్కడా ఎలీషా కన్పించలేదు.


తనొక్కడే పుణ్యక్షేత్రాలన్నీ దర్శించి, దేవుళ్లందరిదగ్గరా దీపారాధన చేసి భక్తితో మొక్కాడు. పుణ్యతీర్థాలలో మునిగాడు. కాని క్రీస్తుదేవుని పవిత్రసమాధిదగ్గరకు పోలేకపోయాడు ఆ మహాజనంలో. అతడు జనసమూహంలో నిలబడి చూస్తుంటే — సమాధిసమీపంలో కోటిదీపాల కనకకాంతిలో, భక్తితో నిలబడివున్న ఎలీషా కనిపించాడు. జనం పోయినాక అతన్ని కలుసుకుందా మనుకునేవాడు. కాని అతడు అతనికి ఒక్కసారికూడా కనపడే వాడు కాదు. 'పవిత్రసమాధిని' చేరటానికి ఎఫీమ్‌కు 3 రోజులు ప్రయత్నించాడు. కాని సాధ్యం కాలేదు. ఎలీషా మాత్రం అతనికి రోజూ సమాధిసమీపంలోనే సాక్షాత్కరించేవాడు.

చివరకు ఎఫీమ్‌దగ్గర ఇంటిఖర్చులకు సరిపోను డబ్బుమాత్రమే మిగిలింది. గత్యంతరం లేక, నిరాశతోనే యింటికి బయలుదేరాడు.

దారిలో ఎలీషా మంచినీళ్ళకై వెళ్లిన యింటికే వెళ్లి, ఎలీషాసంగతి అడిగాడు. వారు ఎఫీమ్‌ను ప్రేమ గౌరవాలతో ఆదరించి, ఎలీషా తమకు చేసిన సేవనుగూర్చి, అతని దాతృత్వాన్నిగూర్చి వేనోళ్ళ పొగిడారు. అతడు మాపాలిటి దేవుడై వచ్చాడని చెప్పారు.

మరునాడు ఎఫీమ్ అక్కడనుండి బయలుదేరి యింటికి వచ్చేసరికి ఎలీషా మామూలుగా నవ్వుతూ తేనెపట్టులను పెంచుతున్నాడు. జెరూసలెంలో పవిత్రసమాధిసమీపంలో ఎలా వున్నాడో, అచ్చంగా అదేవిధంగా నిలబడి ఉన్నాడు యిప్పుడుకూడా! మిత్రుణ్ణిచూచిఎలీషా ప్రేమతో కౌగలించుకుని తాను జెరూసలెం రాలేకపోయానని - అక్కడివిశేషాలేమిటనీ ప్రశ్నించాడు.

ఎఫీమ్ ఆశ్చర్యానికి మేర లేదు. ఎలీషా జెరూసలెం రాకపోతే తాను దేవాలయంలో కనుగొన్న మూర్తి ఎవరు? తప్పకుండా అతడు ఎలీషాయే. అతడు కరువుతో కాలిపోయే అభాగ్యులను ఆదరించినందుకే భగవంతుడు మెచ్చుకున్నాడు. అతడే నిజమైన భగవద్భక్తుడు! భగవంతుని నివాసం, పుణ్యక్షేత్రాలలోనూ, సుందరఉన్నతదేవాలయాలలోనూ, కాదు. మనచుట్టూ నిత్యమూ దారిద్ర్యంతో కూటికి కుమిలిపోయే దుఃఖదీనప్రజాహృదయాలలోనే! వారిసేవే నిజమైన భగవత్సేవ!



ఐక్య రాజ్యసమితి అధ్యక్షుడు, ఫిలిప్పీన్సు విదేశాంగమంత్రి కార్లోస్ రోములో ఇండోనేషియా రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్ణోను సందర్శించినప్పటి చిత్రం.

యథార్థనీతి ఏది?

శ్రీ బి. ఎల్. దేశపాండే


అనగా అనగా ఒకవూళ్లో ఓ రాజు వుండేవాడు. ఆ రాజు చనిపోయేటప్పుడు కుమారుణ్ని పిలిచి "నాయనా! నీవు ఎప్పుడైనా గతి చెడిపోయినట్లయితే బంధువుల యింటికి వెళ్ళబోకు. స్నేహితుని యింటికి వెళ్ళదలుచుకుంటే వెళ్ళు" అని చెప్పి చనిపోయాడు రాజు.

రాజు చనిపోయినతరువాత రాజ్యాన్ని సక్రమంగా పాలించుచు రాజనీతి నియమములను జాగ్రత్తగా కాపాడుకుంటూ, తండ్రి అడుగుజాడలను అతిక్రమించకుండా జీవితాన్ని సుఖంగా గడుపుకుంటూ వున్నాడు రాజకుమారుడు.

రాజకుమారుడు చిన్నవాడైనప్పటికీ ఎంతో బాగా పాలిస్తున్నాడనే అభిమానముచేత ఊళ్ళో జనమంతా ఎంతో పొగుడుకునేవారు. తండ్రికంటే చాలా తెలివైనవాడని, చురుకైనవాడని కూడా అందరూ అనుకునేవారు. రాజ్యాభిషేకమైనతరువాతనే వివాహము చేసుకున్నాడు రాజకుమారుడు.

రాజకుమారుని వివాహానికి అనేకమంది రాజులు, ప్రజలు వచ్చి వివాహాన్ని జయప్రదముగా గావించి చక్కని మర్యాదలతో వెళ్ళినారు.

కొంతకాలము గడిచాక రాజకుమారునికి తండ్రిచెప్పినమాటలలో చనిపోయేటప్పుడు చెప్పిన మాట జ్ఞప్తికి వచ్చి దానిలోని యథార్థమేమిటో పరీక్షించాలని అనుకు



కాశ్మీర్ యుద్ధంలో శత్రువులకు చిక్కి, ఇటీవల ఒడంబడిక ద్వారా ఇండియాకు తిరిగివచ్చిన భారత సైనికులకు అధికారులు స్వాగత మిస్తున్న దృశ్యము.

న్నాడు రాజకుమారుడు. మంచి రోజును చూచి భార్యను తన పుట్టింటికి పంపి తరువాత మాసము రోజులు గడచాక తన ముఖ్య మంత్రిని పిలచి రాజ్యాన్ని అప్ప గించి నేను తిరిగివచ్చేంతవరకు జాగ్రత్తగా పాలిస్తూ వుండవలసిం దని చెప్పాడు రాజకుమారుడు.

రాజకుమారునిపైన గల భక్తి విశ్వాసాలతో ప్రధానమంత్రి అట్లాగే పాలిస్తానని ఒప్పుకున్నాడు. మంత్రి తనయిష్టానుసారంగా చేయుటకు ఒప్పుకున్నందుకు సంతోషించి, రాజ్యాన్ని విడచి వెళ్ళుచూ, భార్యకు తన రాజరిక అస్వాగత పోయిందని, రాజ్యం విడచి పరదేశం వెళ్ళిపోతున్నా నని ఒక ఉత్తరం వ్రాసి బయలుదేరాడు పరదేశానికి.

పోగాపోగా ఒక గ్రామంలోకి వెళ్ళి ఒకచోట బస చేసి ఆగ్రామాన్ని బాగా పరిశీలిస్తూవుం డగా చిన్ననాటిమిత్రుడు కనుపిం చాడు రాజకుమారునికి.

ఆమిత్రుడు రాజకుమారుని చూడగానే ఆశ్చర్యంగా చూస్తూ గౌరవంగా "ఏమండీ! ఈ విధముగా ఒంటరిగా బయలుదేరారు." అని అడిగాడు, దానిమీాదట తన రాజ్యం పోయిందని, తనకు తన రాజ్యంలో వుండటానికి మనస్కరించక ఈ విధముగా పరదేశంలో కాలం గడుపుచున్నా నసీ చెప్పాడు రాజకుమారుడు.

"అయ్యో పాపం! అలాగా, అయితే మా యింటికి రండి, మా యింట్లోనే వుండిపోండి" అని గట్టిగా బలవంతంచేసి రాజ కుమారుని తన యింటికి తీసుకొని వెళ్ళాడు ఆ స్నేహితుడు. ఎన్ని రోజులు వున్నప్పటికి రాజగౌరవం గానే ఆస్నేహితుడు చూస్తూ వుండటమువలన రాజకుమారుడు 'మళ్ళీ వస్తాలే' అని మెల్లగా స్నేహి తుని యిల్లు విడచి బయలుదేరాడు.

ఆవిధముగా కొన్నిరోజులు తిరిగి చివరకు తన భార్యయింటికి వెళ్ళాడు. అక్కడ అత్తగారు, మామగారు, భార్యా యీ రాజ కుమారుని చూడగానే మొఖం చిట్లించుకున్నారు. కాని అల్లుడనే భావముతో సామాన్యకుటుంబీకునికి యిచ్చే గౌరవముమాత్రము యిచ్చి ఆహ్వానించారు.

నాలుగురోజులు గడిచాక "ఎంత కాలము మేము పోషించగలము మీాయిద్దర్ని, ఏదోఒక ఉద్యోగం చూసుకోరాదూ" అని అత్తగారు యీసడించి మాట్లాడింది. ఆమాటకు వెనుకతాళం వేస్తూ మామగారు కూడా అట్లాగే యీసడించి మాట్లాడాడు. వాళ్లు ఎన్ని అన్నా మారుమాట్లాడక అట్లాగే వాళ్ల యింట్లో మరో రెండురోజులు వుండేసరికి యింట్లో నుంచి వెళ్లగొట్టాలనే ఆలోచనతో అత్తామామగార్లు వుండటము గ్రహించి, "నేను తిరిగివచ్చి భార్యను తీసుకుపోతానండి" అని చెప్పి మెల్లగా అక్కడనుండి బయలుదేరి తిరిగి రాజ్యానికి వచ్చి, రాజ్యం స్వాధీనంచేసుకొని యథా ప్రకారముగా రాజ్యం చేస్తూ, తనకు, పరదేశంలో గౌరవించి వుండ టానికి వసతియిచ్చిన స్నేహితుని పిలిపించి, తన మామ, అత్త, భార్యను పిలిపించి, ఓపెద్దసభను చేసి అందులో రాజకుమారుడు లేచి మాట్లాడుతూ, తాను యింతకాలం నుండి రాజ్యంలో లేకుండా పర రాజ్యం ఎందుకు వెళ్లినదీ చెప్పుతూ తన తండ్రిగారు చనిపోయేటప్పుడు చెప్పినమాటను పరీక్షచేసి అందు లోని యథార్థాన్ని గ్రహించటము కోసరం వెళ్ళాను అని చెప్పి, తన తండ్రి చెప్పినమాటలు(1)చెడిపోయి బంధువుల యిండ్లకు వెళ్లవద్దని, (2)అంతగా వెళ్ళదల్చుకుంటే స్నేహితుల దగ్గరకు వెళ్ళమని చెప్పిన మాటల సారాంశాను సారంగా పరీక్షార్థం రాజ్యంపోయిం దనే నెపంతో వెళ్లి పరీక్షగావించి, తన తండ్రి చెప్పినమాట యథార్థ మని గ్రహించినట్లు చెప్పి, స్నేహి తుడుయితనని, బంధువులు వీరని, ఆస్నేహితుడు యితనని, చెప్పి వాళ్లు చేసినమర్యాదలను గూర్చి వివరించి "ఈవిధముగా వుంటుంది మానాన్నగారు చనిపోయేటప్పుడు చెప్పిన మాటలోని సత్యం" అని...

ఆ మాట వింటూవున్న ప్రజ అంతా ఆశ్చర్యంగా చూస్తూ వింటున్నారు. అత్త, మామలు, భార్యా సిగ్గుతోటి తలవంచుకొని యున్నారు. ఆస్నేహితునికి తన రాజ్యంలోనే కొన్ని గ్రామాలను యిచ్చి పంపాడు రాజకుమారుడు.

రాజకుమారునియొక్క ధర్మ బుద్ధికి అంతా మెచ్చుకున్నారు.

నాగస్వరం

శ్రీ బొడ్డుపల్లి పురుషోత్తం

పూర్వం భారతదేశంలో "మాయాంతకం" అనే పట్టణం ఉండేది. ఒకానొకకాలంలో ఆపురములో ప్లేగువ్యాధి ప్రళయంగా చెలరేగింది. ఎలుకలు విపరీతం గావటంచేత ఈవ్యాధి వ్యాపిస్తుంది. ఎలుకలు నానాటికిపెచ్చుపెరుగుతూ ధాన్యరాసులలో ఒక్కగింజకూడా మిగిలించలేదు. సమస్త ఆహారపదార్థాలను నాశనంచేశాయి. అంతేకాదు, అవి ధైర్యంతో నడివీథుల్లోకుక్కల్ని, పిల్లుల్నికూడా నిలవేసి, పోరాటం సాగించాయి. ఇంక కొన్నాళ్లు పోతే, మనుష్యులతోకూడా యుద్ధం చేస్తాయేమో అనిపించేట్లుంది పరిస్థితి.

పట్టణంలోని పెద్దలంతా సమావేశమై విషమపరిస్థితిని తొలగించే విధానం ఏమిటా అని బుర్రలు పట్టుకున్నారు. అందుకై ఎంతడబ్బైనా ఖర్చుచేయటానికి సిద్ధపడ్డారు. కాని వారి కొక దారి తెన్ను కనిపిస్తేగా ? ఎవ్వరికీ ఎలుకలను తుది ముట్టించే మార్గం దొరకలేదు. ఇంటికి పోవటానికి బుద్ధి పుట్టలేదు. ఇంటికి పోయీ చేసే దేముందికనుక ?

వీళ్లందఱు ఇలా ఆలోచిస్తుండగానే ఒక పాములవాడు నాగస్వరం ఊదుకుంటూ అక్కడికి వచ్చాడు. వాడిఆకారం చూస్తేనే విచిత్రంగా ఉంది ! ఒంటినిండా చింపిరిగుడ్డలు. జెడలుకట్టిన తల, బానకడుపు, సొట్టముక్కు, గుంటకనులు, పెద్దనోరు- కూర్చున్నవాళ్ళంతా ఒక్కపర్యాయము వాడివైపు ఆశ్చర్యంతో చూచారు. ఏదో ఒక ఆశారేఖ వాడిలో ద్యోతకమైంది వాళ్ళకు.

"దేవరలంతా ఏందో ఆలోచిస్తుండరే" అన్నాడు వాడు తన సహజమైన వికృతభాషలో. "ఏమైతే నీ వేం చేయగలవురా ?" అన్నాడు ఒక పెద్దమనిషి నీరసంగా. "ఏపుట్టలో ఏ పాముందో" అన్నాడొకాయన ఆశాభావంతో.

ఇంతలో ఒకరు లేచి తమ కష్టాన్నంతా పూసగ్రుచ్చినట్లు తెలియచేశారు. చిఱునవ్వుతో విన్నాడు కథంతా పాములవాడు. "ఇక నీవు చేయగలిగిం దేమిటిరా ?" అన్నారొకరు. "ఎలుక లన్నింటినీ ఏట్లో గలుపుతా ? ఏం యీనాం దయచేస్తారో సెప్పండి" అని ప్రశ్నించాడు ఎలుకలవాడు. ఎంతయీనాం యిస్తే వాడికి తృప్తిగా వుంటుంది? ఎంత యిచ్చినా వాడి ఋణం తీర్చుకోలే మనుకొని అందఱిలోకి పెద్ద లేచి "యాభైవేలరూపాయి లిస్తా" మన్నాడు ఒక్కమారుగా.

ఎలుకలవాడు తృప్తిచెందాడు. నాగస్వరం ఊదటంప్రారంభించాడు, అందఱిఎదుట సమ్మోహనాస్త్రం వేసినట్లుగా. నాగస్వరం వినగానే ఎక్కడెక్కడి ఎలుకలూ పరుగులెత్తాయి వాడివద్దకు. ఈదృశ్యాన్ని చూచి నగరవాసులంతా ఆశ్చర్యచకితు లైనారు. ఆఎలుకమూకల వెంబడివేసికొని ఆ ఎలుకలవా ఊరుచివరకు పోయాడు. అక్కడొ వాగు ప్రవహిస్తూంది. వాగుదగ్గ వేగంగా నడిచి, చతురత ప్రక్కకు తప్పుకున్నాడు. ఎలు లన్నీ ఒక్కమారుగా వాగుల దూకాయి. చూచారా ? ఎం చమత్కారంగా మూషికాల తుదిముట్టించాడో ఎలుకలవాడు !

ప్రజలబాధ తప్పిపోయింది. ఎ కలవాడు తిరిగివచ్చి, పట్టణంలో పెద్దను తన కీయవలసిన ప్రతిఫ కోరాడు. ఆపద గడిచింది కదా ఇక డబ్బు ఈయకపోయినా వీ డే చేయగల డని తలపోశా డా పె మనిషి. యాభై వేలకు యా రూపాయ లియ్యబోయాడు అమి కష్టంతో. ఎలుకలవాడు అవమా చెందాడు. మానవస్వభావం వా పూర్తిగ అర్థమైంది. వీళ్ళకు తగి శాస్తి చేసితీరా లని వాడు సం ల్పించుకొన్నాడు.

నాగస్వరం తిరిగి ఊదట మొదలుపెట్టాడు నడివీథిలో నిలుబడి. ఈపాట వాయించా డీమారు

"రండోయి పిల్లల్లారా ! !
తూచితీరవలె నండోయి !
భలే రమ్యమైన భూమి ! !
భలే దివ్యమైన దేశం ! ! !

పట్టణంలోని మారుమూలల కూడా ఈపాట చక్కగా వి

(31-వ పేజీ చూడుడు)

చంద్రరాజ్యానికి ప్రయాణం

మూలం: జేబున్నిసా సర్కార్ అనువాదం: జోదునాథ్‌పాల్

యుద్ధనిపుణులు ఏ మనుకున్నా రంటే ఇంకో పంద్రెండు నెలలలో చంద్రుణ్ణి చేరుకునే 'రాకెట్' అను యంత్రము ఒకటి చేయగలమని, ఇంకో ముప్పయి సంవత్సరములలో ఒక గ్రహము నుంచి ఇంకో గ్రహమునకు ప్రయాణము చేయవచ్చుననీ. ఒక అమెరికను వైజ్ఞానికుడు తాను చంద్రరాజ్యానికి వెళ్లి తిరిగి చనిపోయే ముందు వచ్చెయ్యాలని చెప్పుకున్నాడు.


అందుచే మీలో కొంతమంది ఒకరోజు చంద్రరాజ్యాన్ని చూడగలరన్నమాట మీకు గాని ఆ ఆశ ఉంటే ఇప్పటినుంచే టికెట్ కోసము ధనాన్ని ప్రోగుచేయాలి. ఎందుకంటే, ఆ ప్రయాణము చాల ఖర్చయినది. చాల దూరప్రయాణము. రమారమి 240,000 మైళ్లు, లేక భూమిచుట్టూ భూమధ్యరేఖకు పదింతలు [illegible] వడిగా వెళ్ళే రాకెట్‌తో నాలుగుదినములలో అక్కడికి చేరుకోవచ్చు. ఒకవేళ మీరక్కడికి వెళ్లితే ఏమి చూడ్డానికి ఇష్టపడుతున్నారు? [illegible] భూమినుంచే చంద్రునిలో [illegible] 'మానుకొండలు'ను చూడగలుగుతున్నారు. అక్కడ ఎడారులు, మైదానాలు, కొండలు, లోయలు మొదలుగునవి ఉన్నాయని చెప్పుతున్నారు. మీరు చంద్రరాజ్యానికి వెళ్ళేముందు ఈ విషయములను గూర్చి కొంత తెలిసికోవలసివుంది.

చంద్రరాజ్యములో, మనకు ఇక్కడివలెగాక పగళ్లు దీర్ఘకాలముగా వుంటాయి. మన పగటిపూట 12 గంటలుంటాయి; కాని అక్కడి పగటిపూట రెండువారములుంటాయి. ఆ రెండువారముల పగలు చాల వేడిగా వుంటుంది. వేడినీళ్లు కావాలంటే గిన్నెలో నీళ్లుపోసి ఒక రాతిమీద పెట్టితే చాలు; ఆనీళ్లు వేడెక్కిపోతాయి.

పగలువలె రాత్రికూడ దీర్ఘకాలముగా వుంటుంది; రెండు వారములుంటుంది. పగలు ఎంత వేడిగా వుంటుందో రాత్రి అంత చల్లగా వుంటుంది. ప్రతివస్తువూ గడ్డకట్టుకుపోతుంది. మన భూరాజ్యంలో గడ్డకట్టుకుపోని వస్తువులు అక్కడ అతిసులభముగా గడ్డకట్టుకుపోతాయి.

చంద్రరాజ్యంలో గాలి ఉండదు. గాలి లేకుండ మనము బ్రతకగలమా? అందుచేత అక్కడికి వెళ్ళదలచినవారికి వేరే బట్టలు ఉంటాయి. అవి గాలి నిచ్చే బట్టలయి, పగలు చల్లదనము నిచ్చి రాత్రి వేడి నిచ్చేవై ఉంటాయి. ఆ దుస్తులు కాంతి నిచ్చేవైకూడ ఉండాలి. మనిషి పనిచేయుటకు వీలుగా నుండాలి.

మరి ఆలాంటి దుస్తులు బరువుగా కూడ ఉంటాయి. అవి సుమారు 700 పౌన్ల బరువుగా ఉంటాయేమో! చంద్రరాజ్యములో ఒత్తిడిశక్తి తక్కువగాబట్టి ఆ దుస్తులు అంత



[illegible] డిస్కవరీ అనే [illegible]

బరువుగా వున్నట్లు తోచదు. అందు చేత అక్కడ మనుష్యుడు 700 పౌన్ల బరువును సునాయాసముగా మోయగలడు.

మీ రొక ప్రశ్న వేయవచ్చు; "అంత కష్టముగాను, భయంకరముగా నున్నప్పుడు మనము ఎందుకు చంద్రరాజ్యానికి వెళ్ళా లని ఇష్ట పడ్తాము ?"

శాస్త్రజ్ఞులు భయానికి జడవక వింతమైన క్రొత్త వస్తువులను కని పెట్టారు. అక్కడికి వెళ్ళటానికి ఎక్కడా ఆగకుండా పోయే విమానము, దుస్తులు తయారు చేయుటకు ఎంతో విద్య అవసరము. కొంత మంది ఎంతో ధనాన్ని ఖర్చు పెట్టి క్రొత్తక్రొత్త వస్తువులను కనుగొనుటకు సాహసిస్తారు. అలాగే బంగారము, వజ్రములను కని పెట్టడానికి వెళ్తారు. కాని ఈరోజుల్లో 'యురేనియం' అనే ధాతువు చాల ప్రసిద్ధి కెక్కింది. అది చంద్రమండలములో ఎక్కువగా దొరుకుతుం దట.

మనము ఎప్పుడో ఒకప్పుడు ఓ రాకెట్ చంద్రుణ్ణి చేరుకుం దని వినగలము. కాని ఆ రాకెట్‌లో ఎవ్వరూ ఉండరు; దాని కదే వెళ్లుతుంది. అందులో రకరకాల మరలు అమర్చబడి ఉంటాయి. ఆయంత్రములవలననే చంద్రమండలములో ఎంత వేడి, ఎంత ఒత్తిడీ ఉందో తెలిసికొనగలము. ఆ రాకెట్ మళ్లీ వెనక్కు రాదు. అది అక్కడే ఉండి అందులో మరలు పని చేస్తున్నంతకాలము మనకు వార్తలను పంపుతుంది.

తరువాత మనుష్యుల్ని తీసి కెళ్లే రాకెట్ తయారవుతుంది. అందులో బహుశా ఐదుగురు ధైర్యవంతులు ఎక్కుతారు. ఇద్దరు రాకెట్‌ను నడిపేవారు (డ్రైవర్లు), ఒక శాస్త్రజ్ఞుడు, ఒక డాక్టరు, ఒకడు రాకెట్‌ను బాగుచేసేవాడు.

వాళ్లు వేసుకొనే దుస్తులు ఒక రోజుకే! అనగా పగలు 2 వారములకు, రాత్రి రెండువారములకు, మొత్తము 28 రోజులకే సరిపోతవి. తరువాత వారు భూరాజ్యానికి తిరిగి వచ్చేస్తారు. వాళ్లు మనకు ఎన్ని వింతయిన సంగతులను చెప్తారో గదా!

నాగస్వరం

(29 వ పేజీ తరువాయి)

పిచింది. పాట వినిపించిందే తడవుగా స్నానంచేసే పిల్లలు, అన్నం తింటున్నవారు, బడికి వెళ్లేవారు, ఆడుకొంటున్నవారు, ఎవరో పిల్చినట్లుగా పరుగులెత్తారు పాములవాడి చెంతకు. అమ్మలు, అక్కలు, అన్నలు అడ్డుపడ్డారు వారిని పోనీయకుండా అయినా వాళ్లు ఆగకుండా, బృందావనంలో బాలకృష్ణుని మురళీగానామృతాన్నాస్వాదించటానికి మైమరచి పరుగులు తీసిన గోపికలవలె పరుగు లెత్తారు.

నగరస్థులంతా నోళ్లు తెరచుకొని, ఏమిచేయటానికీ తోచక చూస్తున్నారు. పాములవాడు పిల్లలందఱిని వెంటబెట్టుకొని ఊరు దాటి పోతున్నాడు. అంతలో అందఱు కలసి, వాడి కిస్తామన్న యాభై వేలరూపాయలు సంచులకెత్తి, వానిని వాడిపాదాలచెంత పెట్టి మొకరిల్లారు. అప్పుడు వాడు కరుణించి నాగస్వరం ఊదటం మానాడు. పిల్లలందఱు తిరిగి వాళ్ల వాళ్ల యిండ్లు చేరుకున్నారు. పాములవాడు డబ్బు తీసికొని అదృశ్యమైనాడు. చూచారా మనుష్యుల స్వభావంఎట్టిదో?



యుగస్లావియాలో భారతరాయబారి [illegible] సేన్ [illegible] డాక్టర్ ఇవాన్ రిబార్‌కు యోగ్యతాపత్రములను సమర్పించారు.

చిరంజీవి

చి॥ పామర్తి లక్ష్మీనారాయణమూర్తి

పూర్వము రామశాస్త్రి, లక్ష్మమ్మ అను దంపతులు జీవించు చుండిరి. వారు మిక్కిలి బీదవారు. వారి కెంతకాలమునకు సంతానము కలుగలేదు. వారు యెన్నియో వ్రతములు సల్పిరి. కొంతకాలమునకు వారికి ఒక కుమారు డుదయించెను. వానికి నారాయణశాస్త్రి యనిపేరు బెట్టిరి. నారాయణ శాస్త్రిబాగుగాచదువుకొనెను వానికి అన్ని శాస్త్రములు కంఠోపాఠమే. చాలా తెలివి గలవాడు. చాలాయుక్తిగా మాటలాడువాడు. వాని జాతకములో వాడు 15 సంవత్సరముల 6 మాసముల ఒకరోజు బ్రతుకుతాడని వ్రాసియుండెను. వాడు రేపు చనిపోతాడనగా తన తలిదండ్రుల కీవిషయము చెప్పెను. వారు చాలా విచారించు చుండిరి. నారాయణశాస్త్రి తెల్విగలవాడగుటచే తన తల్లి కిట్లనియెను. "అమ్మా, రేపురాత్రి12గంటలు: అయిన తర్వాత నేనుచనిపోయెదను. కావున నీవు సరిగా రేపురాత్రి 12 గంటలకు నా ముక్కులో 4 సార్లు తిరులు పెట్టుము" అని చెప్పెను.

సరిగా ఆమరుసటిరోజు రాత్రి 12 గంటలకు నారాయణశాస్త్రి ప్రాణములను గొనిపోవుటకు యమభటులు వచ్చిరి. అపుడు వాని తల్లి వానిముక్కులో పుల్ల పుచ్చుకొని పొడిచెను. వెంటనే నారాయణ శాస్త్రి ఒకతుమ్ము తుమ్మెను. పిల్లవాడు తుమ్మినపుడు దగ్గిర పెద్ద లెవరైనా ఉంటే దీవించాలి. లేకపోతే ఆపెద్దలకు ఆయుఃక్షీణం అవుతుంది. కనుక యమదూతలు నారాయణ శాస్త్రిని చిరంజీవి అని దీవించారు. నారాయణశాస్త్రి తల్లి వరుసగా 3 సార్లు పుల్లతో నారాయణశాస్త్రి



ముక్కులో పొడిచింది. అపుడు యమదూతలు రెండవతుమ్ముకు 'శతాయుష్మంతుడవు' అని దీవించారు. మూడవతుమ్ముకి 'వెయ్యేళ్లాయుష్మంతుడవు' అని దీవించారు. నాలుగవ తుమ్ముకు 'మార్కండేయాయుష్మంతుడవు' అని దీవించారు. వెంటనే నారాయణశాస్త్రికి యీలోకముతో సంబంధము తీరిపోయింది. యమదూతలు అతనిని యమధర్మరాజునొద్దకు తీసికొని పోయారు. చిత్రగుప్తుడు నారాయణ శాస్త్రి చేసిన పనులను చదువు చుండెను. అపుడు నారాయణశాస్త్రి యమధర్మరాజుతో యి ట్లనియెను: "అయ్యా, పిల్లలు తుమ్మినపుడు పెద్దలు దీవింతురుకదా? నేను చని పోవుటకు ముందు 4 తుమ్ములు వచ్చినవి. అపుడు మీ దూతలునన్ను 'చిరంజీవి, శతాయుష్మంతుండవు, వెయ్యేళ్ళాయుష్మంతుండవు, మార్కండేయాయుష్మంతుండవు' అని దీవించారు. అందుచేతనే మార్కండేయుడు ఎన్ని సంవత్సరములు జీవించాడో అన్ని సంవత్సరములునేనును జీవించవలెను" అనిచెప్పెను. యమధర్మరాజు యిది అంతయూ విని యతనిని విడుదలచేసెను. వెంటనే అతని ప్రాణము వచ్చి యతని దేహములో ప్రవేశించెను. అతడు తన తలిదండ్రులతో జరిగిన విషయమంతా చెప్పెను. వారు తమ కుమారుడు బ్రతికివచ్చినందుకు మిక్కిలి సంతోషించిరి.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో॥ రాజమండ్రి

అసలు కథ

(19-వ పేజీ తరువాయి)

చేసుకుంటూ సుఖంగా ఉంటావు. నీకేం?'

'మా హమ్మ ఇంక బుడిబుడిదీర్ఘాలు మొదలు పెడుతుంది.'

'ఇదిగో! ఇల్లా చూడబ్బాయ్! నువ్వు ఇవన్నీ ఆలోచిస్తూ కూర్చుంటే ఇక ఏపనీ చెయ్యలేవు. నీకు సరస్వతిమీద 'నిజంగా జాలి అన్నా ఉంటే—నేను చెప్పినట్టు చెయ్యి! లే దన్నావు, హాయిగా మాట్లాకుండా కూర్చో! అంతేనే గాని ఊరికే లోలోపల కుమిలిపోతూ ప్రపంచాన్ని తిడితే ప్రయోజనం ఏమిటి?'

ఇలాగ కూడ బద్దలుకొట్టి చెప్పేసరికి వెంకటనారాయణ ఆలోచనలో పడ్డాడు. వాడికి నేను చెప్పింది బాగా. నచ్చినట్లే కనిపించింది! 'సరే! ఆలోచిస్తా' నని చెప్పి మెల్లిగా అక్కడినించి వెళ్లిపోయాడు.

అయిదారు నెలల తరవాత నేనొక పని మీద బెజవాడ వెళ్లాను. అక్కడ నాకు. వెంకటనారాయణపెళ్లి అయిందనీ, బెజవాడలోనే ఒక బాంకిలో గుమాస్తా ఉద్యోగం చేస్తున్నాడనీ తెలిసింది. శుభలేఖఅయినా పంపించాడుకాదేమిటని నా కాశ్చర్యం వేసింది. అయినా దంపతులను చూసినట్టా మని వాళ్లింటికి బయలుదేరాను. ఇంతకీ మావాడు ఎవరిని వివాహం చేసుకున్నాడోనని నామనస్సులో కుతూహలం బయలుదేరింది.


వెంకటనారాయణ నన్నెంతో ఆప్యాయంగా ఆదరించాడు. వెంటనే కాఫీ తీసుకురమ్మని లోపల పనిచేసుకుంటున్న ఆజ్ఞాపించాడు.

వెంకటనారాయణ ఇప్పుడు బాగా హుషారుగా ఉన్నాడు. పూర్వపువాలకం అంతా మారిపోయింది. గ్రామఫోను దగ్గిర పెట్టుకుని ఏదోపాట సాధకం చేస్తున్నాడు. నే నడిగిన ప్రశ్నలకు ఏదో యాదాలాభంగా సమాధానాలు చెబుతున్నాడు. మధ్య మధ్యన ఉత్సాహంగా 'డడడా; డడడా! డడా! డడా!' అంటూ కూని దీర్ఘాలు తీస్తున్నాడు.

నేను కొంచెం ఛలోక్తిగా 'హైడ్రోజను బాంబువిశేషాలేమిటోయ్.' అన్నాను.

వెంకటనారాయణ నామాట విననట్టు నటిస్తూ, ఉత్సాహంగా "డడడా! డడడా!' అని పాడుకుపోతున్నాడు. ఇంతలో వెంకనారాయణభార్య మాఇద్దరికీ కాఫీ ఫలహారాలు తెచ్చింది. కాని కాఫీ తెచ్చిన అమ్మాయి సరస్వతిమాత్రం కాదు!

సుందరమైన టి. ఆర్. రాజకుమారి
చర్మ సౌందర్యమునకై
లక్స టాయిలెట్ సబ్బును ఎందుకు
నమ్ముతుందో తెలుసుకొనండి



సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

LTS. 244-172 TL

భారతదేశంలో ఫిలిం నిర్మాణం

1949 లో 289 చిత్రాలు తయారు

1949-లో భారతదేశం మొత్తంమీద 289 ఫిల్ములు తయారైనాయి. ఒక్క సంవత్సరంలో ఇన్ని ఫిల్ములు ఇంతకు పూర్వ మెన్నడూ తయారుకాలేదు. 1945లో 99 ఫిల్ములు మాత్రమే తయారైనాయి. అంత తక్కువ సంఖ్య మరెన్నడూ లేదు.

అయితే భారతఫిలింనిర్మాతలసంఘం వారు గల సంవత్సరపు ఫిల్ముల సంఖ్యను బట్టి భారత ఫిలిం పరిశ్రమ సక్రమమార్గాన అభివృద్ధిచెందిందనడానికి వీలులేదంటున్నారు. ఇన్ని ఫిల్ములు తయారు కావడానికి స్థిరమైన ఆర్థికస్తోమతు సంగతి చూడని విడివ్యక్తులు ఫిల్ములు తీయడమే నని వారి అభిప్రాయం.

భారతదేశపు ఫిల్ముల విడుదలకు ఇంకా పాకిస్తాన్, బర్మా, సిలోన్‌లలో మాత్రమే అవకాశాలున్నాయనీ, సమీపం మధ్య ప్రాచ్య దేశాలలో ఇంతో అంతో అవకాశం ఉన్నా అదేమంత చెప్పుకో దగ్గది కాదనీ వారు తెలుపుతున్నారు.

విదేశాలలోని భారతదేశరాయబారులు ప్రచారం దృష్ట్యానే అయినప్పటికీ ఆయా దేశాలలో మన ఫిల్ముల ప్రదర్శనవిషయమై మంచి శ్రద్ధ చూపిస్తున్నారనీ ఈవిషయంలో పారిశ్రామికులు ప్రభుత్వంసహకారంతో ప్రత్యేక తరహాకు చెందిన ఫిల్ములు తీయడం అవసరంగావచ్చుననీ రెండు రెండు దేశాలు చేసుకొనే వర్తక ఒడంబడికలలో ఫిల్ములను కూడా చేర్చితే మన ఫిల్ములను ఇతరదేశాలలో ప్రదర్శించే అవకాశాలు అధికం కావచ్చుననీ ఆ సంఘంవారు తమ 12-వ వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

'నిర్దోషి'

హెచ్. ఎం. రెడ్డిగారు కొత్తదనాలతో తీస్తున్న 'నిర్దోషి' నిర్మాణం నిరంతరంగా జరుగుతున్నది. వచ్చే నెలాఖరులోనే షూటింగుపూర్తి అయి, త్వరలోనే విడుదల కావచ్చునంటున్నారు. ఒక సజీవ సమస్యను, పకడ్‌గా పోషించి, సముచిత సన్నివేశాలద్వారా-ప్రేక్షకుల ముందుంచే ఈ ఫిల్ములో రెడ్డిగారు పాతనటులను కొత్త తరహా వేషాలలో చూపించడమే కాకుండా, ఒకకొత్త కుర్రహాస్యనటునికూడా పరిచయం చేయబోతున్నారు. అతడెవరో కాదు; రెడ్డిగారి మనమడు మధు.



విజయావారి 'అద్భుత మహాచిత్రం 'పాతాళభైరవి'లో మాంత్రికుడు (ఎస్. వి. రంగారావు), తన మాయాదండ చలనంతో కోతిని కోమలిగా మార్చి, నాయకుడు రాముడు ఎన్. టి. (రామారావు) మొదలయినవారిని ఆశ్చర్యాన్వితులచేసిన దృశ్యం. ఈఫిల్మును జనరంజకం చేయడానికి డైరెక్టరు కె. వి. రెడ్డిగారూ, నిర్మాతలూ ఎంతో శ్రద్ధ వహిస్తున్నారు.

చౌకలో సేద్యం అభివృద్ధి

(7-వ పేజి తరువాయి)

తొక్కి తిప్పవచ్చును. ఇటువంటి పద్ధతివల్ల నూర్పిడిలో ధాన్యంనష్టం లేదు. నలుగురు చేసే పని ఒకడు సులువుగా చెయ్యడానికి వీలుపడుతుంది. ఇది చౌకకూడా. ఈపద్ధతి భారతదేశంలో లక్షలాదిరైతులికి చాలా చక్కగా ఉపయోగపడుతుంది. డాడ్ కొన్ని సిలిండర్లు భారతదేశానికి పంపాడు. అప్పుడే అక్కడ కొందరు ఈపద్ధతిని అనుసరిస్తున్నారుకూడా.

పరికరాల్లోనూ పద్ధతిలోనూ చిన్న చిన్న మార్పులు సులువైనవి తెచ్చినట్లయితే పరిస్థితి చాలా బాగుపడుతుందని డాడ్ నిర్ధారణ చేసుకున్నాడు.

యూరప్‌లో ఒకచోట ఒక పొలం ఎగుడుదిగుడుగా ఉంది. రైతు అలాగే విత్తనాలు చల్లుతున్నాడు. కొన్ని మరీలోతుగా పడ్డాయి. కొన్ని మరీ మిట్టలో పడ్డాయి. డాడ్ ఇది బాగుండలేదని రైతుకి ఒక ఉపాయం చెప్పాడు. ఒక దూలం తీసుకొచ్చి రెండుగా మధ్యకి(రంపంతో) కొయ్యాలి. రెండు చెక్కల్నీ కొద్ది కింతుమీదుగా సీలల్తో బిగించి ఎద్దుల సహాయంతో పొలంలో లాగిస్తే చాలు, చౌకలో భూమి చదునౌతుంది. దీనివల్ల పంట పదోవంతు ఎక్కువగా పండింది.

పంజాబ్‌లో ఒక పొలాన్ని డాడ్ చూసినప్పుడు రైతులు పొట్టి పారల్తో చెక్కడం చూశాడు. పారపిడి చాలా పొట్టిగా ఉంది. కూలీలు నడుము వంచివోనేల చెక్కాలి. దీనికంటె, పిడి పొడుగ్గా ఉన్నట్లయితే, అంతశ్రమకే రెట్టింపు పనిచెయ్యవచ్చునని డాడ్ చెప్పాడు. మరనాగలయితే అనేకాలంలో నాలుగింతలు పని చెయ్యవచ్చును. కర్రనాగళ్ళతో నేల దున్నడంకంటె, అంతకంటె చవగ్గా, కొద్ది కాలంలో మరనాగళ్ళతో భూమిని దున్నవచ్చును.

ప్రపంచంలో సగం ప్రాంతాలలో కొడవళ్ళు, పొట్టిపారలు ఇంకా పోలేదని డాడ్ తెలుసుకున్నాడు.

ఈనాడు ఈ ప్రాంతాలకు అవసరమైనవి పెద్ద యంత్రాలూ ట్రాక్టర్లూ కావు. చిన్న పరికరాల్లో మార్పులు. చౌకలో కొద్ది మార్పులు చేసినట్లయితే పరిస్థితి చాలా బాగుపడుతుంది. కొడవళ్ళకి బదులు పిడికత్తులు వాడవచ్చును. పారలకి పిడి పొడుగ్గా ఉంటే చాలు. కర్రనాగళ్ళుమాని కొత్తరకం నాగళ్ళు వాడాలి. కుప్ప నూర్చడానికి పద్ధతి మారాలి. (జపాన్ పద్ధతి పనికొస్తుంది.) ఇవన్నీ ఆదేశాల్లోనే ఏప్రాంతాని కా ప్రాంతంలోనే తయారుచేసుకోడానికి వీలైనవి.

పరికరాలమాదిరిగానే సేద్యంపద్ధతిలో కూడా ఎక్కువఖర్చుతో నిమిత్తం లేకుండా చౌకలో చిన్నచిన్న మార్పులు తేవడం అవసరం.

నీటిసదుపాయంమాట చూద్దాం. అమెరికాలో పశ్చిమప్రాంతంలో చిన్న చిన్న సెలయేళ్లకి డాములు కట్టి చేతి పంపులు పెట్టి నీరు తోడేవారు. ఈజిప్టుప్రభుత్వాధికారులు ఏవో పెద్దపెద్ద డాములు ప్రాజెక్టులు నిర్మించదలిచారని చెప్పినప్పుడు డాడ్ ఈవిషయాన్ని చెప్పాడు. నైల్ డెల్టాలో రైతులు గోతుల్లోనుంచి చేతుల్తో నీరు తోడిపొయ్యడం, బాల్చీలతో నీరు మోసుకెళ్లి పొలాల కెక్కించడం డాడ్ చూశాడు. చేతుల్తో తోడేకంటె దొన్నె లుపయోగిస్తే అరే శ్రమకి అదే వ్యవధిలో పదింతలు నీరు తోడవచ్చునీ, చేతిపంపు లుపయోగిస్తే ఇరవైరెట్లు తోడవచ్చునీ సలహా ఇచ్చాడు. పెద్దప్రాజెక్టులు కట్టించేదాకా చేతులికే పనిచెప్పడం అవసరమనీ ఈ చిన్న మార్పులు చెయ్యవచ్చునీ సలహా ఇచ్చాడు.

మొక్కలికి చీడపట్టినప్పుడు ఏవో మందులు కొని పిచికారీల్తో కొట్టాలంటే ఖర్చెక్కువౌతుంది. ఏదేశంలోనైనా సరే ఏప్రాంతంలోనైనా సరే ఇటువంటివాటికి నాటుపద్ధతులే మంచివని డాడ్ అంటాడు. ఈ నాటుమందులు చవగ్గా కావలసినంతగా దొరుకుతాయి. చీనాలో కొన్ని రకాల చీడలకి వెదురుబొంగులు తొల్చి ముగ్గుపోసి మొక్కలమీద చల్లుతారు. ఇలాగే అన్ని రకాల చీడలకీ మందులు రకరకాలుంటాయి. చీడలు వొదిలించుకుంటే అయిదోవంతు పంట ఎక్కువగా ఫలిస్తుంది.

అన్నిటికంటే ముఖ్యం ఏమిటంటే, పంటల రకాల్ని వసాలువారీగా మార్చి భూమిసారాన్ని కాపాడుకోవడం. కొన్ని ప్రాంతాల్లో ఖరీదైన రసాయనికపు ఎరువుల్ని వాడేకంటె సున్నం, ఫాస్ఫేట్స్ కలిపిన ఎరువుని చవగ్గా వాడవచ్చును. కొన్నిచోట్ల ఈఎరువు వాడా రైతుకి బరువే కావచ్చును. అసలు పంట అయినతరవాత ఎరువుకి మరో మొక్క వేసి దాంతో నేల దున్నేస్తే చాలా మంచి ఎరువౌతుంది. రైతులికి చిన్న ఋణాలిచ్చి అపరధాన్యాలు పండించి ఆకూఅలం ఎరువుగా వేయించడం అవసరమని డాడ్ భారతప్రభుత్వానికి సలహా ఇచ్చాడు.

విత్తనాల్ని ఎంచడంలో కొంత ప్రచారం అవసరం. అమెరికాలో తయారైన కొన్ని రకాల విత్తనాల్ని ఉపయోగించి ఇటలీలో ఆహారోత్పత్తివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషి ఫలించింది. కొన్నికొన్ని విత్తనాలకి భూమిలో పంటరెట్టింపయిందికూడా.

కాబట్టి ప్రపంచంలో క్షామాన్ని జయించడానికి పరికరాల్ని చౌకలోనే అభివృద్ధి చేసుకోడానికి కృషి ప్రారంభించాలి. సేద్యం అభివృద్ధిచేసుకోడానికి చౌకలో కొత్తపద్ధతులు నేర్చుకోవాలని అనేకమంది ఆతురపడుతున్నారు. రైతులు కొత్తపద్ధతులనుసరించడానికి ఉత్సాహం చూపుతున్నారు.

నిజంగా కొడవళ్లు మాని కత్తు లుపయోగించాలనీ, పారలకి పిడికర్ర పొడుగ్గా ఉండాలనీ చెప్తేగాని రైతులు తెలుసుకోలేరా? స్వయంగా ఇవెందుకు తెలుసుకోలేరు?

అమెరికాలో రైతులు సేద్యవిధానాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధిపరుచుకుంటూ వస్తున్నారు. వారికి అవసరమైన విషయాల్ని తెలపడానికి బోధించడానికి ప్రభుత్వం చాలా ఏర్పాట్లు చేసింది. పరిశోధనాలయాలు నిర్మించింది. అపారంగా ధనం వెచ్చిస్తోంది. కాని ఇవంతా ఒక్కరోజులో జరగాలంటే అసంభవం. క్రమక్రమంగా జరగాలి.

ఆసియా, ఆఫ్రికాల్లో రైతులికి సలహాలిచ్చి సహాయంచేసే సంస్థలుబొత్తిగా లోపం. ఆసియా, ఆఫ్రికా, దక్షిణామెరికాల్లో రైతులలో ప్రభుత్వప్రచారం అధికంగా జరగవలసిన అగత్యం ఉంది. అనుభవాన్ని ఏరీతిగా వినియోగించి సేద్యవిధానాన్ని అభివృద్ధిపరచాలో రైతులకు ప్రభుత్వం సహాయం చెయ్యడం అవసరం.

పెద్దపెద్ద ప్రాజెక్టులూ విద్యుచ్ఛక్తి సహాయం మొదలైనవి లభించడానికి వ్యవధి పట్టేవాట్ల, చౌకలో అల్పవ్యవధిలో సాధించగల మార్పులు అనేకం ఉన్నాయి. ఈ స్వల్ప మార్పులవల్ల పంటను కనీసం నూరింట 15 వంతునైనా వృద్ధిపరచడానికి అవకాశం ఉంది. ('రీడర్స్ డైజెస్ట్' నుంచి).

పనికిమాలిన సంబంధం

"కుర్రాడు అన్ని విధాలా సలక్షణంగా ఉన్నాడు. మంచిదేహచ్ఛాయ. విశాలమైన నుదురు. తీరైన ముక్కు. చారడేసి కళ్ళు నవ్వితే చక్కని పలువరస. అనుకోరాదుగాని అమ్మాయి కన్న అందంగానే ఉన్నాడు. ఆనర్సు పాసయినాడో లేదో అప్పుడే నూటయాభై రూపాయల ఉద్యోగంకూడా సంపాదించాడు. చూస్తుండగానే ఇట్టే పైకొచ్చి వేలకువేలు సంపాయిస్తాడు, సందేహం లేదు." అనుకున్నది ముసలమ్మ...

"ఈయన ఎంతకాలం కాళ్ళకు బలపాలుకట్టుకు తిరిగితే ఏముంది? నూరడిస్తే తెచ్చాడు నిక్షేపంలాంటి సంబంధం. ఎట్లాగయినా ఈకాలపు చదువుకున్న కుర్రాళ్లు అదో తరహా. నూరడు స్నేహంకొద్దీ కుర్రాడీ సంబంధానికి ఒప్పుకుంటాడు. లేకపోతే ఈయనగారి ఉద్యోగమూ, నావైభవమూ చూసి ఒప్పుకుంటాడా ఏమిటి? హామ్మో యీరాత! ఇంకా నయం ఆ—వాళ్లసంబంధానికి ఒప్పుకున్నాం కాం! అంతా అయిపోయిందనుకున్నదే! ఆముసలాయన కాస్తా పోవటంతో వెధవావిడకి కొమ్ములొచ్చి కొట్టేసింది. అన్నీ మన మంచికే వస్తాయి. రాసి పెట్టుండకపోతే పీటలమీది పెళ్లిళ్ళు తప్పిపోలేదూ?" అనుకున్నది తల్లి...

"నయమే! కట్నం వొద్దన్న వాజ ఈనాటి కొహడు కనిపించాడు. ప్రెత్తి వెధవా—నెత్తిన దమ్మిడీ పెడితే ఏగాని చెయ్యని ప్రెత్తి చవ్చు వెధవా—ఎన్ని వేలిస్తావనేవాడే! వేలుట, వేలు! పాతరోసుకొచ్చునా మన కుంటూరో ఏమిటో! ఈ సంబంధానికి ముడేట్టేస్తే బాగానే ఉణ్ణు!...తీరా అంతా నిశ్చయమైనాక పీడితండ్రో, పింతండ్రో వచ్చి కట్నంమాటేమి టనడుగద? తొందరపడకుండా ఉంటే ఇంకా బాగా ఆస్తిగల సంబంధం వస్తుందేమో?... దానిమొహం చూడు! చాటల్లే చేసకుని ఎట్లా నూసోందో! రామ, రామ! ఆడాళ్లంతా ఇంతే ఏడుట్టు వాడు వె కొడుకు! అయినా దాన్నవాలిసిన పని లేదులే. ఎంత రొట్టె కంత పిండి, కాస్త ఆస్తిఉన్న వాజలంతా కొమ్మెక్కి కూచుంటున్నారు. కట్నం లేకుండా ఈపెళ్లి జరిగిందో, ఆఇళ్లస్థలం కొన్నా నన్నమాటే! పెళ్లిచేసి ఇళ్లమ్ముకున్నవాళ్లని చూశామా? పెళ్లి చేసి ఇల్లు కట్టి చూపిస్తాను." అనుకున్నాడు తండ్రి.

"ఏం, నాయనా? నీకెవరైనా అక్క చెల్లెళ్లున్నారా?" అన్నది అమ్మ.

"ఇద్దరక్కలూ, ఒక పెళ్ళికావాలిసిన చెల్లెలూ ఉన్నారండి" అన్నాడు వరుడు వరుడు.

"పెద్దపిల్లల్ని ఎవరి కిచ్చారు?"

చెప్పాడు.

"మీ పెద్దబావ ఏంచేస్తున్నాడు?"

"ప్రస్తుతం జైల్లో ఉన్నాడు"

"అదేం?" అన్నది అమ్మ ఆశ్చర్యంతో.

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

"బయటఉంటే ఏమన్నా చేస్తాడని పోలీసులు జైల్లో పెట్టారు." అన్నాడు వరుడు.

"కొంపతీసి కమ్యూనిస్టా ఏం?" అన్నాడు నాన్న.

"అవునండీ"

"చూస్తూ, చూస్తూ పిల్లను కమ్యూనిస్టు కిచ్చారుటయ్యా?"

వరుడు నవ్వాడు. "పిల్లల్నిచ్చేటప్పుడు రాజకీయపక్షాలు చూసి ఇస్తారండీ? మా నాన్న 1921లో కాంగ్రెసులో చేరిన కొత్తలోనె పెళ్లిచేసుకున్నాడు. మా తాతకు కాంగ్రెసువాళ్లంతా వెర్రివాళ్లని నమ్మకం. పిల్లనివ్వలా?"

"దానికీ దీనికీ పోలికేమిటి? కమ్యూనిస్టులంతా హంతకులు, బహ్మఘ్నులు!" అన్నాడు నాన్న.

"ఎట్లా చెప్పగలం?" మాబావ హంతకుడు కాడు. బహ్మఘ్నుడూ కాడు. నాకు తెలిసినంత వరకు ఆయన చాలా మంచివాడు."

"నువుకూడా కమ్యూనిస్టుమతం పుచ్చుకున్నావా?"

"కమ్యూనిజం మత మని నాకు తెలీదే?" అన్నాడు వరుడు.

"మీ పెద్దబావతో నువు మాట్లాడతావా?"

"ఎందుకు మాట్లాడమా? మాకు విరోధం లేదు."

వరుడు వెళ్లినాక నాన్న చెప్పేశాడు.

"ఈసంబంధం మన కొద్దు."

"అదేమండీ? చక్కని సంబంధమైతేనూ?" అన్నది అమ్మ.

"చాల్లే, చూసినట్టు చెప్పావు! వాడు కమ్యూనిస్టట?" అన్నాడు నాన్న.

"వాడు కమ్యూనిస్టని ఎవరు చెప్పారు, నాన్నా?" అన్నాడు కొడుకు.

"వాడి బావమరిది కమ్యూనిస్టుట."

"అయితే?"

"నీ చెల్లెల్ని తీసుకపోయి కమ్యూనిస్టు బావమరిది కిస్తావుట్రా?" అన్నాడు తండ్రి

పోస్టువాడు వచ్చి ఉత్తరం ఇచ్చాడు.

"నాన్నోయ్, చిన్నత్తయ్య మొగుడు పరారీ అయినాట్ట. రహస్యంగా కమ్యూనిస్టులను ఇంట్లో దాస్తున్నాడని ఎవరో చెబితే పోలీసులు ఇలు సోదా చెయ్యటానికి వస్తే దొడ్డిగోడ దూకి పారిపోయినాట్ట." అన్నాడు కొడుకు, ఉత్తరం తండ్రి కిస్తూ.

"అన్నీ వొట్టిదే! రామయ్య దేవుళ్లాంటి వాడు. వాడు అటువంటిపనులు చెయ్యడు" అంటూ నాన్న వొణికే చేతుల్లో ఉత్తరం పట్టుకుని చదవసాగాడు.

"మీ రిక నాతో ఎప్పటికీ మాట్లాడకండి. మానాన్న నా కిటువంటి పనికిమాలిన సంబంధం చేస్తా డనుకోలేదు." అన్నది అమ్మ.

గనోక్యూర్
అన్ని సెగలకు గంటలో గుణము

పత్రికాప్రపంచం

బాగ్వియోసమావేశం *

సిడ్నీ సమావేశంలో మాదిరిగానే బాగ్వియో సమావేశంలో కూడా భారత ప్రతినిధివర్గం మాటే నెగ్గిం దనుకోవచ్చును. నెగ్గిన మాటేమిటంటే ఆట్టే కమ్యూనిస్టుల మీదా కమ్యూనిస్టు ప్రభుత్వాల మీదా ధూంధాములు చెయ్యకుండా చల్లగా ఎవరింటిని వారు చక్కబెట్టుకోవాలనీ, వీలైతే ఈచక్కబెట్టుకోడంలో ఒకరి కొకరు సహాయ పడాలనీ, అంతేగాని కమ్యూనిస్టుల మీద కత్తి నూరడమూ పనికిరాదు. రాజకీయంగానూ సైనికంగానూ ఏదో పొడిచేద్దామని చేరిన నలుగురూ చేతులూ కాళ్లూ ఒకళ్ళ కొకళ్లు కట్టుకూర్చుంటే సమయానికి చేతులూ కాళ్ళూ ఆడక నిలవగలిగి కూలీపోతారు. లేదా లోకం అంతా ఒక్కసారి భగ్గుమంటుంది.

పెకింగ్ కూలిపోవడంతో చీనాలో చియాంగ్ ప్రభుత్వం కదలాడిపోతున్న సమయంలో, తూర్పు ఆసియా అంతటినీ కమ్యూనిస్టులు వ్యాపిస్తారనే భయంతో ఫిలిప్పైన్సుప్రభుత్వం తూర్పు ఆసియా ప్రభుత్వాల్ని సైనిక రాజకీయ ఆర్థిక విషయాల సమాలోచనకు ఒక సమావేశానికి ఆహ్వానించింది. కాని భారత ప్రభుత్వం నిరాకరించినందువల్ల, అప్పుడు కొనసాగలేదు. సైనికవిషయాల్నీ రాజకీయవిషయాల్నీ చర్చించవలసిన అవసరం లేదనీ, ఎటువంటి నిర్ణయాలకూ ఏప్రభుత్వాన్నీ బంధించకూడ దనీ భారతప్రభుత్వం అభిప్రాయపడింది. అప్పుడా సమావేశం జరగలేదు. క్రమంగా అంతర్జాయ వ్యవహారాలు మారుతున్న కొద్దీ కనీసం ఒకరి అభిప్రాయాలు మరిఒకరు తెలుసుకుని సమాధానం వీలైనంతవరకైనా కలిసి వ్యవహరించడం అవసర మని ఇప్పటికి కొన్ని దేశాలకి తోచింది. ఢిల్లీలో అఖిలఆసియా సమావేశాన్ని జరిపినప్పుడు ఆసియా దేశాలన్నీ ఇటు కమ్యూనిస్టులవైపుకీ, అటు ఆంగ్లోఅమెరికన్ వర్గంవైపుకీ కూడా మొగ్గకుండా, రాజకీయ ఆర్థికవ్యవహారాల్లో ఆసియావాసులికి అనువైన ఒక మార్గాన్ని అనుసరించడం అవసర మని భారత ప్రభుత్వం చేసిన సూచన్ని ఆసియా ప్రభుత్వాలు అంగీకరించలేకపోయాయి. ఆంగ్లో - అమెరికన్ వర్గం వ్యాపార దుర్నీతినుంచి సంరక్షించుకోవాలనే విషయంపైనా ఏకాభిప్రాయం కుదరని ఆసియా దేశాలు సైనికంగా ఏకమై ఏదో చెయ్యబూనుకోవడం అంటే నమ్మలేని విషయం. వెనక ఎవరో వేరే ఒకరి మద్దతు ఉండిఉండాలి. ఆ ఒకరు అమెరికా కాక మరెవరూ కారు.

ఇప్పటికి కమ్యూనిస్టులవల్ల అంతర్యుద్ధాలతో బాధపడకుండా మిగిలిఉన్న తూర్పు ఆసియా దేశాలు ఏదో సమావేశానికి ఒడబడ్డాయి. అవి భారతదేశం, పాకిస్తాన్, సింహళం, ఫిలిప్పైన్సు, ఆస్ట్రేలియా, సయాం, ఇండొనీషియా. ఆసియా దేశస్థుల వ్యవహారాల్లో ఆస్ట్రేలియాకు ప్రవేశం చిక్కింది. వారి దృక్పథం, వారి అవసరాలు వేరు. ఆసియా దేశాల్ని దోపిడిచేసేవాళ్లతోనే వారికి మైత్రి. వారికి తావివ్వడంతోనే ఆసియా రాజ్యాల మధ్య ఆసియావాసులకు ప్రయోజనకరమైన నిర్ణయాలు జరగడం అసంభవం కాక తప్పదు.

బాగ్వియో ఫిలిప్పైన్ ద్వీపాలలోని లూజాన్ ద్వీపంలో ముఖ్య నగరం. జపాన్‌లో అమెరికన్ సైనికపరిపాలనాధికారి జనరల్ మెకారర్ ఇక్కడే జపాన్ సైనికుల నిర్బంధంలో గడిపాడు. దీనివల్లనే లూజాన్ ద్వీపంపట మెకార్థర్‌కు అదొక చిత్రమైన మమకారంవంటిది ఏర్పడింది. రష్యాదురాక్రమణకి గురికాకుండా అమెరికాని కాపాలంటే జపాన్ ఒకినావాలతో పాటు ఫిలిప్పైన్సుకూడా అమెరికన్ సైనిక కేంద్రం కావాలని ఒకప్పుడు మెకార్థర్ సూచించాడు. ఫిలిప్పైన్సుపైన అమెరికాకు కల ఆర్థికప్రాబల్యాన్నీ, ప్రత్యేక పౌరహక్కుల్నీ పురస్కరించుకుని అక్కడ స్థావరాలు ఏర్పరచుకున్నారు. ఫిలిప్పైన్సుప్రజలకీ ప్రభుత్వానికీ. అమెరికన్ వ్యాపార పారిశ్రామికవర్గమన్నా సైనికాధికార వర్గమన్నా ఎంత ద్వేషం ఉన్నప్పటికీ వారి ఆజ్ఞల్ని పాటించక తప్పడంలేదు. బ్రిటిష్ ఫ్రాన్సు జర్మనీలకు కూడా లేని మైత్రి, సహకారభావం అమెరికాపట్ల ఆస్ట్రేలియాకు ఏర్పడిపోయింది. ఆసియా వ్యవహారాల్లో ఫిలిప్పైన్సునూకూడా ఆస్ట్రేలియాపాటి మిత్రులు కావాలని అమెరికన్ల కోరిక. ప్రస్తుతానికి సహకారం ఒత్తిడివల్లమాత్రమే జనగూడుతోంది. తూర్పు ఆసియా కార్మికోద్యమంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ ఆసియాదేశాలతోపాటు ఆస్ట్రేలియాకూడా జోడించబడినందువల్ల కమ్యూనిజం నిరోధానికి ఆస్ట్రేలియా ఫిలిప్పైన్సు ఆధ్వర్యాలకింద ఆదేశాన్ని ముడిపెట్టడానికి అమెరికా ప్రయత్నిస్తోంది.

ఈ ప్రయత్నాలకి లొంగకుండా ఆసియావాసుల తటస్థవిధానాన్ని కాపాడ్డం భారతదేశానికి ప్రధాన కర్తవ్యమయింది. ఆప్రకారమే కొలంబో సమావేశంలోనూ, సిడ్నీ సమావేశంలోనూ ఇప్పుడు బాగ్వియో సమావేశంలోనూ భారతదేశం తన తటస్థవిధానాన్ని కాపాడుకోగలిగింది. ఇప్పటికి సైనిక రాజకీయ విషయాల్లో పూర్తి తటస్థవిధానాన్ని సాధించగలుగుతోంది. ఆర్థిక వ్యవహారాల్లో పరస్పర సహాయాన్ని మాత్రమే అంగీకరించారు. అదైనా రెండేసి దేశాలు ఒడంబడిక చేసుకోవాలి. ఇదీ బాగ్వియో సమావేశం చేసిన నికరమైన నిర్ణయం. ఇదిగాక అంతర్జాతీయ వ్యవహా

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స, క్యాటలాగు ఉచితం
జి. వి. రెడ్డి అండ్ కో., “భాస్కరాశ్రమము”,
గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా

గల్లో, ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి వ్యవహారాల్లో ఈ యేడు దేశాలూ రాయబారుల ద్వారా సంప్రదింపులు జరుపుకుని వీలైనంతవరకూ ఏకాభిప్రాయంతో మెలగాలనికూడా ఒక తీర్మానం చేశారు.

అమెరికా ఆయుధాల అమ్మకం *

ప్రపంచం అంతటా దాదాపు ప్రతిదేశమూ కరువులూ కొరతలూ కంట్రోల్స్‌తో సకనకలాడుతోంటే అమెరికా సిరిసంపదలు నానాటికీ వృద్ధిపొందుతున్నాయి. అమెరికాలో కూలీలుకూడా మోటార్లు కొని తిరుగుతున్నారంటే వారి భాగ్యం ఎంత ఉండాలి?

ఈ భాగ్యానికంతకీ వారి పచ్చని చేలుమాత్రమే మూలకారణం కాదు. అదే అయితే ఏనాడో అన్నానికి కానీ ఖర్చు పెట్టకుండా ప్రతివాడికీ రోడ్డుమీద కుక్కలకి దొరికినట్లు దొరికేదే. అన్నం పారెయ్యనూ పారెయ్యాలి, దాని ధరా కట్టాలంటే ఎలా వొస్తుంది. అలాగే ధర కట్టిస్తోంది అమెరికన్ ప్రభుత్వం. దీని మర్మమేమిటి?

అమెరికన్ ప్రభుత్వం మనుషులు తినవలసిన ఆహారాన్ని మళ్లీ దేశంలోనే పందులికి వేసీ, లేక సముద్రంపాలుచేసీకూడా రైతుకి ధర కట్టించాలన్నా, ఆ ధరకే ఆహారాన్నీ ఇతర వస్తువులీన్నీ అమెరికన్లందరిచేతా కొనిపించాలన్నా, ఏం చెయ్యాలంటే వాళ్ల దేశంలో అందరికీ ఉద్యోగాలిప్పించి కూలీలకూడా పెద్దపెద్ద జీతాలిప్పించాలి. ఇంతమంది కూలీల్నీ ఇంతంత జీతాలకి పెట్టి వ్యవసాయాల్నీ పరిశ్రమల్నీ పోషించాలంటే, వాళ్ల పరిశ్రమలు తయారుచేసే వస్తువులికి అంతూ పంతూలేని గిరాకీ ఇతర దేశాల్లో తగలాలి. దీనికి వీలయింది అమెరికాలో ఒక్కటే పరిశ్రమ. అది ఆయుధాల పరిశ్రమ. ఆహారం అమ్మాలంటే ఎవరైనా బేరాలకి దిగుతారు. నిత్యమూ ప్రపంచంలో అన్ని దేశాల మధ్యా యుద్ధభయం ఉన్నంత కాలమూ తమ ఆయుధాలకైతే బేరమాడకుండా అడిగిన ధర చెల్లిస్తాయి సర్వ దేశాలూ. అయితే ఆ సర్వదేశాలకీ ఈ కిటుకు తెలియదా? తెలుసును. కాని పొరుగున తగువుకి సిద్ధంగా ఉండే దేశాలున్నంత వరకూ ఆయుధాలు కొనక తప్పదు. ఆయుధాల అమ్మకంలో రెండో ప్రపంచయుద్ధం పుణ్యమా అని అమెరికా బ్రిటన్‌కి పోటీ లేకుండా తుడిచిపెట్టుకుపోయింది. అసలు అందుకల్లే తొందరపడి యుద్ధంలోకి ముందు దిగి దేశాలన్నీ ఆర్థికంగా చితికిపోయినాయి. రెండేళ్లతరవాత యుద్ధంలోకి దిగిన అమెరికా యుద్ధంవల్ల కనీ వినీ ఎరగని లాభాను గుంజేసింది. బ్రిటిష్ చితికిపోయినా అమెరికా సహాయంవల్ల మళ్లీ అన్నిరకాల మార్కెట్లలోనూ కాలుకూడదీసుకుంటోంది. కాని అమెరికాతో పోటీపడే వరకూ తాహతు లేదు.

కాని ఆ యుద్ధంవల్లనే దాదాపు అన్ని దేశాలూ చితికిపోయినందువల్ల కొనగల తాహతు ఏదేశానికీ లేకపోయింది. అందువల్ల తమదేశంలో ఆయుధాల పరిశ్రమల్ని తలుపులు మూసెయ్యకుండా కాపాడాలంటే అమెరికన్ ప్రభుత్వం స్వయంగానే కంట్రాక్టు లిచ్చి కొనడం మొదలెట్టింది. కొని ఏంచేస్తుంది? అట్లాంటిక్ పాక్టు దేశాలికి దానంచేస్తోంది. అరబ్ దేశాలకి అమ్ముతోంది. ఈదానాలు చెయ్యడానికి అమెరికన్ ప్రభుత్వానికి డబ్బు అమెరికన్లదగ్గిర తీసుకుంటున్న పన్నులల్లేరావాలి. పనిలేనివాడికూడా వాడానికి పదిడాలర్ల జీతానికి పని ఇప్పించిపెట్టి, ఆ డాలర్లలో ఏదోరూపంలో డాలరున్నర పన్ను వసూలుచేసి, అలాగ వందనుంచిదగ్గిర తీసుకున్న పన్నులోనించి 75 డాలర్ల లాభాన్ని కంట్రాక్టులద్వారా పరిశ్రమల యజమానులికి ఇస్తోందన్నమాట అమెరికన్ ప్రభుత్వం. మళ్లీ దీనికూడా స్వేచ్ఛా వ్యాపార మనే పేరు పెడతారు. వాళ్ల దేశంలో మనం తివాసీ అమ్మాలంటే ఖరీదులో అయినో వంతు కస్టమ్సు పన్ను మన దగ్గిర గుంజుతారు. అమెరికా అమ్మకంలో ఇదీ వ్యాపారనీతి. ఇంక రాజకీయం.

ఎక్కడ రెండుదేశాలమధ్య యుద్ధం వచ్చినా ఆదేశాలకి ఆయుధాలమ్మరు ఒక పరతు విధిస్తారు. యుద్ధం రానంతవరకు అమ్ముతారు. యుద్ధానికి సిద్ధపడుతోంటే ఆదేశాలు తమదేశంలోని పరిశ్రమల యజమానుల్తో కంట్రాక్టు లేర్పరచుకుంటోంటే ఊరుకుంటారు. ఆదేశాలు యుద్ధానికి దిగుతారనకోండి. అప్పుడు ఆయుధాల అమ్మకం నిషేధిస్తేనేం, నిషేధించకపోతేనేం?

అయితే తమ క్షిప్తమైనచోట యుద్ధం జరుగుతున్నా సరే ఆయుధాలమ్ముతారు. అవసరమైతే ఉచితంగాకూడా ఇస్తారు. ఉదాహరణ: గ్రీస్, చీనా. ఇంకోపద్ధతుంది. నిషేధమున్నా లేకపోయినా పరిశ్రమల యజమానులు ఇతరదేశాల ప్రభుత్వాలతోనో, రాజకీయ పక్షాలతోనో రహస్యంగా కంట్రాక్టులు చేసుకుని, రహస్యంగానే ఓడల్లోనూ విమానాల్లోనూ ఆయుధాల్ని రవానా చేస్తారు. ప్రభుత్వంకూడా చూసీ చూడనట్లు ఊరుకుంటుంది, తమకిఇష్టమైతే నిషేధం కఠినంగా విధిస్తారు. అరబ్ దేశాలెంత మొరపెట్టినా పాలస్తీనాలో యూదులకి అమెరికానించి కొల్లలుగా ఆయుధాలు వెళ్లిపోయాయి. ఇవి లేకపోతే ఇజ్రాయిల్ ప్రభుత్వం స్థాపించబడేదే కాదు.

అరబ్ దేశాలకు హెచ్చరిక *

ఈతంతు సాగిపోతూనే ఉంటుంది. పాలస్తీనాలో యుద్ధం నిలిచిపోయిందిలగాయితూ అమెరికానుంచి ఇజ్రాయిల్‌కీ, బ్రిటన్ నించి జోర్డన్‌కీ ఆయుధాలు గోప్యంగానూ బహిరంగంగానూ కూడా సప్లై అవుతూనే ఉన్నాయి. ఈజిప్టుకి అందడం లేదు. ఈజిప్టూ మరికొన్ని అరబ్ దేశాలూ తమకి ఆయుధాలు చాలవనీ, విరివిగా అమ్మవలసిందనీ అమెరికన్ ప్రభుత్వాన్ని కోరాయి. ఉచితంగా ఇమ్మన్నైనా అడగలేదు.

ఈ దేశాల్ని అదుపులో పెట్టే అధికారం తమకున్నట్లు, ఈదేశాల స్థితి, అవసరాలు అన్నీ తమకి తెలిసినట్లు అమెరికా తన ధీమా చూపించింది.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు ఏకమై దురుద్దేశమేమీ లేదని ముందుగా హామీ ఇవ్వాలని ఈ దేశాల్ని దబాయించి అడిగాయి. హామి ఇవ్వకేం ఇస్తాయి. ఇప్పుడు హామి ఇచ్చేస్తాయి. అనక ఏదురుద్దేశంతో దండయాత్రకి బయలుదేరినా పరాయివాళ్ల నెత్తిమీద నిందంతా మోపాయవచ్చును. ఆ హామీ తీసుకుని నిర్బంధంగా ఆయుధాల్ని అమ్మడానికి అమెరికా ఒప్పుకుంది. ఇంక అరబ్ దేశాల హడావిడికి అంతు లేదు. బ్రిటిష్ ఆయుధాలవల్ల జోర్డన్ బలపడిపోతోందని ఇజ్రాయిల్, అమెరికన్ ఆయుధాల్తో ఇజ్రాయిల్ బలపడిపోతోందని జోర్డన్, రెండూ బలపడిపోతున్నా ఈజిప్టు బ్రిటన్ అమెరికాల నించి ఆయుధాల్ని కొని తెచ్చుకుంటున్నాయి. అరబ్ దేశాల్లో ప్రజలు ఆకలితో మాడుతున్నా ఆట్టే చింతలేదు కాని, ఆయుధాలు కొనుక్కోడానికిమాత్రం అరబ్ ప్రభుత్వాలు, యిజ్రాయిల్ ధనాన్ని అపారంగా ధారపోస్తున్నాయి. (సూర్యనారాయణ)

మనదేశం

(8-వ పేజీ తరువాయి)

ఆంధ్ర తమిళ విద్వేషాలకి ముఖ్యహేతువు ఆంధ్రరాష్ట్రనిర్మాణంలో జరుగుతున్న జాప్యమేనని పండిట్ నెహ్రూ గ్రహించడం లేదు. ఇంకా జాప్యం చెయ్యడంవల్ల ఈ విద్వేషాలు రెచ్చిపోవడమే కాకుండా కాంగ్రెస్‌పట్ల ప్రజలకి విముఖత కూడా కలుగుతోందని నెహ్రూ గ్రహించలేదు! ఇప్పుడు మద్రాసు ప్రభుత్వంలో ఉన్న మంత్రులంతకంటె గ్రహించడం లేదు.

అసలు భాషారాష్ట్రనిర్మాణసూత్రంపట్ల ఆదరణ ఉందని పండిట్ నెహ్రూ అన్నారు. అయితే ఈవిషయంపైన ఇంతగా ఆవేశాలెందుకు రావాలో వారికి అర్థం కావడంలేదన్నారు. అందరూ చేసే కృషిలో పోటీ ఉండడం మంచిదేననీ, అయితే ఈపోటీ సక్రమమైనదిగా ఉండాలే గాని ఒకరికి నష్టం తెచ్చి, తాము లాభం పొందాలనే పోటీవల్ల నష్టం ఉందనీ పండిట్ నెహ్రూ అదే ఉపన్యాసంలో చెప్పారు. ఆవేశాలకి ఈ రెండోరకం పోటీ అనే మాటనుమాత్రం పండిట్ నెహ్రూ గ్రహించలేదు. ఈనాడు తమ ఆశయాలేవో తీరుతున్నందువల్ల తెలుగుమంత్రులు అరవల వైఖరికి సహనం చూపవచ్చును. ఆంధ్రదేశానికి అపకారం జరుగుతున్నప్పటికీ నిశ్చింతగా ఊరుకోవచ్చును.

కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికల్లో తమ వర్గాన్ని బలపర్చుకుంటే చాలు, ముందుకూడా మరి అయిదేళ్లు మంత్రులుగా ఉండవచ్చని వీరు భావించవచ్చును. కాని ఈనాడు అరవ లవలంబిస్తున్న వైఖరి ఎప్పటికైనా వారికి వేడి పుట్టించకపోదు. అలా వేడిపుట్టకపోయినా దేశం చిరకాలం సహించబోదు. చివరికి ఆంధ్రదేశంలో కాంగ్రెస్‌సంస్థకే ముప్పువస్తే వీరే ప్రత్యక్షకారకులౌతారు. అయితే మళయాళదేశంలో పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ గార్ల ఉపన్యాసాలవల్ల ఒకవిషయం రూఢయింది. కేంద్రకాంగ్రెస్‌వర్గానికి భాషారాష్ట్రాలు నిర్మించరాదనే నిర్ణయానికి వచ్చేశారు.

ప్లానింగ్ కమిషన్ *

కేంద్రమంత్రివర్గంనుంచి తాను రాజీనామా య్యడానికి ప్లానింగ్ కమిషన్ నియామకమైపై ప్రధానమంత్రి పండిట్ నెహ్రూతో తన కేర్పడిన అభిప్రాయభేదాలే ముఖ్యహేతువని ఆర్థికమంత్రి పదవినుంచి గతమాసం రాజీనామా నిచ్చిన డా॥ జాన్ మత్తయ్ ఒక ప్రకటనచేశారు. ఈవిషయమై బహిరంగంగా వివాదాలు రావడం మంచిది కాదని డా మత్తయ్ భావించినప్పటికీ, ఎక్కడ భేదాభిప్రాయాలు వచ్చాయో పండిట్ నెహ్రూ వివరించడంతో వాగ్వివాదాలు తప్పలేదు.

ప్లానింగ్ కమిషన్ రష్యాలో రాజ్యాంగ నిబంధనల ననుసరించి నియమించబడింది. లెనిన్ ఆధ్వర్యంలోనే ప్రభుత్వకార్యకలాపాల్లో కెల్ల కమిషన్ కార్యక్రమాలు ప్రధానమైనాయి. పంచవర్ష ప్రణాళికల్ని తయారుచెయ్యడమే కాకుండా నిర్వహింపచేసే బాధ్యతకూడా రష్యన్ ప్లానింగ్ కమిషన్ వహిస్తుంది. ఒక ఉపప్రధాని ఈ కమిషన్‌కు అధ్యక్షుడుగా ఉంటాడు. సర్వసామాన్యంగా కమ్యూనిస్టుపార్టీలో అగ్రనాయకవర్గానికి చెందినవాడే ఈ మంత్రి పదవికి నియమితుడౌతాడు.



పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ

యూరోపియన్ సోషలిస్టువర్గంకూడా అధికారంకల ప్లానింగ్ కమిషన్ ఉండాలంటారు. బ్రిటన్‌లో పరిశ్రమల్ని క్రమక్రమంగా జాతీయం చెయ్యడం, కంట్రోల్సు నిర్వహించడం తప్ప వేరే కార్యక్రమం లేదు కాబట్టి ఉన్న కార్యాలకి ఏవిధమంత్రి వర్గకూటాలే చాలు.

మనదేశంలో ప్లానింగ్ కమిషన్‌ను నియమించినప్పుడు కేవలం సూచనలు చెయ్యడానికే గాని అధికారాలివ్వడానికి కాదని డా॥ మత్తయ్, పండిట్ నెహ్రూకూడా ప్రకటించారు. ఈకమిషన్‌కు పండిట్ నెహ్రూ అధ్యక్షులు. ఉపాధ్యక్షులుగా బొంబాయి కార్మికశాఖామంత్రి గుల్జారీలాల్ నందాగారిని, కేంద్రమంత్రి కిచ్చే జీతం ఇచ్చి ప్రభుత్వోద్యోగిగా నియమించారు. కొత్తఆర్థికమంత్రి చింతామణి దేశ్‌ముఖ్, టారిఫ్ బోర్డు అధ్యక్షులు వి. యల్. మెహతా, ఆహారశాఖప్రత్యేకకమీషనరు ఆర్. కె. పటేల్, రాబడిపన్ను విచారణసంఘాధ్యక్షులు. వి. టి. కృష్ణమాచారిగార్లు కమిషన్ సభ్యులుగా నియమించబడ్డారు. వీరిలో ఆర్థికమంత్రి, ప్రధానమంత్రి, కృష్ణమాచారిగారు తప్ప మిగత ముగ్గురూ (గుల్జారీలాల్ నందా, ఆర్. కె. పటేల్, వి. యల్. మెహతాగార్లు) బొంబాయి రాష్ట్రానికి చెందినవారే.

కమిషన్‌లో కేంద్రఆర్థికమంత్రికూడా సభ్యులుగా ఉంటారు. కేంద్రమంత్రితో సమానంగా వేతనం తీసుకుంటూ ప్రభుత్వోద్యోగిగా, నియమితుడైన నందాగారి అధ్యక్షతక్రింద జరిగేసమావేశాల్లో కేంద్రప్రభుత్వ ఆర్థికమంత్రి సామాన్యసభ్యుడుగా ఉంటే కమిషన్ మంత్రివర్గంకంటె అధికమైన అధికారాలు కలదౌతుందని డా॥ మత్తాయ్ విమర్శించారు. ఆర్థికస్థాయీసంఘాధ్యక్షుడైన ఆర్థికమంత్రి కమిషన్‌నిర్ణయాలను బద్ధుడై ఉండవలసివస్తోంది. వాస్తవానికి ఇటువంటి ఏర్పాటువల్ల ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ అధికారముద్రతో శ్రీ గుల్జారీలాల్ నందాగారు కమిషన్ వ్యవహారాలు నిర్వహిస్తే కేంద్రమంత్రివర్గాన్ని త్రోసిపుచ్చి వ్యవహరించడానికి వీలిస్తుంది. కమిషన్ నిర్ణయించే కార్యక్రమాల్ని నిర్వహించవలసినది మంత్రివర్గమౌతుంది. రోజువారీ పరిపాలనాకార్యాలకే మంత్రివర్గానికి వ్యవధి చాలడంలేదనీ, కాబట్టి దేశపరిస్థితిని సమగ్రంగా పరిశీలించి కార్యక్రమవిధానాలను నిర్ణయించడానికి ప్లానింగ్ కమిషన్ అవసరమయిందని పండిట్ నెహ్రూ చెప్పారు. ఎన్నికల నివేదిక ఆధారంపైన ఎన్నికల సమయంలో నిర్ణయించబడిన కార్యక్రమాన్ని అమలుజరపవలసిన బాధ్యత మంత్రివర్గంపైనే ఉంటుంది.

కార్యక్రమవిధానం నిర్ణయం కావలసినది ఎన్నికల సమయంలో. కాని ఎన్నికలసమయంలో కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన నివేదికలో స్థిర నిర్ణయాలకి బదులు అసందిగ్ధమైన ఆవేశపూరితమైన ఒక ఉపన్యాసమే తీర్మానంగా ప్రకటించబడినందువల్ల నెహ్రూప్రభుత్వం ఒకసారి సోషలిస్టుకార్యక్రమంవైపుకీ, మరొకసారి స్వేచ్ఛావ్యాపారవిధానంవైపుకీ మొగ్గడానికి వీలిచ్చింది. రష్యాలో కమ్యూనిస్టు అధికారం చేజిక్కించుకోగానే సోషలిస్టు కార్యక్రమవిధానాన్ని అమలుజరపగలరని ప్రకటించారు.

అంటే ఏ ఉత్తుత్తి ఎన్నికలు జరిపినా, ఎన్నికల సమయంలోనే కార్యక్రమవిధానం ప్రకటించబడింది. తరవాత కార్యక్రమవివరాల్ని నిర్ణయించే బాధ్యత ప్లానింగ్ కమిషన్‌కు ఒప్పగించబడింది. ఈవివరాల ననుసరించి కార్యక్రమాన్ని మంత్రివర్గం అమలు జరిపింది.

మనదేశంలో ఎన్నికల సమయంలో కార్యక్రమవిధానాన్ని స్పష్టపరచలేకపోయినందువల్లనూ, దేశవిభజనానంతరం కాంగ్రెస్ అగ్రనాయకులు అసలు కొన్ని మూలసిద్ధాంతాల విషయంలో అభిప్రాయాలను మార్చుకున్నందువల్లనూ, కార్యక్రమవిధాననిర్ణయానికీ, తద్వివరాల నిర్ణయానికీ కూడా ప్లానింగ్ కమిషన్ అవసరమే. కాని ప్రస్తుతప్రకటనల్నీ, వారుపక్రమించిన పద్ధతుల్నీ చూడగా, మన ప్లానింగ్ కమిషన్ అంతతో విడిచిపెట్టకుండా రోజువారీపరిపాలనపైన పండిట్ నెహ్రూద్వారా అజమాయిషీ చేసే అధికారాన్ని కూడా స్వయంగా దత్తం చేసుకునేటట్లు తోస్తున్నది.

దీనివల్ల మంత్రివర్గానికీ కమిషన్‌కీ మధ్య తగవులు తప్పవు.

గుల్జారీలాల్ నందాగారు అప్పుడే ఒక విచిత్రమైన కార్యక్రమాన్ని ప్రకటించారు. దేశీయార్థికసముద్ధరణనిమిత్తం "ప్రత్యేక నాయకవర్గాన్ని" సృష్టించడానికి వారు తలపెట్టారు. అంటే కాంగ్రెస్‌లోనూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలురైన వ్యక్తులలోనూ ప్రభుత్వానికి (ముఖ్యంగా బొంబాయివాసులికి) సుముఖులైన కొందరు నాయకుల్ని చేర్చి అటు ప్రభుత్వోద్యోగుల్లో ఇటు పార్లమెంట్‌లోని కాంగ్రెస్ సభ్యుల్లోనూ ప్రభుత్వానికి విముఖులైన వారికి పాఠం చెప్పి, శాసనపాలనాధికారాల నిర్వహణలో వీరిని కాదని తోసిపుచ్చి కార్యనిర్వహణ చెయ్యగల ఒక వర్గాన్ని సృష్టించదలిచారన్నమాట. దేశం ఆర్థికసముద్ధరణకి సమగ్రమైన ఒక కార్యక్రమాన్ని నిర్ణయించవలసిన నందాగారి ప్లానింగ్ కమిషన్ తలపెట్టిన మొట్టమొదటి కార్యక్రమం ఇది. ఇంక ప్లానింగ్ కమిషన్ ఎలా వ్యవహరిస్తుందో చూసి తీరవలసిందే. అయితే ఒక సుగుణం ఉంది. మిగతా సభ్యుల్లో ఆర్థికమంత్రి, వి. యల్. మెహతా, కృష్ణమాచారిగార్లు నిపుణులు, కార్యదక్షులు. ప్లానింగ్ కమిషన్ వ్యవహారాలు కేవలం నెహ్రూ నందాగార్లకే భుక్తంకాకుండా ఉంటే వీరివల్ల నిర్ణయించబడే కార్యక్రమ విధానానికి ఒక స్వరూపం అనేది ఉంటుంది.

డా॥ మత్తయ్ మరొక విషయాన్ని బహిరంగ పరిచారు. ప్రభుత్వశాఖలన్నీ నూరింట 20 వంతులు ఖర్చు తగ్గించుకోవలసినప్పుడు నెహ్రూగారి విదేశాంగశాఖ నిర్ణయాల్ని పాటించలేదనీ, ఆర్థిక స్థాయీ సంఘనిర్ణయాన్ని కూడా తోసిపుచ్చి ఐర్లండ్‌లో కూడా భారత రాయబారిగా నియమించబడిన లండన్‌లోని భారత హైకమిషనర్ కృష్ణమీనన్‌గారికి అదనపు ఖర్చు భయ్యాల కవకాశమిచ్చి, సదుపాయాలు చేకూర్చారనీ బహిరంగపరిచారు. వాస్తవానికి ఈమాదిరి మనస్తత్వం దేశమంతటా అన్ని ప్రభుత్వాల్లోనూ మంత్రులందరికీ (ఏకొద్దిమందికో తప్ప) ఉన్నదే. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈనాడు దేశానికి పీసమైనా ఉపకారం చెయ్యలేకపోతున్నవంటే కార్యక్రమాలు ప్రణాళికలు ప్రాజెక్టులూ ధన సహాయం లేక కాదు. ఈ మనస్తత్వమే ముఖ్య కారణం. ఉపన్యాసాలూ, కార్యక్రమప్రకటనలూ దేశం కోసం ప్రజలకోసం: ఆచరణ ఆశ్రిత జనపక్షపాతానికి స్వపక్ష బలవర్ధకానికీ. ఇందులో ఆట్టే తప్పు లేదనీ, ఇది అనివార్యమనీ గోపాలరెడ్డిగారనవచ్చును.

రాష్ట్రమంత్రులికి మాసవేతనాలకంటె సంచారభత్యాలు ప్రతినెలా అధికంగాముట్టినట్లయితే అది తమ తప్పుకాదని మంత్రులనవచ్చును. కాని ఈ మనస్తత్వం పోనంతకాలం కాంగ్రెస్‌ప్రభుత్వాలు ప్రజల నెత్తిపైన బరువే కాని పీసం ప్రయోజనం చేకూర్చలేవు. [సీతారామ్]

సర్వోత్కృష్టమైన
"కానన్ దేవన్"
టీ మాత్రమే త్రాగండి.
Kanan Devan Tea
KANAN DEVAN TEA
Quality Production
చీఫ్ ఏజంటు: కర్నూలు, అనంతపురం, కడప & చిత్తూరు జిల్లాలకు
కె. ఎ. జోషి, అనంతపురం.
టోకు వ్యాపారస్థులకు విశేష సౌలభ్యము
వివరములకు నేడే వ్రాయండి.

వార్తాచిత్రాలు



ఢిల్లీకి కాశ్మీర్ మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్ రాక: మే 27 వ తేదీన కాశ్మీర్ మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్ పాలం (న్యూఢిల్లీ) విమానాశ్రయంలో దిగినప్పుడు భారత ప్రభుత్వోద్యోగులు బి. కె. కపూర్ విష్ణుసాహె, కలనల్ ఛటర్జీ గార్లు స్వాగతం చెప్పారు.



వాణిజ్యమంత్రిగా నియోగించబడిన శ్రీ ప్రకాశ్ గారిచేత, అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ దేశభక్తిప్రమాణం చేయుంచుచున్నారు.

Regd. No. M. **4479**

ఉత్తమ శైవమత గ్రంథము

పండితారాధ్యచరిత్ర

వెల రు **5-0-0** లు.

ప్యాకింగి పోస్టేజి రూ. 1—4—0.

పాల్కురికి సోమనాథకవి రచించిన ఉత్తమ ద్విపద కావ్యము. డా. చిలుకూరి నారాయణరావుగారిచే పరిష్కరింపబడినది. దీక్షా, పురాతన, వాద, మహిమ, పర్వతములను అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. ఇంత నిర్దుష్టముగ ఈ గ్రంథము నిదివర కెవ్వరును ప్రచురించి యుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పీఠికకూడకలదు.

ఆంధ్ర గ్రంథమాల, పోస్టుబాక్సు **212**, మదరాసు **1.**

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras.